PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 16 | విజయవాడ, శుక్రవారం 16 ఆగస్టు 2024 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 16 August 2024 | Rs

సిటీ◆

ఆయనవన్నీ విద్వేష ప్రసంగాలే

- ముస్లింలకు వ్యతిరేకంగా 173 ప్రసంగాలు
- ఎండగట్టిన హ్యూమన్ రైట్స్ వాచ్

5

సంస్కరణల జోరు

రాష్ట్రాలు కలిసిరావాలంటూ హితవు

- జమిలి ఎన్నికలు, ఏక రూప పౌర స్మృతిపై మళ్లీ అదే పాట
- ప్రజల భాగస్వామ్యంతో వికసిత్ భారత్
- ఎర్ర కోట బురుజు నుండి ప్రధాని మోడీ సుదీర్ఘ ప్రసంగం

ఎర్రకోట వద్ద ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆర్థిక అసమానతలకు మూలమైన నయా ఉదారవాద విధానాలను మరింత పెద్దయెత్తున అమలు చేస్తామని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. పౌర సేవల నిర్వహణలో ప్రభుత్వ ప్రమేయం బాగా తగ్గించివేస్తామన్నారు. ప్రపంచ పెట్టుబడిదారులు దేశంలో పెట్టుబడులు పెట్టడానికి చాలా ఉత్సుకత చూపుతున్నారని, వారికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత రాష్ట్రాలపై ఉందన్నారు. రాష్ట్రాలలో పెట్టుబడులు పెట్టాల్సి ఉంటుంది కాబట్టి, కేంద్ర ప్రభుత్వం ఒక్కటే దీన్ని చేయజాలదని అన్నారు. దేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని గురువారం ఎర్రకోటపై ప్రధాని మోడీ 11వ సారి మువ్వెన్నల జెండాను ఎగురవేశారు. అనంతరం ఎర్రకోట బురుజుల నుంచి ఆయన ప్రసంగిస్తూ వికసిత్ భారత్ థీమ్‌తో హర్ ఘర్ తిరంగా పేరుతో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందామని, దేశం కోసం జీవితాలనే పణంగా పెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. దేశ ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని అన్నారు. మహిళలపై నేరాలకు విధించే శిక్షలను ప్రచారం చేయాలని ప్రధాని కోరారు.. ప్రస్తుతం ఉన్న "కమ్యూనల్" కోడ్ అని, దాని స్థానంలో "లౌకిక సివిల్ కోడ్" తీసుకొస్తామన్నారు.. 'ఒక దేశం ఒకే ఎన్నిక' గురించి ఆయన పాత పాటే పాడారు.తరచూ ఎన్నికలు దేశాభివద్ధికి "అడ్డంకి" అని ఆయన సెలవిచ్చారు. ప్రతి స్కీమ్ కొన్ని నెలలకొకసారి జరిగే ఎన్నికల వల్ల అమలులో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. వనరుల కొరత ఉండవచ్చని, కానీ తమ లక్ష్యాన్ని సాధించడానికి ఐక్యమైతే, దానిని అధిగమించగలరని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయులకు దేశం రుణపడి ఉందని అన్నారు. స్వాతంత్ర్యం కోసం ఆనాడు 40 కోట్ల మంది ప్రజలు పోరాడారని, ఇప్పుడు మన దేశ జనాభా 140 కోట్లకు చేరిందని పేర్కొన్నారు. 140 కోట్ల మంది ప్రజల కలలను సాకారం చేయాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని అన్నారు. కొన్నేళ్లుగా విపత్తులు దేశాన్ని ఇబ్బందిపెట్టాయని, ఈ సందర్భంగా విపత్తు బాధిత కుటుంబాలకు మోడీ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. 2047 నాటికి వికసిత భారత్ మనందరి లక్ష్యమని, భారత్‌ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా, తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా భారత్‌ను మార్చాలని ప్రధాని అన్నారు.

దేశాభివద్ధికి పాలనా సంస్కరణలు తీసుకొస్తామన్నారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్న కల త్వరలో సాకారం అవుతుందన్నారు. మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివద్ధి చెందిన దేశంగా (వికసిత్ భారత్‌గా) మారుతుందన్నారు. దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలన్నారు. కొంతమంది దేశ సంక్షేమం గురించి ఆలోచించలేరని, నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయిన వీరిని దేశం తప్పించాల్సి వస్తుందని అన్నారు.

వైద్య విద్య కోసం లక్షలు ఖర్చుచేసి విదేశాలకు వెళ్తున్నారని, విద్య కోసం విదేశాలకు వెళ్లే దుస్థితిని తప్పిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో 75వేల మెడికల్ సీట్లు రాబోతున్నాయని తెలిపారు.

బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు చాలా బాధాకరమని, బంగ్లాలో శాంతి నెలకొల్పేందుకు కృషి చేస్తానని ప్రధాని మోడీ తెలిపారు. బంగ్లా అల్లర్లతో మైనార్టీ వర్గాలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, వారికి ఏం కాదని భరోసా ఇస్తున్నానని అన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులు, మైనారిటీల భద్రతపై 140 కోట్ల మంది భారతీయులు ఆందోళన చెందుతున్నారని అన్నారు.

ప్రతిపక్షనేతకు అవమానం

ఎర్రకోట వద్ద జరిగిన 78వ మిగతా 5లో

నెంబర్ 1 రాష్ట్రంగా...

- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన
- స్వాతంత్ర్య వేడుకల్లో సిఎం చంద్రబాబు నాయుడు

జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఒక దీక్షలా రాష్ట్ర పునర్ నిర్మాణం కోసం కృషి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దుతామన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం రాష్ట్రంలో ఘనంగా జరిగింది. విజయవాడ నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రముఖులకు, ఉన్నతాధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర పోలీస్ పదాతిదళాల గౌరవవందన స్వీకరణ కార్యక్రమం అయ్యాక ముఖ్యమంత్రి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్యం వచ్చాక తెలుగు ప్రజలకు రాష్ట్రం కావాలని చేసిన పోరాటంతో కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించుకుంటే, తెలుగు ప్రజలంతా ఐక్యంగా వుండాలని దేశంలోనే మొదటిసారి భాషా ప్రయుక్త రాష్ట్రంగా హైదరాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. అయితే ఆ తర్వాత జరిగిన పరిణామాలతో మళ్లీ రాష్ట్రం విడిపోయిందన్నారు. రాజధాని లేని పరిస్థితి నుండి రాష్ట్రాన్ని దేశంలో ఎవరూ ఊహించని రీతిలో టాప్ 3కి తీసుకెళ్లామని, సంస్కరణలతో 13.5 శాతం వృద్ధి రేటును సాధించామని తెలిపారు. యజ్ఞం మాదిరిగా పోలవరం ప్రాజెక్టు పనులు పరుగులు పెట్టించామన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులన్నింటిలోకి జులైలోనే జలకళ వచ్చిందని, సమర్థ నీటి నిర్వహణతో అన్ని ప్రాంతాలకు సాగునీరందిస్తామన్నారు. వంశధార-నాగావళి, గోదావరి-కృష్ణా-పెన్నా నదుల అనుసంధానం తమ ప్రభుత్వ విధానమని అన్నారు. కొత్తగా 100 ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు. అన్నదాత పథకం కింద ఏడాదికి రైతులకు రూ.20 వేలు అందజేస్తామన్నారు. ప్రభుత్వమే నేరుగా కాలేజీల ఖాతాల్లో ఫీజు రీయంబర్స్‌మెంట్ జమచేస్తుందన్నారు. ఇకపై విద్యార్థులకు ఎలాంటి ఫీజుల సమస్యలు ఉండవన్నారు. బోధనపై దృష్టిపెట్టడం కోసం టీచర్లపై అనవసర యాప్‌ల భారం తొలగించామని చెప్పారు. తమ ప్రభుత్వంలో రాజకీయ కక్ష సాధింపులకు తావులేదని, తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని అన్నారు. అవినీతితో ప్రజల ఆస్తులను దోచుకున్న వారి ఆస్తులను చట్టపరంగా రాబట్టి ప్రజలకు అప్పజెపుతామన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బిల్లుల బకాయిలు దశల వారీగా చెల్లింపులు చేస్తామన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థను అవినీతికి కేంద్రంగా మార్చుకున్న గత ప్రభుత్వం రేషన్ వ్యవస్థను సర్వనాశనం చేసిందన్నారు. ప్రభుత్వ భూములు, ఆస్తులు దోచుకున్నారని, గత ప్రభుత్వంలో ఇసుక అక్రమాలపై సిఐడి విచారణ జరిపిస్తామని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలనకు శ్రీకారం చుట్టామన్నారు. 100 రోజుల ప్రణాళిక టార్గెట్‌గా అన్ని శాఖల్లో సమీక్షలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన శాఖల్ని పునరుద్ధరిస్తున్నామన్నారు. యువతకు అవకాశాలు సృష్టిస్తే అద్భుతాలు సాధిస్తారని, అందుకే నైపుణ్య గణనకు శ్రీకారం మిగతా 5లో

పేదల కడుపు నింపడానికే అన్న క్యాంటీన్లు

- గిరిజన ప్రాంత అన్ని మండల కేంద్రాల్లోనూ ఏర్పాటు చేస్తాం
- గుడివాడలో పున: ప్రారంభ కార్యక్రమంలో చంద్రబాబు

2

రోజా, కృష్ణదాస్‌ల అవినీతిపై విచారణ

- 'ఆడుదాం ఆంధ్ర' నిధుల దుర్వినియోగంపై సిఐడి ఆదేశాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ మంత్రులు ఆర్‌కె రోజా, ధర్మాన కృష్ణదాస్‌లపై విచారణ జరపాలని సిఐడి ఎడిజి... ఎన్‌టిఆర్ జిల్లా సిపిని గురువారం ఆదేశించారు. 'ఆడుదాం ఆంధ్ర' సిఎం కప్ కోసం కేటాయించిన కోట్లాది రూపాయల నిధులను క్రీడల శాఖ మాజీ మంత్రులు రోజా, ధర్మాన కృష్ణదాస్, మరో ఇద్దరు దుర్వినియోగం చేశారని ఆట్యపాట్య సంస్థ సిఇఒ, మాజీ కబడ్డీ ఆటగాడు ప్రసాద్ ఈ ఏడాది జూన్ 11న సిఐడికి ఫిర్యాదు చేశారు. అందువల్ల ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లిందని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రసాద్ ఫిర్యాదు మేరకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సిఐడి ఎడిజి... ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

గిరిజనులను తరిమేసే కుట్ర

- కుసులవాడ తెల్లమెట్ట కొండపై మైనింగ్‌కు కేంద్రం అనుమతి
- క్వార్ట్జైట్ ఖనిజ శిల తవ్వకాలతో ఆదివాసీల జీవనానికే ముప్పు



మైనింగ్ జరుపుతున్నట్లు అధికారులు ప్రకటించిన కొండ ఇదే..

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ జిల్లా ఆనందపురం మండలంలో గిరిజనులను వారి ప్రాంతాల నుంచి తరిమేసే కుట్ర సాగుతోంది. ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులు వేస్తున్నాయి. ఈ క్రమంలోనే కుసులవాడ పంచాయతీ పరిధి గొల్లపాలెం-చిన్నయ్యపాలెం-రేగానిగూడెం సమీపంలోని తెల్లమెట్ట కొండపై మైనింగ్‌కు కేంద్రంలోని బిజెపి సర్కారు అనుమతులు ఇచ్చింది. ఈ నెల 28న ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని మైన్స్ అండ్ జియాలజీ, కాలుష్య నియంత్రణ మండలి, రెవెన్యూ, జిల్లా పరిశ్రమల శాఖలకు ఆదేశాలిచ్చింది. దీంతో, సంబంధిత అధికారులు మైనింగ్‌కు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 'ప్రజాశక్తి' ఇటీవల ఈ కొండ పరిసర గ్రామాలైన చిన్నయ్యపాలెం, గొల్లపాలెం, రేగాని గూడెం, కుసులవాడ, ఇచ్ఛాపురం ప్రాంతాల్లో పర్యటించింది. మైనింగ్ విషయమై తమకు ఏ భోగట్టా తెలీదని, మైనింగ్‌కు కొండలిచ్చేస్తే తమ బతుకు ఆధారం పోతుందని గిరిజనులు ఆవేదన చెందారు.

కేంద్రం జిఒ సారాంశం ఇదీ...

కుసులవాడ సర్వే నెంబరు 104లో 7.991 హెక్టార్లలో తెల్లమెట్ట కొండపై క్వార్ట్జైట్ ఖనిజ శిల తవ్వకాలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇక్కడి కొండపై రఫ్ స్టోన్ గ్రావెల్ క్వారీ తవ్వకాలకుగానూ విఆర్ ఇన్‌ఫ్రా అండ్ టెక్నాలజీస్‌కు అనుమతులను కేంద్రం ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వం ఓకే చెప్పింది. ఏటా 34,964 ఎం3 క్వార్ట్జైట్, 1,11,018 ఎం3 రఫ్ స్టోన్ గ్రావెల్ మైనింగ్ జరగనుంది. ఈ మేరకు పర్యావరణ ప్రభావ నివేదిక సిద్ధం చేయాలని మండల రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ విషయంపై కాలుష్య నియంత్రణ బోర్డు జోనల్ అధికారి పైడి వెంకట ముకుందరావు 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఇప్పటికే క్వార్ట్జైట్ మైనింగ్ విషయంలో డ్రాఫ్ట్ నివేదిక సిద్ధం చేశామని, 28న ప్రజాభిప్రాయ వేదిక సందర్భంగా వెల్లడిస్తామని చెప్పారు. కాగా, మైనింగ్‌కు పంచాయతీ అనుమతి లేనట్లు సమాచారం.

ఆక్రమణకు గురవుతున్న అటవీ భూములు

కుసులవాడ పంచాయతీ పరిధిలో గిరిజన గ్రామాల్లోని భూములు ఇప్పటికే పెద్దల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. కొండల్లో మొక్కా మిగతా 2లో

తమిళనాట 'సిఎం ఫార్మసీలు'

- చౌక ధరలకే మందులు : స్టాలిన్ ప్రకటన
- సంక్రాంతి నుంచి ప్రారంభం
- మిలిటరీ సిబ్బందికి వ్యాపారం కోసం రుణాలు

వయనాడ్ విపత్తులో బాధితలను రక్షించేందుకు ప్రాణాలకు తెగించి సేవలందించిన నీలగిరి జిల్లాకు చెందిన నర్సు ఎ సబీనాకు కల్పనా చావ్లా సాహస పురస్కారం అందజేస్తున్న స్టాలిన్

చెన్నై : తమిళనాడులో ప్రజలకు రాయితీ ధరలకు జనరిక్ మందులను అందించే లక్ష్యంతో 'ముధల్వర్ మరుంధగం' (సిఎం ఫార్మసీ) పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ప్రకటించారు. పంటల పండుగ అయిన పొంగల్ రోజు నుంచి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,000 ఫార్మసీలు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా చెన్నైలోని ఫోర్ట్ సెయింట్ జార్జ్ కోటపై జాతీయ జెండాను ఎగురవేసిన స్టాలిన్ అనంతరం ప్రసగించారు. అలాగే, 'ముధల్వారిన్ కాక్కుమ్ కరంగల్' పథకాన్ని ప్రకటించారు. ఈ పథకంలో భాగంగా మిలిటరీ సిబ్బందికి వ్యాపారం కోసం కోటి రూపాయల వరకు రుణాలను ప్రభుత్వం అందజేస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ రుణంలో 30 శాతం మూలధన రాయితీ, 30 శాతం వడ్డీ రాయితీ ఉంటుందని ఆయన చెప్పారు. వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడి భారీ విపత్తు సంభవించిన నేపథ్యంలో రాష్ట్రంలోని నీలగిరి, కొడైకెనాల్ వంటి కొండ ప్రాంతాల్లో భారీ వర్షాల వల్ల కలిగే ప్రభావాలను అన్వేషించడానికి తమ ప్రభుత్వం ఒక వివరణాత్మక అధ్యయనం చేపడుతుందని స్టాలిన్ వెల్లడించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుమారి అనంతన్‌కి 'తగైసల్ తమిజర్' అవార్డును సిఎం అందజేశారు. ఇస్రో శాస్త్రవేత్త పి. వీరముత్తువేల్‌కు డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం అవార్డును బహుకరించారు. వయనాడ్‌లో ప్రజలను రక్షించిన నర్సు ఎ. సబీనాకు కరేజ్ అండ్ డేరింగ్ విభాగానికి చెందిన కల్పనా చావ్లా అవార్డును అందచేశారు.

సిస్కోలో 6,000 మందిపై వేటు..

- ఈ ఏడాదిలో 1.30 లక్షల పైగా కోతలు

న్యూయార్క్ : టెక్నాలజీ కంపెనీల్లో ఉద్యోగాలకు భద్రత కరువయ్యింది. పొదుపు చర్యల్లో భాగంగా వరుసగా ఉద్వాసనలకు పాల్పడుతున్నాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థలో మందగమనం సంకేతాలకు తోడు కృత్రిమ మేధా (ఎఐ)పై దృష్టి సారిస్తున్న నేపథ్యంలో ఉద్యోగాల కోతలకు పాల్పడుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా అమెరికన్ టెక్ దిగ్గజం సిస్కో దాదాపు 6,000 మంది ఉద్యోగులపై వేటు వేసింది. దీంతో 2024లో రెండోసారి తొలగింపులకు పాల్పడినట్లయ్యింది. ఇంతక్రితం గడిచిన ఫిబ్రవరిలో 4,000 మందికి ఉద్వాసన పలికింది. సిస్కో తన గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో ఏడు శాతం ఉద్యోగులను తగ్గించాలని యోచించినట్లు ఆ కంపెనీ తాజాగా యుఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ కమిషన్ (ఎస్ఇసి) చేసిన ఫైలింగ్‌లో వెల్లడించింది. కీలక వృద్ధి అవకాశాలలో పెట్టుబడి పెట్టడానికి, వ్యాపారంలో మరింత సామర్థ్యాలను పెంచుకోవడానికి పునర్నిర్మాణ ప్రణాళికను చేపట్టనున్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలోనే ఉద్యోగులను ఇంటికి పంపిస్తోన్నట్లు వెల్లడించింది. ఇది తమ మొత్తం ఉద్యోగుల్లో ఏడు శాతానికి సమానమని తెలిపింది.

ఉద్వాసనలు సహా ఇతర పొదుపు చర్యల ద్వారా ఒక్క బిలియన్ డాలర్లు (దాదాపు రూ.8,300 కోట్లు) ఖర్చులను తగ్గించుకోవాలని నిర్ణయించినట్లు ఎస్ఇసికి సిస్కో సమాచారం ఇచ్చింది. ఎఐ స్టార్టప్‌ల్లో ఒక్క బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు పేర్కొంది. ఎన్‌విడియాతో కలిసి ఎఐ సిస్టమ్స్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపింది. సైబర్ సెక్యూరిటీపై కూడా కీలక దృష్టి సారించినట్లు వెల్లడించింది. 2024 ప్రారంభం నుంచి టెక్ పరిశ్రమల్లో వేగంగా ఉద్వాసనలు కొనసాగుతున్నాయి. ఈ నెల ప్రారంభంలోనూ ఇంటెల్ దాదాపు 15,000 ఉద్యోగాల కోతలను ప్రకటించింది. ఇటీవలే మైక్రోసాఫ్ట్, అమెజాన్, గూగుల్ సహా మరెన్నో పెద్ద టెక్ కంపెనీలు వేల సంఖ్యలో ఉద్యోగ కోతలకు పాల్పడ్డాయి. ఈ క్రమంలోనే సిస్కో రెండో దశ ఉద్వాసనలను ప్రకటించింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకూ 397 కంపెనీలు 1,30,482 మంది ఉద్యోగులను విధుల నుంచి తొలగించాయని లేఆఫ్స్.ఎఫ్‌వైఐ ఇటీవల గణాంకాలను వెల్లడించింది. ఉద్వాసనలు తగ్గుముఖం పట్టకపోవడంతో ఏ క్షణం తమ ఉద్యోగాలకు ఎసరు వస్తుందోనని టెకీలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.

జపాన్ ప్రధాని కిషిదా రాజీనామా

టోక్యో : వచ్చే నెల్లో పదవి నుండి వైదొలగనున్నట్లు జపాన్ ప్రధాని ఫ్యుమియో కిషిదా బుధవారం ప్రకటించారు. దశాబ్దాల తరబడి నిరంతరాయంగా దేశాన్ని పాలించిన పాలక లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (ఎల్‌డిపి) నాయకత్వ ఎన్నికలు వచ్చే నెల్లో జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో విజేత కొత్త ప్రధాని కానున్నారు. పార్టీ చీఫ్‌గా మరోసారి పోటీ చేయాలని తాను కోరుకోవడం లేదని కిషిదా చెప్పారు. పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో ఎల్‌డిపి మారుతోందని ప్రజలకు చూపించాల్సిన అవసరముందని, అందుకోసం తాను పదవి నుండి తప్పుకుంటున్నానని ఆయన విలేకర్లతో చెప్పారు. పారదర్శకంగా ఎన్నికలు జరగాలని, స్వేచ్ఛగా చర్చ జరగడం కూడా ముఖ్యమని చెప్పారు. పెరుగుతున్న ధరలు, అనేక కుంభకోణాల కారణంగా కిషిదా పార్టీ పోల్ రేటింగ్స్ బాగా పడిపోయాయి. ఆర్థిక వ్యవస్థ ఉద్దీపన కోసం 17లక్షల కోట్ల యెన్‌లతో ప్యాకేజీని ప్రకటించినా ఫలితం లేకపోయింది. ప్రజల్లో ఆయన పాపులారిటీ ఏ మాత్రమూ పెరగలేదు.

ఆటోను ఢీకొన్న డిసిఎం

- ఇద్దరు మహిళా కార్మికులు దుర్మరణం
- 11మందికి తీవ్ర గాయాలు

ప్రమాదంలో తిరగబడిన ఆటో పక్కన పడి ఉన్న క్షతగాత్రులు

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళా కార్మికులు దుర్మరణం చెందారు. మరో 11 మందికి తీవ్రగాయాలయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. కర్నూలు మండలం ఈతాంద్రపాడు వద్ద గురువారం చోటు చోసుకున్న ఆ ఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు... ఈ తాంద్రపాడుకు చెందిన 12 మంది మహిళలు రోజూ మాదిరిగానే వ్యవసాయ పనుల కోసం ఆటోలో తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం బూడిదపాడుకు బయలుదేరారు. పంచలింగాల గ్రామాన్ని దాటి టోల్గేట్ సమీపంలోని ఉత్తరా ఫీడ్స్ కంపెనీ వద్దకు చేరుకోగా వెనుక వైపు నుంచి వేగంగా వస్తున్న డిసిఎం వాహనం ఆటోను ఢీకొంది. దీంతో ఒక్కసారిగా ఆటో అదుపుతప్పి రోడ్డు పక్కన పడిపోయింది. బెస్త లక్ష్మీదేవి (50) అక్కడికక్కడే మృతి చెందారు. క్షతగాత్రులను కర్నూలు ప్రభుత్వాస్పత్రికి పోలీసులు తరలించారు. తీవ్రగాయాల పాలైన సుజాత (28) చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆటో డ్రైవర్ కురువ నరసింహులుకు నడుం విరిగింది. మరో మహిళ ప్రియాంక కోమాలోకి వెళ్లిపోయారు. పార్వతమ్మ, లక్ష్మీదేవి, గంగమ్మ, నందు, పావని, సరిత, లక్ష్మీదేవి, మరో ఇద్దరి మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను, గాయపడిన వారిని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పరామర్శించారు. కర్నూలు ప్రభుత్వాస్పత్రికి వెళ్లి బాధితులను ఓదార్చారు.

20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి : సిపిఎం

మృతుల, గాయపడినవారి కుటుంబాలను సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ, జిల్లా నాయకులు టి రాముడు, ఎం రాజశేఖర్, బాలపీర, మండల నాయకులు హుస్సేనయ్య పరామర్శించారు. వారు మీడియాతో మాట్లాడుతూ మతి చెందిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 20 లక్షలు చొప్పున, క్షతగాత్రులకు రూ. 10 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

రూ.25 లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలి వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

కర్నూలు జిల్లాలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యవసాయ కూలీల కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు ఒక ప్రకటన విడుదల చేశారు. గాయపడిన వారికి రూ.5 లక్షలు చొప్పున పరిహారం చెల్లించాలన్నారు. కర్నూలు జిల్లా, కర్నూలు మండలం, తాంద్రపాడు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు వ్యవసాయ పనుల నిమిత్తం ఆటోలో ప్రయాణిస్తుండగా, వెనుక వైపు నుంచి వీరి వాహనాన్ని డిసిఎం వ్యాను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు.

పేదల కడుపు నింపడానికే అన్న క్యాంటీన్లు

గిరిజన ప్రాంతంలోని అన్ని మండల కేంద్రాల్లోనూ ఏర్పాటు చేస్తాం

సంపన్న వర్గాలు తమ ఆదాయంలో కొంత దాతృత్వానికి కేటాయించాలి

గుడివాడలో పున: ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

గుడివాడలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన అనంతరం భోజనం వడ్డిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దంపతులు

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి, గుడివాడ, విజయవాడ

పేదలకు కడుపునిండా తిండిపెట్టగలిగినప్పుడే జీవితంలో సంతృప్తి ఉంటుందని, గుడివాడలో అన్న క్యాంటీన్ పున:ప్రారంభించి అటువంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దీనికి ప్రభుత్వం ఖర్చు చేస్తుందని, ప్రజల విరాళాల ద్వారా నిరంతరాయంగా, స్వతంత్రంగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలనేది సంకల్పమని తెలిపారు. కృష్ణా జిల్లా గుడివాడలోని తుమ్మల రామబ్రహ్మం పార్కులో అన్న క్యాంటీన్‌ను గురువారం ఆయన పున:ప్రారంభించారు. అనంతరం తన భార్య భువనేశ్వరితో కలిసి క్యాంటీన్‌లో భోజనం చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న వారిని వారి కుటుంబ పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ పేదలు, సామాన్యులు ఒక్కపూట బయట తినాలంటే రూ.100 ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ నేపథ్యంలో పేదల కడుపు నింపాలన్న లక్ష్యంతో ఐదు రూపాయలకే అన్న క్యాంటీన్లలో భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఉదయం పూట టిఫిన్ కూడా అదే ధరకు అందిస్తున్నట్లు చెప్పారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనాలకు కలిపి రోజుకు మొత్తం రూ.15 మాత్రమే పేదలకు ఖర్చవుతుందన్నారు. మిగతా మొత్తాన్ని ప్రభుత్వం, దాతలు భరించనున్నట్లు వివరించారు. సంపన్న వర్గాలు తమ ఆదాయంలో కొంత దాతృత్వానికి కేటాయించాలని కోరారు.

ఒక్కో క్యాంటీన్లో రోజుకు 350 మందికి అందించనున్నట్లు తెలిపారు. ఇందుకు రూ.26,250 వ్యయం అవుతుందని వివరించారు. సంవత్సరానికి రూ.200 కోట్లు ఖర్చవుతుందనే ఉద్దేశంతో గత ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసివేసి పేదవాడి పొట్టగొట్టిందన్నారు. వీటి నిర్వహణకు స్వచ్ఛందంగా ముందుకొచ్చిన దాతలను అడ్డుకుందని విమర్శించారు.

తొలిదశలో రాష్ట్రంలో 49 మున్సిపాల్టీల్లో వంద, సెప్టెంబర్ చివరి నాటికి రాష్ట్రంలో 203 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామన్నారు. గిరిజన ప్రాంతాల్లో అన్ని మండల కేంద్రాల్లోనూ వీటిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. దేశంలో రోజుకు 23 లక్షల మందికి అన్నదానం చేస్తున్న హరేకృష్ణ ఛారిటబుల్ ఫౌండేషన్ ఈ క్యాంటీన్లను నిర్వహిస్తుందని, ఇందుకోసం 11 సెంట్రల్ కిచెన్లు ఏర్పాటు చేసిందని తెలిపారు.

సిపిఎం నేతల గృహ నిర్బంధానికి యత్నం

గుడివాడలో అన్న క్యాంటిన్ ప్రారంభోత్సవానికి సిఎం చంద్రబాబు నాయుడు హాజరైన నేపథ్యంలో అక్కడి సిపిఎం నాయకులను ముందస్తు గృహ నిర్బంధంలో ఉంచేందుకు పోలీసులు ప్రయత్నించారు. సిపిఎం పట్టణ నాయకులు బివి.శ్రీనివాసరావు, బసవ అరుణ ఇంటి వద్దకు వచ్చి ఆరా తీశారు. అరుణపై నిఘా ఉంచి ఎక్కడికి వెళుతున్నదీ ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. పోలీసుల అనుమతితోనే ఆమె గుడివాడ టిడ్కో కాలనీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గుంటూరు జిల్లా తుమ్మపూడి వెళ్లేందుకు గుడివాడ బస్టాండ్‌కు వెళ్లిన ఆమె బస్సు ఎక్కే వరకు నిఘా పెట్టారు.

సరికాదు : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

సిపిఎం నేతలపై నిఘా పెట్టి ముందస్తు గృహ నిర్బంధానికి ప్రయత్నించడాన్ని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా టిడిపి కూటమి పాలనలో ముందస్తు నిర్బంధాలు, అరెస్టులు ఉండబోవని మంత్రి లోకేష్ ప్రకటించిన వారం రోజులకే అటువంటి ప్రయత్నాలు చేయడం సరికాదని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నేడు ఇఒఎస్ 08 ప్రయోగం

- **వేకువజామున 2.47 నిమిషాలకు కౌంట్ డౌన్**

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట షార్ నుంచి ఎస్ఎస్ఎల్‌వి డి3 రాకెట్ ప్రయోగం జరగనుంది. వేకువజామున 2.47 గంటలకు కౌంట్‌డౌన్ ప్రక్రియ ప్రారంభమై, 6.30 గంటలపాటు నిరంతరం కొనసాగిన అనంతరం శుక్రవారం ఉదయం 9.17 గంటలకు 3వ స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్‌ను ఉపయోగించనున్నారు. ఇఒఎస్ 08 ప్రయోగం భూ పరిశీలనలతో పాటు రక్షణ రంగానికి ఉపయోగపడనుంది. ఈ కీలకమైన ఉపగ్రహంలో అత్యంత ఆధునిక సాంకేతిక ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నారు. జెండా పండుగ రోజున సాధారణంగా స్థానిక స్పేస్ సెంటర్ స్కూల్ ఆవరణలో జాతీయ పతాకం ఎగరవేసి విద్యార్థులు, శాస్త్రవేత్తలను ఉద్దేశించి షార్ డైరెక్టర్ మాట్లాడుతారు. అయితే ఈసారి రాకెట్ ప్రయోగం ఉన్నందున ఆ ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. జాతీయ పతాకాన్ని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఎగురవేసి ప్రసంగించారు.

ఎట్ హోమ్ కార్యక్రమంలో గవర్నరు అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

మొదటి బహుమతి పొందిన సమగ్రశిక్ష, పాఠశాల విద్యాశాఖ శకటం

రెండో బహుమతి పొందిన వ్యవసాయశాఖ రైతు సాధికార సంస్థ శకటం

మూడో బహుమతి పొందిన మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ శకటం

రాజ్‌భవన్‌లో ఎట్ హోమ్

- **చంద్రబాబు, పవన్‌కల్యాణ్, షర్మిల, రామకృష్ణ హాజరు**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం రాజ్‌భవన్‌లో గవర్నరు అబ్దుల్ నజీర్ ఏర్పాటు చేసిన ఎట్ హోమ్ కార్యక్రమానికి సిఎం చంద్రబాబు ఆయన సతీమణి భువనేశ్వరి, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఆయన సతీమణి గుడియా ఠాకూర్ హాజరయ్యారు.

మాజీ సిఎం వైఎస్ జగన్ గైర్హాజరయ్యారు. వీరితోపాటు ఎట్ హోమ్ కార్యక్రమానికి హాజరైన వారిలో రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర, హైకోర్టు న్యాయమూర్తులు, ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జిల్లా జడ్జిలు, రిజిస్ట్రార్స్, డిజిపి ద్వారకా తిరుమలరావుతోపాటు పిసిసి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, పద్మ అవార్డు, స్వాతంత్ర్య సమర యోధులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందినప్పుడే
సమ సమాజ స్థాపన సాధ్యం

- **మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వాలు అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలు పూర్తిగా క్షేత్రస్థాయిలోని పేదలందరికీ అందినప్పుడే సమ సమాజ స్థాపనకు అవకాశం కలుగుతుందని శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం శాసనమండలి ప్రాంగణం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేటికీ సమాజంలోని అసమానతలు పూర్తిగా తొలగలేదన్నారు. అసమానతలు, పేదరికం రూపు మాపలేదంటే అందుకు గల కారణాలను ఇటు పాలకులు, అటు ప్రజలు ఒకసారి ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్, ఉప కార్యదర్శులు పివి సుబ్బారెడ్డి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఫలవంతమైన చర్చలు జరగాలి - స్పీకరు అయ్యన్నపాత్రుడు

శాసనసభ, శాసనమండలిలో ప్రజా సమస్యలపై అర్థవంతమైన, ఫలప్రదమైన చర్చలు జరగాలని శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అప్పుడే చట్ట సభలకు మరింత గౌరవం పెరుగుతుందన్నారు. శాసనసభ ప్రాంగణం వద్ద ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆనాటి పోరాట యోధుల త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తుంచు కోవాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, ఉప కార్యదర్శులు పివి సుబ్బారెడ్డి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

రాష్ట్రంలో గత ఐదేళ్లలో విధ్వంసం, అరాచక పాలన రాజ్యమేలిందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్ విమర్శించారు. టిడిపి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను పల్లా ఎగురవేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు టిడి జనార్ధన్, వర్ల రామయ్య, ఎమ్మెల్సీ పి అశోక్ బాబు, జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు. అనంతరం టిడిపి మాజీ ఎంపి లాల్‌జాన్ బాషా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్యకర్తకు రూ.2.14 లక్షల ఆర్థికసాయం

కాలేయం సంబంధిత వ్యాధితో బాధపడుతున్న టిడిపి కార్యకర్త తుమ్మల సత్యకు రూ.2.14 లక్షల ఆర్థికసాయాన్ని అందజేశారు. చికిత్స కోసం సత్య సహాయం కోరగా, సింగపూర్ తెలుగు ఫోరం సభ్యులు విరాళాలు సేకరించారు. ఈ నగదును పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, మీడియా కో-ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర చేతులమీదుగా సత్యకు అందజేశారు.

అలరించిన ప్రభుత్వ పథకాల శకటాలు

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు రాష్ట్రంలో ఘనంగా జరిగాయి. గురువారం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో, కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాలను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ప్రముఖులు, ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మొదట రాష్ట్రంలోని పోలీసు బలగాలు, ఎన్‌సిసి, రెడ్‌క్రాస్, రిటైర్డు ఆర్మీ వంటివి నిర్వహించిన పెరేడ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి రూపొందించిన అలంకృత శకటాలను ప్రదర్శించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతను ప్రతిబింబించేలా రూపొందిన ఈ శకటాలను విజయవాడ నగరంలో ప్రదర్శించారు. ఇందిరా గాంధీ మున్సిపల్ మైదానం నుంచి బెంజ్ సర్కిల్, రామవరప్పాడు రింగ్, విజయా టాకీస్, ఓల్డ్ బస్టాండు, రాఘవయ్య పార్కు, అంబేద్కర్ విగ్రహం తదితర ప్రాంతాల మీదుగా శకటాల ప్రదర్శన సాగింది. వ్యవసాయశాఖ, పశుసంవర్ధక, పాఠశాల విద్య, వైద్యారోగ్య, సెర్ప్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, పరిశ్రమల, గృహ నిర్మాణం-టిడ్కో ఇళ్లు, సిఆర్‌డిఎ, అగ్నిమాపక శాఖలు శకటాలను ప్రదర్శించాయి. ఈ శకటాల్లో పాఠశాల విద్యాశాఖ, పశుసంవర్ధకశాఖ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలు తొలి మూడు స్థానాల్లో నిలిచాయి.

ఎపిఎస్‌ఆర్‌టిసి ప్రధాన కార్యాలయంలో..

ఎపిఎస్‌ఆర్‌టిసి కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు కెఎస్ బ్రహ్మానందరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి ఉన్నతాధికారులు, సెక్యూరిటీ సిబ్బందితోపాటు ఎంప్లాయీస్ యూనియన్, ఎన్ఎంయు, ఎస్‌డబ్ల్యుఎఫ్, కార్మిక పరిషత్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ గర్వపడే రోజు

- **జాతీయ జెండాను ఆవిష్కరించిన వైఎస్ జగన్**

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్ జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆగస్ట్ 15 ప్రతి భారతీయుడు గర్వపడే రోజు అని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయం ఎదుట జాతీయ జెండాను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు బొత్స సత్యనారాయణ, అంబటి రాంబాబు, విడదల రజని, కారుమూరి నాగేశ్వరరావు, శాసన మండలి ప్రతిపక్షనేత లేళ్ల అప్పిరెడ్డి, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రతి భారతీయుడి హృదయం గర్వంతో నిండే రోజని, బానిస సంకెళ్లను తెంచుకున్న రోజని, మనందరికీ స్వేచ్ఛా వాయువులు పంచిన రోజు, రాష్ట్ర ప్రజలందరికీ 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు అంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎక్స్‌లో ట్వీట్‌లో పేర్కొన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధులందరికీ మనస్ఫూర్తిగా నివాళులర్పిస్తున్నానని పేర్కొన్నారు.

తెలంగాణలో రైతు రుణమాఫీ సంపూర్ణం

- **27 రోజుల్లో రూ.17,934కోట్ల వ్యవసాయ రుణాలు మాఫీ**
- **తెలంగాణలో బిజెపికి జాగా లేదు - సిఎం రేవంత్ రెడ్డి**

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో బ్యాంకుల నుంచి రైతులు తీసుకున్న రూ.రెండు లక్షల లోపు వ్యవసాయ రుణాలు మాఫీ అయ్యాయి. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు..గత నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించారు. మొదటి విడతలో లక్షలోపు రుణాలు, రెండో విడతలో లక్షన్నర వరకు రుణాలకు నిధులు విడుదల చేశారు. ఆగస్టు 15న ఖమ్మం జిల్లా వైరాలో నిర్వహించిన కార్యక్రమంలో చివరి దఫాగా రూ.రెండు లక్షల వరకు రైతుల రుణాలను మాఫీ చేస్తూ నిధులు విడుదల చేశారు. కేవలం 27 రోజుల్లోనే మూడు విడతలుగా మొత్తం రూ.17,934 కోట్ల నగదును బ్యాంకులకు చెల్లించి 22,37,848 మంది రైతులను రుణవిముక్తి చేశారు. అయితే, ప్రభుత్వం నిర్ణయించిన కటాఫ్ డేట్ వరకు రూ.రెండు లక్షల వరకు వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులు రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మందికి పైగా ఉన్నా కొన్ని సాంకేతిక కారణాలతో సుమారు పది లక్షల మంది రైతులకు రుణమాఫీ అమలుకాలేదు. సమస్యలను సరిచేసి అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మూడో విడత రుణమాఫీ నిధుల విడుదల సందర్భంగా గురువారం ఖమ్మం జిల్లా వైరాలో "సాగుకు జీవం - రైతుకు ఊతం" పేరుతో నిర్వహించిన బహిరంగ సభకు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే నిలబెట్టుకున్నామన్నారు. ఏకకాలంలో ఇంత పెద్దమొత్తంలో బ్యాంకులకు జమ చేయడం దేశ చరిత్రలోనే తొలిసారని రేవంత్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ నాయకులు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్న హరీశ్ రావు... ఇప్పుడు ముక్కు నేలకు రాసి రైతులకు క్షమాపణ చెప్పాలని సిఎం డిమాండ్ చేశారు. 2026 పంద్రాగస్టులోగా సీతారామ ప్రాజెక్టు పనులన్నీ పూర్తి చేస్తామన్నారు. తెలంగాణ ప్రజలు బిజెపికి ఎనిమిది ఎంపిసీట్లు ఇస్తే కేంద్ర బడ్జెట్‌లో వారు తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు. తెలంగాణలో బిజెపి జాగాలేదని స్పష్టంచేశారు. నియోజకవర్గానికి 3500 ఇళ్లు చొప్పున ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అంతకుముందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుగూడెం వద్ద సీతారామ ప్రాజెక్టు రెండో పంప్‌హౌస్‌ను సిఎం ప్రారంభించారు.

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న ఓబులేసు

'ఉక్కు'పై కేంద్రం ద్వంద్వ వైఖరి

- **ఎఐటియుసి**

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంభిస్తోందని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు విమర్శించారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారానికి 1281వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఎఐటియుసి కార్యకర్తలు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కును ప్రయివేటీకరించే ప్రసక్తే లేదని నెలన్నర క్రితం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సందర్శించిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డి.కుమారస్వామి తెలపగా, నూటికి నూరు శాతం అమ్ముతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు. ఈ ద్వంద్వ వైఖరి తగదన్నారు. ఉక్కును కాపాడుకునేందుకు ఎటువంటి త్యాగాలకైనా కార్మికవర్గం సిద్ధంగా ఉందని తెలిపారు. తక్షణమే ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్టు ప్రధాని మోడీ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో పోరాట కమిటీ నాయకులు కెఎస్ఎన్.రావు, డి.ఆదినారాయణ, మసేన్‌రావు, రామకృష్ణ, యు.రామస్వామి, మంత్రి రాజశేఖర్, నీరుకొండ రామచంద్రరావు, విల్లా రామ్మోహన్ కుమార్ పాల్గొన్నారు. తొలుత దీక్షా శిబిరం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

వ్యవసాయ ఫీడర్లకు సోలార్

- **ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పగటి పూట వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించేందుకు వ్యవసాయ ఫీడర్లను సోలరైజ్ చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు. 3,725 మెగావాట్ల సోలార్ కెపాసిటీతో దాదాపు 1,200 వ్యవసాయ ఫీడర్లను చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. విజయవాడలోని విద్యుత్ సౌధలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం జరిగాయి. ముందుగా జాతీయ జెండాను విజయానంద్ ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్‌టిపిసి విద్యుత్ వ్యాపార నిగమ్ లిమిటెడ్ (ఎన్‌వివిఎన్ఎల్) వంటి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల సహకారంతో డిసెంబర్ 2025 నాటికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ భవనాలను సోలరైజ్ చేయాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 72,466.28 మిలియన్ యూనిట్లు(ఎంయు)గా నమోదైన విద్యుత్ సరఫరా 2023-24 ఆర్థిక సంవత్సరంలో 12.18 శాతానికి పెరిగి 81,292.93 ఎంయులకు చేరిందన్నారు.

రాష్ట్ర విద్యుత్ సంస్థల కృషితో సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (సిఇఆర్‌సి) 400కెవి హై వోల్టేజ్ డైరెక్ట్ కరెంటు (హెచ్‌విడిసి) రాయగఢ్-పుగులూరు-త్రిసూర్ లైన్‌ను 50 శాతం కేంద్రం, 50 శాతం రాష్ట్ర వాటాగా కేటాయించిందని తెలిపారు. దీని ద్వారా ఎపి డిస్కమ్‌లకు నెలకు రూ.12 కోట్ల వరకు సెంట్రల్ ట్రాన్స్‌మిషన్ యుటిలిటీ ఛార్జీలు తగ్గాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు, ట్రాన్స్‌కో జెఎమ్‌డి కీర్తి చేకూరితో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యుత్ భద్రత, విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోస్టరు ఆవిష్కరించారు.

గిరిజనులను తరిమేసే కుట్ర

మొదటిపేజీ తరువాయి

మోడు వేసుకుని జీడి, మామిడి తోటలు, అక్కడక్కడా వ్యవసాయంతో ఇచ్ఛాపురం, చిన్నయ్యపాలెం గిరిజనులు పొట్టపోసుకుంటున్నారు. రేగానిగూడేనికి ఇంచుమించు ఆనుకునే తెల్లమెట్ట కొండ ఉంది. చిన్నయ్యపాలెం, రేగానిగూడెం, గొల్లపాలెం, కుశులవాడ ప్రాంతాల ప్రజలు ఈ ప్రాంత కొండలకే పశువులు, మేకలు, గొర్రెలను మేత కోసం తీసుకెళ్తాంటారు. మైనింగ్ ప్రారంభమైతే వాటికి మేత కరువై తమ జీవనోపాధి పోతుందని, గ్రామాలను, సాగు భూములను కాలుష్యం కమ్మేస్తుందని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తవ్వకాలు మొదలైతే తమ ప్రతి కదలికపైనా అధికారులు ఆంక్షలు పెడతారని భయపడుతున్నారు. ఇచ్ఛాపురం గ్రామంలో మూడు కొండలు ఉన్నాయని, వీటిపైనా మైనింగ్ కోసం గతంలో ప్రభుత్వాలు ప్రయత్నించాయని స్థానిక గిరిజనులు కొప్పల గురుమూర్తి, శివ తెలగాడు చెప్పారు. రిజర్వు ఫారెస్టు అధికారుల వేధింపులకు తాము నిత్యం గురవుతున్నామని, ప్రభుత్వ బంజరు ఉన్నా తమను అటువైపు వెళ్లనీయకుండా అటకాయిస్తూ జీవనానికి ఆటంకం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సాగర్ రెండు క్రస్ట్ గేట్ల ద్వారా నీరు విడుదల

శ్రీశైలం జలాశయం నుంచి 63,123 క్యూసెక్కుల ఇన్ ఫ్లో

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో ఎన్ఎస్‌పి అధికారులు రెండు క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి 16,200 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 63,123 క్యూసెక్కుల వరద వస్తోంది. గురువారం ఉదయం ఆరు గంటలకు రెండు గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగగా.. ఆ తర్వాత వరద ప్రవాహం పెరగటంతో ఏడు గంటలకు మరో రెండు గేట్లు ఎత్తి 32,400 క్యూసెక్కుల నీటిని, ఉదయం పది గంటలకు మరో రెండు గేట్లను ఎత్తారు.

మొత్తం ఆరు గేట్ల ద్వారా 48,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. సాయంత్రం ఆరు గంటలకు వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో నాలుగు గేట్లను మూసేసి.. రెండు గేట్ల ద్వారానే నీటి విడుదల కొనసాగిస్తున్నారు. నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా, ప్రస్తుతం 590 అడుగుల వద్ద నీరు నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టిఎంసిలు కాగా, ప్రస్తుతానికి 312.0450 టిఎంసిల నీరు నిల్వ ఉంది. జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేపడుతూ 28,988 క్యూసెక్కుల నీటిని, కుడి కాలువ ద్వారా 8023 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాల్వ ద్వారా 7518 క్యూసెక్కుల నీటిని, ఎస్ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా 600క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుంచి మొత్తం 63,125 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

ముగిసిన గోళ్ల ఝాన్సీ అంత్యక్రియలు

- నివాళులర్పించిన ప్రజాశక్తి సిజిఎం అచ్యుతరావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కమ్యూనిస్టు నాయకులు, ప్రజాశక్తి మాజీ జనరల్ మేనేజర్ గోళ్ల రాధాకృష్ణ మూర్తి (జిఆర్‌కె) సతీమణి గోళ్ల ఝాన్సీ (91) అంత్యక్రియలు గురువారం హైదరాబాద్‌లోని పంజాగుట్ట విద్యుత్ దహన వాటికలో ముగిశాయి. ఆమె గత మంగళవారం హైదరాబాద్‌లో కన్నుమూశారు. . ముందుగా హైదరాబాద్ సోమాజిగూడలోని ఝాన్సీ కుమారుడు భాస్కర్ ఇంటి వద్ద ఆమె భౌతికకాయానికి కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించారు. ఝాన్సీ భౌతిక దేహానికి ప్రజాశక్తి సిజిఎం అచ్యుతరావు, నవ తెలంగాణ సిజిఎం పి ప్రభాకర్, తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. సోమాజిగూడ నుంచి పంజాగుట్ట స్మశానవాటిక వరకు నిర్వహించిన అంతిమయాత్రలో అభ్యుదయవాదులు, కమ్యూనిస్టు సానుభూతిపరులు పాల్గొన్నారు.

క్లినికల్ ట్రయల్స్ లేకుండానే ఔషధాలు

- విదేశీ కంపెనీలకు అనుమతులిస్తున్న డిసిజిఐ
- ప్రమాదంలో ప్రజారోగ్యం
- స్వదేశీ పరిశ్రమకూ దెబ్బ

న్యూఢిల్లీ : విదేశీ ఔషధ కంపెనీలకు మోడీ సర్కార్ దాసోహం వహిస్తోంది. ఎలాంటి ప్రయోగాలు లేకుండానే కేంద్రం అడ్డగోలుగా ఔషధాలకు అనుమతులు జారీ చేస్తోంది. స్థానిక క్లినికల్ ట్రయల్స్ లేకుండా అడిగిందే తడవుగా అవకాశాలు కల్పిస్తోంది. కొన్ని రకాల మందులకు దరఖాస్తు చేసుకున్న వారం రోజుల్లోనే ఇక్కడ విడుదల చేయడానికి భారత డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డిసిజిఐ) అనుమతులు ఇస్తుంది. దీన్ని భారత ఫార్మా వ్యాపార విశ్లేషణ సంస్థ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జిటిఆర్ఐ) గుర్తించి తీవ్రంగా వ్యతిరేకించినట్లు ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ ఓ కథనంలో తెలిపింది. ఇలాంటి ఔషధాలు రోగులపై చెడు ప్రభావాలను చూపడంతో పాటుగా దేశీయ ఫార్మా పరిశ్రమను దెబ్బతీయనుందని జిటిఆర్ఐ ఆందోళన వ్యక్తం చేసింది.

'భారత ప్రత్యేకమైన జన్యు వైవిధ్యాన్ని పట్టించుకోకుండా ఇచ్చిన అనుమతులు ఊహించని స్థాయిలో రోగుల భద్రత, ఆరోగ్యంపై ప్రభావం చూపనున్నాయి. దేశీయ కంపెనీలకు బహుళజాతి సంస్థల నుండి పోటీ పెరుగనుంది. ఇది స్థానిక ఫార్మా కంపెనీలు, కాంట్రాక్ట్ రీసెర్చ్ ఆర్గనైజేషన్స్ (క్రో) వృద్ధికి విఘాతం కల్పించనుంది.' అని జిటిఆర్ఐ పేర్కొంది. జిటిఆర్ఐ ప్రకారం.. విభిన్న జనాభా కలిగిన అమెరికా, యూరప్ వంటి ప్రాంతాలను సారూప్య దేశాలుగా పోల్చితే భారతీయులు భిన్నంగా ఉంటారు. ఈ క్రమంలో కొత్త మందులు భారతీయ రోగులకు సురక్షితంగా, ప్రభావవంతంగా ఉన్నాయని నిర్ధారించడానికి స్థానిక పరీక్షలు (క్లినికల్ ట్రయల్స్) చాలా అవసరం. అరుదైన వ్యాధులకు సంబంధించిన మందులు, జన్యు, కణ చికిత్సలు, మహమ్మారి సంబంధిత చికిత్సలు సహా ఐదు రకాల కొత్త ఔషధాలకు స్థానిక క్లినికల్ ట్రయల్స్ నుంచి డిసిజిఐ మినహాయింపు ఇచ్చింది. ఈ మందులు చాలా వేగంగా అభివృద్ధి చేయబడటంతో పాటుగా ప్రయోగంలోకి తీసుకొచ్చారు.

"కొన్ని ఔషధ కంపెనీలు విదేశాల్లో ఆమోదం పొందుతాయి. కానీ పేటెంట్ రక్షణ, ఏదైనా తప్పు జరిగితే పరిహారం గురించి ఆందోళనలు నెలకొన్న ప్రాంతాల్లో ఈ ఔషధాలను అక్కడ విక్రయించకూడదని కంపెనీలు భావిస్తాయి. ఈ క్రమంలో భారత్ లాంటి అభివృద్ధిచెందుతున్న దేశాలపై ఆయా కంపెనీలు దృష్టి పెడతాయి. ఇటువంటి అనేక మందులు తీవ్రమైన, కొన్నిసార్లు ప్రమాదకరమైన ఫలితాలను దారితీయవచ్చు. వీటితో మనం జాగ్రత్తగా ఉండాలి" అని జిటిఆర్ఐ ఆందోళన వ్యక్తం చేసింది. "కొన్ని కొత్త ఔషధాల కోసం మూడవ దశ ట్రయల్స్ అవసరం లేనప్పటికీ, ఉత్పత్తిని ప్రారంభించిన తర్వాత జరిగే దశ 4 అధ్యయనాలను కంపెనీలు తప్పక నిర్వహించాల్సి ఉంటుంది" అని ఆర్గనైజేషన్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ప్రొడ్యూసర్స్ ఆఫ్ ఇండియా (ఒపిపిఐ) డైరెక్టర్ జనరల్ అనిల్ మాతాయ్ పేర్కొన్నారు.

"క్లినికల్ ట్రయల్స్ సంఖ్యను తగ్గించడం ద్వారా 250 పైగా దేశీయ ఫార్మా కంపెనీలు, కాంట్రాక్ట్ రీసెర్చ్ ఆర్గనైజేషన్స్ (క్రో)పై ప్రభావం పడనుంది. భారతదేశంలో క్లినికల్ ట్రయల్స్ అమెరికాలో కంటే ఖరీదైనవని బహుళ జాతి కంపెనీలు వాధిస్తున్నాయి. ట్రయల్స్ సమయంలో ఏదైనా తప్పు జరిగితే వారు పరిహారం చెల్లించే అంశంలోనూ తప్పించుకుంటారు.' అని జిటిఆర్ఐ పేర్కొంది.

తెలంగాణ స్కిల్ యూనివర్శిటీ చైర్ పర్సన్‌గా ఆనంద్ మహీంద్రా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో : తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్‌గా ప్రముఖ పారిశ్రామిక వేత్త, మహీంద్రా గ్రూపు సంస్థల చైర్మన్ ఆనంద్ మహీంద్రా నియమితులయ్యారు. ఆటోమొబైల్, ఏయిరోస్పేస్, డిఫెన్స్, ఎనర్జీ, ఐటీ వంటి ప్రముఖ రంగాల్లో మహీంద్రా గ్రూపు సంస్థలకు ఆయన చైర్మన్‌గా ఉన్నారు.

ఐబిసి, 2016 క్రింద విక్రయ నోటీసు

సాయి భాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (లిక్విడేషన్ లో)
లిక్విడేటర్స్ కార్యాలయం : 6-3-249/6, 402, 4వ అంతస్తు, "అల్మాజర్ ప్లాజా అండ్ టవర్స్", రోడ్డు నం. 1, బంజారా హిల్స్, హైదరాబాద్-500034. ఇ మెయిల్ : cirp.sbil@gmail.com

ఇ-వేలం

దివాలా మరియు దివాలాకోడ్ 2016 మరియు ఇక్కడ దిగువ ఉన్న రెగ్యులేషన్స్ క్రింద సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, **మెసెర్స్.సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (లిక్విడేషన్ లో)** సిఐఎన్ - U27100TG2007PLC056809 ప్లాట్ నం.73, లేన్ నం.5, రోడ్డు నం.72, ప్రశాసన్ నగర్, ఆంధ్రాబ్యాంక్ వద్ద, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ తెలంగాణ-500086, ఇండియా వద్ద ఉన్న దీని నమోదిత కార్యాలయం యొక్క ఆస్తుల అమ్మకం కొరకు బిడ్లను గౌరవనీయమైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్, హైదరాబాద్ బెంచ్ II వైడ్ ఆర్డరు తేది 01 మార్చి, 2024 ద్వారా నియమించబడిన లిక్విడేటర్ ద్వారా ఆహ్వానించడమైనది.

సంబంధిత వివరాలు :

రిజర్వు ధర :	**ఎంపిక ఎ : రూ.6.00 కోట్లు** (విజయవంతమైన బిడ్డర్ ద్వారా విడిగా వర్తించే పన్నులు మరియు సుంకాలు చెల్లించబడతాయి) **ఎంపిక బి : రూ.6.00 కోట్లు** (విజయవంతమైన బిడ్డర్ ద్వారా విడిగా వర్తించే పన్నులు మరియు సుంకాలు చెల్లించబడతాయి) రెండు ఎంపికల కొరకు వేలం "ఎక్కడ ఉందో అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" , "ఏద్దైతే ఆధారం ఉందో" మరియు "రిసోర్స్ లేకుండా ప్రాతిపదికన" వేలం నిర్వహించబడుతుంది మరియు కార్పొరేట్ రుణగ్రహీతకు విజయవంతమైన ఇ వేలంలో పాల్గొనేవారు బదిలీ తేదీ వరకు అన్ని వర్తించే బకాయి చెల్లింపుపై ఇ వేలం మొత్తం మరియు నగదు బదిలీ చేయవద్దు మరియు బ్యాంక్ బ్యాలెన్స్‌లు/డిపాజిట్లు/మార్జిన్ మనీ మరియు దానిపై వడ్డీ. రెండు ఎంపికల క్రింద, తదుపరి బిడ్ **రూ.0.10 కోట్లు (బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం)** మల్టిపుల్స్‌లో ఉంటుంది.
ఆస్తుల పద్ధతి విక్రయించడానికి ఉద్దేశించబడింది	**ఎంపిక ఎ :** ఐబిబిఐ (లిక్విడేషన్ ప్రక్రియ) నిబంధనలు, 2016 యొక్క 32ఎ మరియు 33(1)తో చదవుతూ రెగ్యులేషన్ 32(ఇ) ప్రకారం గోయింగ్ కన్సర్న్ ప్రాతిపదికన కంపెనీ అమ్మకం. **ఎంపిక బి :** ఐబిబిఐ (లిక్విడేషన్ ప్రక్రియ) నిబంధనలు, 2016 యొక్క 32ఎ మరియు 33(1)తో చదవుతూ రెగ్యులేషన్ 32(ఎఫ్) ప్రకారం కార్పొరేట్ డెబ్టార్‌గా గోయింగ్ కన్సర్న్ వ్యాపారాల అమ్మకం.
ఇఎమ్‌డి	ఎంపిక ఎ కొరకు : ఇఎమ్‌డి రూ. 0.60 కోట్లు 9 సెప్టెంబరు, 2024 లోగా సమర్పించాలి. ఎంపిక బి కొరకు : ఇఎమ్‌డి రూ. 0.60 కోట్లు 9 సెప్టెంబరు, 2024 లోగా సమర్పించాలి. (ప్రతి విడతకు సా.5.00 గం. వరకు) **(ప్రతి ఎంపికకు విడిగా)**
వేలం తేది మరియు సమయం:	**బుధవారం 11 సెప్టెంబరు, 2024, మ.12.00 గం. నుండి 2.00 గం. వరకు.** 5 నిమిషముల అపరిమిత పొడిగింపుతో. అనగా.. ఇ-వేలం ముగింపు సమయం చివరి 5 నిమిషాలలోపు వేలం ముగిసే ముందు వేలం వేస్తే ప్రతిసారీ 5 నిమిషాలు పొడిగించబడుతుంది.

రెండు ఎంపికల కొరకు షరతులు :
1. ఈ-వేలం ప్లాట్ ఫారమ్ www.auctionbazaar.com (ఒక్కొక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో) వద్ద దిగువసంతకందారు ద్వారా విక్రయం జరుగుతుంది.
2. ఇ-వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు పూర్తి ఇ వేలం ప్రాసెస్ డాక్యుమెంట్ www.auctionbazaar.com వద్ద అందుబాటులో ఉంది లేదా www.saibhaskarironslimited.in లేదా లిక్విడేటర్ ఇ మెయిల్‌కు cirp.sbil@gmail.com, ఫోన్ :9959223615 పంపడం ద్వారా కూడా పొందవచ్చు లేదా శ్రీ. ఎస్ ఉపేంద్ర రెడ్డికి ఇ మెయిల్ : csupendrareddys@gmail.com, ఫోన్ : 7799278523 దీని ద్వారా కూడా పొందవచ్చు.
3. ఇ వేలం వివరాలు మరియు పాల్గొనేందుకు, సంప్రదించాల్సిన వ్యక్తి : **శ్రీ. రామచంద్రరావు, ఫోన్ నం.8 8 8 6 6 6 7 111, ఇ మెయిల్ :** contact@auctionbazaar.com
4. ఆసక్తిగల బిడ్డరుదారుల ద్వారా వడ్డీ వ్యక్తీకరణ (ఇఓఐ) సమర్పణ కొరకు చివరి తేది ఐఎస్‌టి : 30.08.2024, సా.5.00 గం.
5. తనిఖీ తేది మరియు సమయం : 16 అగస్టు, 2024 నుండి 30 అగస్టు 2024 వరకు పని వేళల్లో.
6. అర్హత గల బిడ్డరుదారుల ద్వారా మాత్రమే ఇఎమ్‌డి చెల్లింపు మరియు ఇతర ఫారములు కొరకు చివరి తేది మరియు సమయం : ఐఎస్‌టి : 09.09.2024, సా.5.00 గం.
7. ఆసక్తిగల బిడ్డరుదారుల పైన పేర్కొన్న వెబ్‌సైట్‌లను సందర్శించి ఒక బిడ్ సమర్పించవలసిందిగా అభ్యర్థించబడ్డారు.
8. లిక్విడేటర్‌కు ఏదైనా నిబంధనలను ఆమోదించడానికి లేదా రద్దు చేయడానికి లేదా పొడిగించడానికి లేదా మరియు ఇ-వేలం యొక్క షరతులు సవరించడానికి హక్కు ఉంది.
9. ఈ ఇ-వేలం నోటీసుకు డాక్యుమెంట్ ప్రక్రియ లేదా ఇ వేలం నోటీసులో ఏదైనా అనుబంధం / స్పష్టీకరణలు మరియు సవరణల సంబంధించిన పత్రం కార్పొరేట్ రుణగ్రహీత వెబ్‌సైట్ (www.saibhaskarironslimited.in) లో అప్‌లోడ్ చేయబడుతుంది. పబ్లిక్ ప్రకటన లేదా పేపర్ ప్రచురణ లేదా ఏదైనా లేదా ఇతర మోడ్ చేయబడుతుంది.

సం/-
డా. కొండపల్లి వెంకట్ శ్రీనివాస్
రిజి.నం. IBBI/IPA-001/IP-P00520/2017-18/10945
లిక్విడేటర్, సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్
ఇ మెయిల్ : cirp.sbil@gmail.com

ప్రదేశం : హైదరాబాద్
తేది : 16.08.2024

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, మచిలీపట్నం

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినను తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **తేది.23.08.2024 శుక్రవారం, సా॥ 4.00** గం॥లకు బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలం వేసినా బకాయి రద్దు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారు ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

వ.సం.	ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు	స్థూల బరువు (గ్రాములలో)
		అవనిగడ్డ బ్రాంచి	
1	228816540002686	**సింహాద్రి శ్రీనివాసరావు,** తండ్రి: సుబ్బారావు, హెచ్.నెం.4-214, అవనిగడ్డ, కృష్ణాజిల్లా-521121	12.30
		UMFB గుడివాడ బ్రాంచి	
2	014616630000205	**గుల్లపూడి గంగా పార్వతి,** భర్త: బాబూరావు, 4-198, లక్ష్మీనరసింహాపురం, గుడివాడ, కృష్ణాజిల్లా-521321	90.00
		కలవపాముల బ్రాంచి	
3	190826540002423	**పులపాక అనూష,** భర్త: విజయ్‌కుమార్, డి.నెం.1-143, అంగన్వాడి దగ్గర, కలవపాముల, వుయ్యూరు, కృష్ణాజిల్లా-521321	4.00
4	190826540003108		2.20
5	190826540001700	**కల్లెం ప్రసన్నకుమారి,** భర్త: రాకేష్, డి.నెం.6-144, హరిజనవాడ, ఎస్‌సి ఏరియా, కలవపాముల, కృష్ణాజిల్లా-521164	15.50
6	190826540002151		16.00
7	190826540002152		13.40
		కెటిఆర్ ఉమెన్స్ కాలేజ్ బ్రాంచి	
8	154216630000352	**గౌరిపర్తి అరుణకుమారి,** భర్త: అప్పారావు, డి.నెం.6-254, పెద్దవీధి, గుడివాడ, కృష్ణాజిల్లా-521301	6.40
9	154216540001812	**బలగం శ్రీ విజయ భార్గవి,** కేరాఫ్ ఎం నాగ ఫణీంద్రకుమార్, హెచ్.నెం.15-323-14-1, దేవుని చెరువు ఏరియా, తవుడు ఫ్యాక్టరీ దగ్గర, మాచవరం, కృష్ణాజిల్లా-521001	67.10
		పామర్రు బ్రాంచి	
10	042116540007114	**గుంటూరు సాంబశివరావు,** తండ్రి: ఆంజనేయులు, 3-15, పామర్రు, కృష్ణాజిల్లా-521157	24.50
		పోరంకి బ్రాంచి	
11	330006540216032	**దాసరి శరత్ చంద్ర,** తండ్రి: వెంకటేశ్వరరావు, డి.నెం.3-40, టీచర్స్ కాలనీ, తాడిగడప, పోరంకి, కృష్ణాజిల్లా-521137	38.00
12	330006540216222		20.00
13	330006540216796		8.00
14	330006630000332	**సోమిరెడ్డి జయ,** భర్త: సోమిరెడ్డి రాజు, డి.నెం.2-49, పోరంకి రూరల్, కృష్ణాజిల్లా-521137	19.00
		గుడివాడ బ్రాంచి	
15	553406540016870	**చీకుర్తి అనిత,** భర్త: సి.హెచ్.ప్రవీణ్ కుమార్, డి.నెం.10-505, వైయస్ఆర్ కాలనీ, గుడివాడ, కృష్ణాజిల్లా-521301	16.80
16	553406540014918	**రెడ్డి ఈశ్వరమ్మ,** భర్త: ఆర్ శ్రీను, డి.నెం.20-89-ఎ13, ధనియాలపేట, గుడివాడ, కృష్ణాజిల్లా-521301	16.70
		కాటూరు రోడ్ బ్రాంచి, వుయ్యూరు	
17	639606540012330	**నిరుసు సుబ్రమణ్యేశ్వరరావు,** తండ్రి: ఎన్.లక్ష్మయ్య, 1వ వార్డ్, వుయ్యూరు, కృష్ణాజిల్లా-521165	36.00
18	639605030000353	**సయ్యద్ ఫిరోజ్ బేగం,** భర్త: అమీర్, డి.నెం.6-74, సాయి మహల్ ఎదురుగా, కృష్ణాజిల్లా-521165	4.00
		వుయ్యూరు బ్రాంచి	
19	061116540005342	**గేదల కుసుమాంజలి,** భర్త: సూర్యచంద్రరావు, 7-533, టి వల్లూరు రోడ్, కృష్ణాజిల్లా-521165	22.00
20	061116540005343		12.00

షరతులు : 1) వేలంలో పాల్గొనువారు **రూ.5,000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు మాత్రమే)** ధరావత్తు చెల్లించవలెను. 2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. 3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) వేలంలో పాల్గొను వారు ఆధార్ మరియు పాన్‌కార్డ్ కాపీలను సమకూర్చవలెను.

తేది.15.08.2024 సం/- అధీకృత అధికారి

సామాజిక న్యాయమే లక్ష్యంగా పాలన

- షణ్ముఖ వ్యూహంతో ముందుకు
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన అందిస్తుందని డిప్యూటీ సిఎం కె పవన్‌కల్యాణ్ అన్నారు. కాకినాడలో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సూపర్ సిక్స్ అమలుతో పాటు రాష్ట్ర పునర్నిర్మాణానికి షణ్ముఖ వ్యూహంతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. 28 కేటగిరీల్లో ప్రజలకు సామాజిక పింఛన్లను అందిస్తున్నామన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మూడు కీలక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి, సర్పంచుల వ్యవస్థకు గౌరవం తీసుకురావడం, నిధుల కొరత నుంచి బయటపడటంపై దృష్టి సారించామన్నారు. 34 ఏళ్లుగా స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల నిర్వహణకు మైనర్ పంచాయతీలకు ఇస్తున్న నిధులు.. రూ. వంద నుంచి రూ. పది వేలకు, మేజర్ పంచాయతీలకు రూ. 250 నుంచి రూ.25 వేలకు పెంచామని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సమర్థంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రాష్ట్రంలోని 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకేసారి సభలు నిర్వహించి తీర్మానాలు చేస్తున్నారు. గత ప్రభుత్వంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని, మాదక ద్రవ్యాలు, గంజాయి వినియోగం రాష్ట్రమంతటా పాకాయని విమర్శించారు. సోషల్ మీడియాలో మహిళలను, ఆడబిడ్డలను కించపరిచేలా అసభ్యంగా మాట్లాడే వారిపై నిఘా పెడతామన్నారు. జల్ జీవన్ మిషన్ నిధుల అవినీతికి పాల్పడినవారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, పంతం నానాజీ, కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, ఎస్పి విక్రాంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

ఇ-బైక్‌ను ఆవిష్కరించిన ఓలా ఎలక్ట్రిక్

- ప్రారంభ ధర రూ.79వేలు

బెంగళూరు : ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహన కంపెనీ ఓలా గురువారం ఇ-బైకును విడుదల చేసింది. రోడ్‌స్టర్ పేరుతో దీన్ని ఆవిష్కరించింది. దీని ప్రారంభ ధరను రూ.74,999గా ప్రకటించింది. రోడ్ స్టర్ మొత్తం మూడు వేరియంట్లలో లభిస్తుంది. రోడ్ స్టర్, డ్‌స్టర్ ఎక్స్, డ్ స్టర్ ప్రో పేరిట అందుబాటులోకి తెచ్చింది. వీటిలో మళ్లీ వేర్వేరు సబ్ వేరియంట్లు ఉన్నాయి. ఈ కంపెనీ నుంచి వస్తున్న తొలి మోటార్ సైకిల్ ఇదే కావడం విశేషం. ఇందులో మూడు బ్యాటరీ ప్యాక్స్ ఉన్నాయి. 2.5 కిలోవాట్ బ్యాటరీ వేరియంట్ ధర రూ.74,999గా కంపెనీ నిర్ణయించింది. ఇక 3.5కిలోవాట్ వేరియంట్ ధర రూ.85,999గా, 4.5కిలోవాట్ వేరియంట్ ధర రూ.99,999గా ప్రకటించింది. సింగిల్ ఛార్జ్‌తో గరిష్ఠంగా 200 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చని ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది. గంటకు గరిష్ట వేగం 124 కిలోమీటర్లుగా ఉంది.

వికసిత ఆంధ్ర కోసం ప్రజాప్రతినిధులకు శిక్షణ

- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

వికసిత ఆంధ్రలో భాగంగా ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సెప్టెంబర్ ఒకటి నుండి ఈ శిక్షణా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. 15వ తేది వరకు జరిగే ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌ఏలకు వికసిత ఆంధ్ర లక్ష్యాలపై అవగాహన కల్పించనున్నారు. అనంతరం మరింత క్షేత్ర స్థాయికి ఈ కార్యమాన్ని తీసుకుపోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజా ప్రతినిధులతో పాటు, వివిధ స్థాయిల్లోని అధికారులు, అనధికారులకు కూడా ఈ శిక్షణ నిర్వహించనున్నారు. ఇదే సమయంలో బ్యాంకర్లు, పారిశ్రామిక వేత్తలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, విద్యావేత్తలతో కూడా సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ ఐదేళ్ల కాలంలో అన్ని రంగాల్లోనూ ఏటా 15 శాతం వృద్ధి సాధించేలా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని నిర్ణయించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రంగాల్లో వృద్ధితోపాటు జిల్లాలను బలోపేతం చేయడం, అభివృద్ధికి అవకాశాలు ఉన్న ప్రాంతాలను గుర్తించడంపై దృష్టి సారించాలని నిర్దేశించారు. అలాగే జిల్లా, మండల స్థాయిల్లో కూడా స్థూల వృద్ధిని సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు.

వంద శాతం పేదరిక నిర్మూలన

విజన్ 2047లో భాగంగా నాలుగు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఇటీవల జరిగిన వర్క్‌షాప్‌లో అధికారులు వివరించారు. ఒకవైపు సంక్షేమాన్ని విస్తృతం చేస్తూనే, మరోవైపు అభివృద్ధిని పరుగులు తీయించేందుకు తీసుకోవాల్సిన చర్యలను ఈ సమావేశంలో వివరించారు.

ఇందులో భాగంగా వంద శాతం పేదరిక నిర్మూలన, సామాజిక భౌగోళిక అభివృద్ధి, వచ్చే పాతికేళ్లకు కావాల్సిన అభివృద్ధి కల్పన, జీవనంలో సరళీకృత విధానాల అమలుపై దృష్టి సారించాలని నిర్దేశించారు. సంక్షేమ, అభివృద్ధి రంగాలను సమాంతరం తీసుకువెళ్లడంద్వారా 2047 నాటికి హ్యాపీ ఆంధ్ర, హెల్తీ ఆంధ్రలను సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని ఈ సమావేశంలో సూచించారు.

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola
Enter a better life

కార్పొరేట్ ఆఫీసు: "చోలా క్రెస్ట్", సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు.వి.క. ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, తమిళనాడు, ఇండియా.
శాఖా కార్యాలయం : 2వ అంతస్తు, డో.నం.23ఎ-8-10-1, బెండపూడి వీధి, రామచంద్రరావు పేట, 35 డివిజన్, ఏలూరు, తూర్పు గోదావరి జిల్లా-534002.

రూల్ 8(1) క్రింద స్వాధీనతా నోటీసు

ఏదైతే, దిగువసంతకందారు అయిన **మెసర్స్.చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ఇందు తదుపరి 'చట్టం'గా పిలువబడును క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలు, ఎవరి పేర్లయితే కాలం (సి)లో సూచించిన తేదిన దిగువ కాలం (బి) లో పేర్కొన్న పేర్లగల రుణగ్రహీతలకు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా కాలం (డి)లో గుర్తించిన బకాయి మొత్తాలను దానిపై వడ్డీతోసహా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ప్రధానంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు దాని క్రింద రూపొందించిన రూల్స్ యొక్క రూల్ 9తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమంచిన అధికారాలను వినియోగించుకొని కాలం (ఎఫ్)లో పేర్కొన్న సదరు తేదీలపై ఇందు దిగువ కాలం (ఇ)లో వివరించిన కంపెనీతో తాకట్టుపెట్టబడిన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, దిగువ కాలం (ఇ)లో పేర్కొన్న ఆస్తులతో లావాదేవీలు జరుపరాదని మరియు అట్టి లావాదేవీలును కాలం (డి)లో పేర్కొన్న మొత్తాలును వడ్డీ మరియు ఇతర చార్జీలతోపాటు **మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** కు చెల్లించుటకులోబడి లావాదేవీలు జరుపుకొనుట ఉంటుంది.
రుణగ్రహీతలు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది. మొత్తం బకాయితో పాటు అన్నీ ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో అమ్మకం నోటీసుకు ముందు చెల్లించవలెను.

క్ర సం.	రుణగ్రహీత పేరు మరియు చిరునామా మరియు రుణ ఖాతా నం. [B]	డిమాండ్ నోటీసు తేదీ [C]	బకాయి మొత్తం [D]	స్వాధీనత తేదీ [E]
[A] 1.	**లోన్ ఎకౌంట్ నం.: HE01LUR00000023091 : రామకృష్ణ నిడమానూరి (దరఖాస్తుదారు)**, డో.నం.4-120/1, ముందూర్ గ్రామం, పెదవేగి మండలం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534452. **శ్రీ.సుబ్రమణ్య కిరాణా అండ్ జనరల్ స్టోర్స్ (సహ దరఖాస్తుదారు),** డో.నం.4-120/1, ముందూరు గ్రామం, పెదవేగి మండలం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534452. భాగవన్ నిడమానూరి (సహ దరఖాస్తుదారు), డో.నం.4-120/1, ముందూరు గ్రామం, పెదవేగి మండలం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534452. **గీతా కుమారి నిడమానూరి (సహ దరఖాస్తుదారు)** డో.నం.4-120/1, ముందూరు గ్రామం, పెదవేగి మండలం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534452. సీతా సుబ్రమణ్యం ఏజెన్సీ (సహ దరఖాస్తుదారు) డో.నం.4-120/1, ముందూరు గ్రామం, పెదవేగి మండలం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534452.	06-06-2024	06-06-2024 నాటికి రూ.**1,03,03,010/-** మరియు దానిపై వడ్డీ.	13-08-2024
	స్థిరాస్తి వివరణ : ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి, కమవరపుకోట సబ్ రిజిస్ట్రీ, ముందూరు పెదవేగి మండలం, కమవరపుకోట వద్ద ఉన్న ఆర్‌సిసి భవనం అందులో దక్షిణం వైపు డో.నం.4-120/1 తో పాటు సైట్ విస్తీర్ణం 343 చ.గ.లు. (286-885) మరియు ఆర్.ఎస్.నం.187/1లో మూల్యాంకనం నం.1093 తో పాటు అన్నీ సౌలభ్య హక్కులు. ఉన్న **హద్దులు : తూర్పు :** పుసునూరి వెంకటేశ్వరరావు ఆస్తి 32-0 అ.లు., **దక్షిణం :** గ్రామచావడి 98-0 అ.లు., **పడమర :** ఏలూరు నుండి జంగారెడ్డిగూడెం వరకు హైవే రోడ్డు 31-0 అ.లు., **ఉత్తరం :** కొండూరు సుబ్రమణ్యం మరియు బలుసు వెంకట రత్నం ఆస్తి 98-0 అ.లు.			
2.	**లోన్ ఎకౌంట్ నం.: HE01LUR00000021923 : నరేష్ మద్దిపాటి సుబ్బారావు మద్దిపాటి (దరఖాస్తుదారు),** ఆర్ఎస్.నం.232-4ఎ, ఆదమిల్లి గ్రామం ఎన్ఎ, కమవరపుకోట గ్రామం-534449. **లక్ష్మీ ఫ్రూట్స్ ఎక్స్‌పోర్ట్ (సహ దరఖాస్తుదారు),** డో.నం.2-72, ఆడమిల్లి గ్రామం, కమవరపుకోట గ్రామం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534449. **లక్ష్మి డైరీ ఫారం (సహ దరఖాస్తుదారు),** ఆర్.ఎస్.నం.232-4ఎ, ఆదమిల్లి గ్రామం, కమవరపుకోట గ్రామం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534449. లక్ష్మి మద్దిపాటి, (సహ దరఖాస్తుదారు), డో.నం.2-72, ఆడమిల్లి గ్రామం, కమవరపుకోట గ్రామం, పశ్చిమ గోదావరి-534449 ఆంధ్రప్రదేశ్.	22-03-2024	22.03.2024 నాటికి రూ.**34,70,158/-** మరియు దానిపై వడ్డీ.	13-08-2024
	స్థిరాస్తి వివరణ : పశ్చిమ గోదావరి జిల్లా, కమవరపు కోట సబ్ రిజిస్ట్రీ, పశ్చిమ గోదావరి జిల్లా, కమవరపుకోట వద్ద ఉన్న ఆడమిల్లి గ్రామం ఆర్.ఎస్.నం.284/2 లోని డో.నం.2-72 దక్షిణం వైపు ఎ.లు. 0-29 సెంట్లు. సైట్ విస్తీర్ణం 726 చ.గ.లు. (607 చ.మీ.లు.) లేదా ఎ.లు. 0-15 సెంట్లు. తో పాటు అన్నీ సౌలభ్య హక్కులు. ఉన్న **హద్దులు : తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** చిలుకూరి గాంధీ ఆస్తి, **పడమర :** ఉప్పలపాటి వెంకటేశ్వరరావు ఆస్తి, **ఉత్తరం :** మద్దిపాటి కృష్ణ కిషోర్ ఆస్తి.			

తేదీ: 16-08-2024
ప్రదేశం: కమవరపుకోట

సం/- అధీకృత అధికారి
మెసెర్స్.చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

యుద్ధ ప్రాతిపదికన గేట్ పునరుద్ధరణ పనులు

ప్రజాశక్తి- హొళగుంద (కర్నూలు జిల్లా)



క్రేన్ సహాయంతో గేటు వద్దకు ప్లేట్లను చేరుస్తున్న అధికారులు

యుద్ధ ప్రాతిపదికన తుంగభద్ర డ్యాం తాత్కాలిక 19వ గేటు మరమ్మతు పనులు జరుగుతున్నట్లు గురువారం బోర్డ్ అధికారులు తెలిపారు. నీటిపారుదల రంగ నిపుణులు కన్నయ్య నాయుడు, ఇతర నిపుణుల సూచనలతో గేటుకు సంబంధించిన పనులను జిందాల్, హిందుస్థాన్, నారాయణ సంస్థలు తయారు చేస్తున్నాయి. గేటును అమర్చడానికి ఐదు ప్లేట్లు అవసరం. గేటును అమరుస్తుండగా ప్రమాదవశాత్తు ఒకటి రెండు ప్లేట్లు డ్యామ్‌లోగానీ, నదిలోకిగానీ కొట్టుకుపోతే గేట్ పనులు ఆగకుండా ముందు జాగ్రత్త చర్యగా రెండు ప్లేట్లు అదనంగా తయారు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. క్రస్ట్ గేట్ పనుల్లో మూడు క్రేన్‌లు, జెసిబిలు, ఇంజనీర్లతోపాటు 50 మంది కార్మికులు పనుల్లో నిమగ్నమయ్యారు. 19వ గేటుకు ఒక్కో ప్లేటునూ అమరుస్తున్నారు. మూడు, నాలుగు రోజుల్లో తాత్కాలిక పనులు పూర్తి అవుతాయని బోర్డ్ అధికారులతో పాటు ఇంజనీర్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గత ఐదు రోజుల నుండి ప్రతి రోజు లక్ష క్యూసెక్కులపైగా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. గురువారం 1,10,614 క్యూసెక్కుల నీటిని 33 గేట్ల ద్వారా దిగువకు వదిలారు. డ్యాం నీటి నిలువ సామర్థ్యం 105 టిఎంసిలకు కాగా, ప్రస్తుతం 77.21 టిఎంసిలు ఉన్నాయి. గేట్ కొట్టుకపోయిన తర్వాత నుంచి ఇప్పటి వరకు 35 టిఎంసిల వరకు తగ్గాయని అధికారులు తెలిపారు. మరో 20 టిఎంసిలు తగ్గితేగానీ తాత్కాలిక గేటును పూర్తి స్థాయిలో అమర్చలేమని చెప్పారు. కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ప్రజలు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యుద్ధ ప్రాతిపదికన 19వ గేట్ పనులు చేపట్టి సాగు తాగునీరు అందించేందుకు కృషి చేస్తామని తుంగభద్ర బోర్డు అధికారులు పేర్కొన్నారు.

ఎస్‌బిఐ రుణాలు మరింత ప్రియం

- వడ్డీ రేట్లలో 0.10 శాతం పెంపు

న్యూఢిల్లీ : అధిక వడ్డీ రేట్లతో ఇప్పటికే ఒత్తిడిలో ఉన్న రుణగ్రహీతలపై స్టేట్ బ్యాంక్ మరింత భారం వేయనుంది. దేశంలో దిగ్గజ విత్త సంస్థ ఎస్‌బిఐ తాజాగా రుణాలపై వడ్డీ రేట్లను 10 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో వరుసగా మూడో మాసంలోనూ వడ్డీ రేట్లు పెంచినట్లయ్యింది. తాజాగా సవరించిన వడ్డీ రేట్లు ఆగస్టు 15 నుంచి అమలులోకి వచ్చాయి. మూడేళ్ల కాలవ్యవధికి ఎస్‌బిఐ మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్ (ఎంసిఎల్ఆర్) 9.10 శాతానికి పెరిగింది. ఇంతకుముందు ఇది తొమ్మిది శాతంగా ఉంది. ఎంసిఎల్ఆర్ అనేది ఒక బ్యాంకు రుణాలపై వసూలు చేసే కనీస వడ్డీ రేటు. దీని కంటే తక్కువ వడ్డీ రేటుతో బ్యాంకులు రుణాలు ఇవ్వలేవు. ఇక ఓవర్‌నైట్ ఎంసిఎల్ఆర్‌ను 8.10 శాతం నుంచి 8.20 శాతానికి చేర్చింది. నెల, మూడు నెలల కాల వ్యవధులకు లెండింగ్ రేటు 8.45 శాతం నుంచి 8.5 శాతానికి చేర్చింది. ఆరు నెలల ఎంసిఎల్ఆర్ 8.85 శాతానికి, ఏడాది లెండింగ్ రేటు 8.85 నుంచి 8.95 శాతానికి, రెండేళ్ల ఎంసిఎల్ఆర్ 9.05 శాతానికి, మూడేళ్ల ఎంసిఎల్ఆర్ 9.1 శాతానికి పెంచుతూ ఎస్‌బిఐ నిర్ణయం తీసుకుంది. ఎస్‌బిఐ గత జూన్ నుంచి కొన్ని టెన్యూర్‌లలో 30 బేసిస్ పాయింట్ల (0.30 శాతం) వరకు ఎంసిఎల్ఆర్‌ను పెంచింది. తాజాగా సవరించిన వడ్డీ రేట్లతో సిబిల్ స్కోర్ ఆధారంగా గృహ, వాహన, రిటైల్, వ్యక్తిగత రుణాలపై 8.50 శాతం నుంచి 9.65 శాతం వరకు రేట్లను వసూలు చేయనుంది.

డిమాండ్ నోటీసు

ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
సిఐఎన్: యు67100ఎంహెచ్2007పిఎల్‌సి174759
రిటైల్ సెంట్రల్ & రిజిస్టర్డు ఆఫీసు: ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కాలిన, ముంబయి-400098.

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") యొక్క సెక్షన్ 13(2) క్రింద,

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ("ఇఎఆర్‌సి") యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధీకృత అధికారి చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి, వారికి జారీచేసిన మరియు దిగువ ఇచ్చిన సదరు డిమాండ్ నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా, దిగువ రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేశారు.
పైవాటితో సంబంధించి, ఇందుమూలంగా మరోసారి ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు ప్రచురణ నుండి 60 రోజుల్లోగా, ఇఎఆర్‌సి కి ఇందు సదరు రుణగ్రహీతలచే నిర్వహించబడినట్లైతే ఏవేని, ఇతర పత్రాలు/వ్రాతలతో చదువబడే రుణ ఒప్పందాల క్రింద దిగువ పేర్కొనబడిన తేదీల నుండి చెల్లించు వాస్తవ తేది/చెల్లించు తేది వరకు రుణగ్రహీతలను సదరు డిమాండ్ నోటీసులో వివరించినట్లుగా తదుపరి వడ్డీతో పాటు, దిగువ సూచించిన మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడినది. రుణాల బాకీని తిరిగి చెల్లించుట కొరకు హామీగా, సదరు రుణగ్రహీతచేత దిగువ అసెట్‌ను ఇఎఆర్‌సికి తాకట్టుపెట్టబడినవి.

క్ర. సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు పేరు/ రుణ ఖాతా నంబరు	డిమాండ్ నోటీసు తేది & మొత్తాలు	ట్రస్ట్ & అసైనర్ వివరాలు
4.	1) శ్రీ సుబాని షేక్ ("రుణగ్రహీత"), 2. శ్రీమతి షేక్ నాగుర్ బీ ("సహ-రుణగ్రహీత") ఎల్ఎఎన్: హెచ్ఎం/0219/హెచ్/16/100199	10-07-2024 and రూ.25,89,937.28/-	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి-484 మరియు పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో మగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)
	ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, నరసారావుపేట- రిజిస్ట్రేషన్ జిల్లా, నరసారావుపేట సబ్-డిస్ట్రిక్ట్, నరసారావుపేట మున్సిపల్ ఏరియా, రైల్వే ట్రాక్ ఉత్తరం వైపు, కరణంగారి వీధి, తూర్పు వైపు వరవకట్ లొకాలిటీ, నరసారావుపేట మున్సిపల్ పాత వార్డు-3, కొత్త వార్డు నం.10, పాత సర్వే నం. డోర్ నం.351/జి ఎ-2, కవరైన విస్తీర్ణం ఎక.12.84సెంట్లు, టి.ఎస్.నం.1530, బ్లాక్ నం.1/20, అసెస్మెంట్ నం. 3889, కవరైన విస్తీర్ణం 82.72చ.గ.ల ఆర్‌సిసి దాబా ఇల్లు. **సరిహద్దులు: తూర్పు:** షేక్ గోలి సైదా యొక్క దాబా ఇల్లు 42 3/4అ.లు, **దక్షిణం:** మున్సిపల్ బజార్, 17.5అ.లు, **పడమర:** షేక్ సైదా టాట్‌చ్డ్ ఇంటి ఈవ్స్ స్పేస్, 42 3/4అ.లు, **ఉత్తరం:** షేక్ చాంధ్ బికు చెందిన టాట్‌చ్డ్ ఇల్లు, సదరు నంబరులో 17.5అ.లు, పల్నాడు, ఆం.ప్ర (522601) వద్ద దానిపై ఉన్న అన్ని ప్రస్తుత నిర్మాణాలతో 700చ.అ.ల నిర్మిత ఆర్‌సిసి దాబా ఇంటి 15 యార్డు వెనుక 82.72చ.గ.లు లేదా 69.48చ.మీ.లులో కవరైనది.		
5.	1. శ్రీ వేముల చిన్నవెంకటేశ్వర్లు ("రుణగ్రహీత"), 2. శ్రీమతి వేముల కుచ్చలదేవి ("సహ-రుణగ్రహీత"), ఎల్ఎఎన్: హెచ్ఎం/0219/హెచ్/16/100207	10-07-2024 and రూ.18,05,876.64/-	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి-484 మరియు పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో మగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)
	ఆస్తి వివరణ: ఐటెం నం.1: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, గతంలో పొత్తూరు గ్రామపంచాయతి ఏరియా, ఇప్పుడు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధుల్లో, పొత్తూరు గ్రామ కంఠం, డోర్ నం.273, కవరైన విస్తీర్ణం ఎక.23.30సెంట్లు, కుగాను 65చ.గ.ల విస్తీర్ణంతో ఆర్‌సిసి దాబా ఇల్లు. **సరిహద్దులు: తూర్పు:** గోనం కోటేశ్వర రావు ఆస్తి; **దక్షిణం:** సర్కార్ బాజారు, **పడమర:** చిన్మత లక్ష్మయ్య ఆస్తి, **ఉత్తరం:** దివి రంగాచార్యులు ఆస్తి, ఈ సరిహద్దుల్లో దానిపై అన్ని ప్రస్తుత నిర్మాణాలతో 65చ.గ.లు లేదా 54.60చ.మీ.ల విస్తీర్ణంతో ఆర్‌సిసి దాబా ఇల్లు. **ఐటెం నం.2:** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, గతంలో పొత్తూరు గ్రామపంచాయతి ఏరియా, ఇప్పుడు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధుల్లో, పొత్తూరు గ్రామ కంఠం, డోర్ నం.273, కవరైన విస్తీర్ణం ఎక.22.25సెంట్లు, కుగాను 83 1/3చ.గ.ల విస్తీర్ణంతో ఆర్‌సిసి దాబా ఇల్లు. **సరిహద్దులు: తూర్పు:** వలి బేగ్ సైటు 38అ.లు; **దక్షిణం:** బాజారు, 21అ.లు, **పడమర:** గోగిశెట్టి నాగ భూషనం ఇల్లు 37అ.లు, **ఉత్తరం:** దివి కమలమ్మ సైటు, 19అ.లు, ఈ సరిహద్దుల్లో దానిపై అన్ని ప్రస్తుత నిర్మాణాలతో 65చ.గ.లు + 83.1/3చ.గ.లు= 148.1/3 విస్తీర్ణంతో ఆర్‌సిసి దాబా ఇల్లు.		
6.	1. శ్రీ షేక్ రియాజ్ ("రుణగ్రహీత"), 2. శ్రీమతి షేక్ షాహిదా ("సహ-రుణగ్రహీత") ఎల్ఎఎన్: హెచ్ఎం/0219/హెచ్/16/100240	10-07-2024 and రూ.11,02,927.51/-	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి-484 మరియు పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో మగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)
	ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్-డిస్ట్రిక్ట్, నంబూరు గ్రామపంచాయతి ఏరియా, నంబూరు గ్రామం, డోర్ నం.395, ఎక.0.75సెంట్ల విస్తీర్ణంలో కవరైన మరియు దానిని ఇంటి ప్లాట్లుగా విభజించి మరియు అట్టి వాటిలో ఒక ప్లాటు విస్తీర్ణం 170చ.గ.లు పడమర వైపు సైటునకుగాను 50చ.గ.లు విస్తీర్ణంలో కవరైన ఆర్‌సిసి దాబా ఇల్లు. సరిహద్దులు: **తూర్పు:** షేక్ నాగుల్ మీరాకు చెందిన ఆస్తి, **దక్షిణం:** షేక్ రజాక్ ఆస్తి, **పడమర:** తమ్మ బ్రహ్మా రెడ్డి సైటు, **ఉత్తరం:** ఉమ్మడి బాజారు, ఈ పై సరిహద్దుల్లో దానిపై ప్రస్తుత నిర్మాణాలన్నింటితో 50చ.గ.లు లేదా 41.80చ.మీ.ల విస్తీర్ణంలో ఆర్‌సిసి దాబా ఇల్లు.		
7.	1. శ్రీ నాగేశ్వర రావు తురక ("రుణగ్రహీత"), 2. శ్రీమతి తురక నాగరంట్ ("సహ-రుణగ్రహీత"), 3. తురక శివయ్య ("సహ-రుణగ్రహీత"), ఎల్ఎఎన్: హెచ్ఎం/0219/హెచ్/17/100119	10-07-2024 and రూ.16,04,873.62/-	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి-484 మరియు పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో మగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)
	ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్-డిస్ట్రిక్ట్, గోరంట్ల గ్రామపంచాయతి ఏరియా, గోరంట్ల గ్రామం, డోర్ నం.469/3-సి, ఎక.2.50సెంట్ల విస్తీర్ణంలకుగాను కవరైన, అసెస్మెంట్ నం.797, 859, డోర్ నం.6-28/1, విస్తీర్ణం 108.4చ.గ.ల్లో కవరైన ఆర్‌సిసి దాబా ఇల్లు. **సరిహద్దులు: తూర్పు:** పంచాయత్ రోడ్, 16అ.లు, **పడమర:** తురక నాగేశ్వర రావు ఆస్తి, 61అ.లు, **ఉత్తరం:** తురక కృష్ణా రావు ఆస్తి, 16అ.లు, **దక్షిణం:** వెండీ యొక్క మిగతా ఆస్తి, 61అ.లు, ఈ పై సరిహద్దుల్లో దానిపై నిర్మించబడిన నిర్మాణాలన్నింటితో 108.4చ.గ.లు లేదా 90.63చ.మీ.ల ఆర్‌సిసి దాబా ఇల్లు.		

ఒకవేళ పై చెప్పినట్లుగా ఇఎఆర్‌సికు సదరు రుణగ్రహీతలు చెల్లించుటలో విఫలం చెందిన, అన్ని ఖర్చులుగా, సదరు రుణగ్రహీతల పూర్తి బాధ్యత పైననే, వర్తించు రూల్స్ మరియు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద పై సెక్యూర్డ్ అసెట్స్ పై ఇఎఆర్‌సి చర్యలు తీసుకొనేందుకు ముందుకు సాగుతుంది. రుణగ్రహీతలు ఇఎఆర్‌సి యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనులేనిదే, అమ్మకం, లీజు లేదా ఇతర విధానాలలో పై చెప్పిన ఆస్తులను బదిలీచేయుట నుండి చట్టం క్రింద నిషేదింపబడినారు. చట్టం లేదా రూల్స్ యొక్క నియమాలను ఉల్లంఘించిన మరియు వివాదాలు కలిగించిన ఎవరైనా వ్యక్తి, జైలు శిక్షకు మరియు/లేదా జరిమానాకు బాధ్యులగుదురు.

తేది: 16.08.2024
ప్రదేశం: ముంబయి

సం/- అధీకృత అధికారి,
ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున

Edelweiss
Asset Reconstruction

సంపాదకీయం

అవే విధానాలు!

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం చేసిన ప్రసంగాలు ఒకే తరహాలో సాగాయి. ఇద్దరు తమకు అలవాటైన ఆత్మస్తుతి, పరనింద ధోరణిని కొనసాగించారు. ప్రజల మధ్య అంతరాలు పెంచి, సామాన్యులకు పెను భారంగా మారిన నయా ఉదారవాద ఆర్థిక విధానాలను ఇద్దరూ ఘనంగా ప్రశంసించారు. భవిష్యత్‌లోనూ అవే విధానాలను కొనసాగిస్తామని త్రివర్ణ పతాకం సాక్షిగా ప్రకటించారు. ప్రధాన మంత్రి 2047 నాటికి వికసిత భారత్‌ను సాధిస్తామని అంటే, చంద్రబాబునాయుడు వికసిత్ ఆంధ్రా సాధన లక్ష్యంగా చెప్పుకున్నారు. సామాన్య ప్రజానీకపు అభివృద్ధి తమ లక్ష్యమని మాటల్లో చెబుతూనే, ఆచరణలో కార్పొరేట్ల ఖజానాలను మరింతగా నింపే వంచనా విన్యాసాలకే పట్టం కట్టడానికి సిద్ధపడటం ఆందోళనకరం. నిజానికి ఇటీవల జరిగిన ఎన్నికల్లో పెనుభారంగా మారిన ఈ విధానాలను దేశ ప్రజలు నిర్ద్వందంగా తిరస్కరించారు. పది సంవత్సరాలపాటు కేంద్రంలో తిరుగులేని అధికారాన్ని చలాయించిన బిజెపి, నరేంద్రమోడీలను సాధారణ మెజార్టీ కోసం ఇతర పార్టీల మీద ఆధారపడేలా వెలువడిన ప్రజాతీర్పు సారాంశం ఇదే! అధిక ధరలు, నిరుద్యోగం, జీవన ప్రమాణాల వంటి ఆర్థిక అంశాలు ఎన్నికలను ప్రభావితం చేసిన తీరును చూడటానికి నిరాకరిస్తున్న ప్రధాని తన ప్రసంగంలో ప్రజలు సంస్కరణలను కోరుకుంటున్నారని చెప్పడం దారుణం. సంక్షేమాన్ని ఒకవైపు జపిస్తూనే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అవే కార్పొరేట్ అనుకూల విధానాలను మన రాష్ట్రంలో అమలు చేసి ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంది. పైగా, సంస్కరణలకు ట్రేడ్‌మార్క్‌గా గుర్తింపు పొందిన చంద్రబాబును సైతం 2014 ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారు. అప్పటి తిరస్కరణకు కారణమైన విధానాలనే ఇప్పుడు ప్రజలు ఆమోదించారని భావిస్తే అంతకన్నా పొరపాటు మరొకటి ఉండదు.

వరుసగా 11వ సారి ఎర్రకోట మీద నుండి ప్రధానిగా జెండా ఎగురవేసిన మోడీ దాదాపుగా 98 నిమిషాలు మాట్లాడి సుదీర్ఘ సమయం ప్రసంగించిన ప్రధానిగా కూడా రికార్డు సృష్టించారు. ఈ రికార్డుల సంగతి ఎలా ఉన్నప్పటికీ, ఆ ప్రసంగంలో అసత్యాలు, అర్ధసత్యాల పాలే ఎక్కువ! దేశంలో ఆకలి కేకలు పెరుగుతున్నాయని, పౌష్టికాహార లోపం మహిళలతో పాటు, భావి భారత పౌరులను వెంటాడుతోందని ఐక్యరాజ్యసమితితో సహా అనేక అంతర్జాతీయ సంస్థలు చేస్తున్న ఘోషను ఏమాత్రం పట్టించుకోని ప్రధాని ప్రపంచానికి అన్నం పెట్టడం గురించి మాట్లాడటాన్ని ఏమనాలి? దళితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలంటూ చేసిన ఉద్బోధ ఇప్పటికీ రగులుతున్న మణిపూర్ మంటలను ఏమాత్రం చల్లార్చగలదు? యువత కోసం నూతన అవకాశాలు తీసుకొచ్చామని, ఉపాధి అవకాశాలను భారీగా పెంచామని చెప్పడం దేశ వ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది నిరుద్యోగులను హేళన చేయడం కాదా? ఈ క్షేత్రస్థాయి సమస్యలు పరిష్కరించకుండానే 'నేషన్ ఫస్ట్' 'వోకల్ ఫర్ లోకల్' వంటి నినాదాలు ఎవరిని ఉద్ధరించడానికి? మోడీ పాలనలో రాజ్యాంగబద్ధమైన అన్ని వ్యవస్థలు ధ్వంసమైన తీరు గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తాజాగా న్యాయవ్యవస్థతో పాటు పాలనారంగంలోనూ సంస్కరణలు తీసుకువస్తామని ఆయన చెప్పారు.

2047 నాటికి వికసిత ఆంధ్రాను సాధించడం లక్ష్యంగా ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు సంస్కరణల బాటనే ఆ గమ్యం చేరడానికి ఎంచుకున్నారు. విద్యుత్ సంస్కరణలను తన ఘనతగా ఇప్పటికే అనేకమార్లు చెప్పుకున్న ఆయన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలోనూ అదే విషయాన్ని ప్రస్తావించారు. హైదరాబాద్ అభివృద్ధికి తాను తీసుకువచ్చిన సంస్కరణలే కారణమని చెప్పుకొచ్చారు. పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్ (పిపిపి) స్థానంలో నూతనంగా తీసుకువస్తున్న పీపుల్స్, పబ్లిక్, ప్రైవేటు పార్టనర్ షిప్ (4పిలు)లో ప్రభుత్వం (పబ్లిక్) నుండి ప్రజలు (పబ్లిక్)ను వేరు చేయడం ఏ పరిణామాలకు దారి తీస్తుందో భవిష్యత్తులో చూడాలి! మొత్తంమీద వీరిద్దరి ప్రసంగాలు రానున్న రోజుల్లో ప్రజలు, ప్రజాతంత్రవాదులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తున్నాయి.

మహనీయుల మాట

కుటుంబానికి మూలస్తంభం స్త్రీ. మహిళల స్థితి బాగుపడితే గాని దేశం బాగుపడదు.

- కందుకూరి వీరేశలింగం

విశ్లేషణ

తుంగభద్ర నీటి వ్యథ

తుంగభద్ర జలాశయం 19వ గేటు ఆగస్టు 10వ తేదీ అర్ధరాత్రి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయింది. సుమారు 60 టిఎంసీల నీరు వృధాగా సముద్రంలోకి వదిలేయాల్సి వస్తుందని అధికారులు ప్రకటించడంతో...ఈ డ్యాంపై ఆధారపడిన కరువు పీడిత ప్రాంతాల రైతుల గుండెలు అవిసిపోతున్నాయి. ఈ ఖరీఫ్‌కు అవసరమైన వర్షాలు జులై నెలలో రాకపోవడంతో రాయలసీమ జిల్లాల్లో పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయిందని అధికార లెక్కలు చెబుతున్న స్థితిలో. కర్ణాటక ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాల వల్ల తుంగభద్రకు వరద పోటెత్తడంతో ఎగువ, దిగువ కాలువల కింద వున్న రైతుల్లో చిగురించిన ఆశలు అడియాసలు అవుతున్నాయి. తెగిన గేటు చూసేందుకు కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాల పాలక పార్టీల నాయకుల పర్యటనల హోరు ఉధృతంగా సాగుతున్నది. ఈ ఆపత్కాలాన్ని కూడా తమ రాజకీయాలకు ఉపయోగించుకుని రెండు రాష్ట్రాల మధ్య తగువు పెట్టడానికి బిజెపి ప్రయత్నిస్తున్నది. కొట్టం కాలి ఒకడు ఏడుస్తుంటే, మరొకడు చుట్ట అంటించుకోవడానికి నిప్పడిగినట్లు వుంది పరిస్థితి. మొన్నటి వరకు తమ ఏలుబడిలోనే కర్ణాటక వుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఇప్పుడు తాము భాగస్వాములమని, తుంగభద్ర డ్యాం కేంద్ర జలవనరుల శాఖ కింద వుంటుందనే విషయాన్ని మరచి మాట్లాడుతున్నారు. వృధా అవుతున్న నీటిని అరికట్టడానికి స్టాప్ లాగ్‌ను అమర్చేందుకు నిపుణులు చేస్తున్న తక్షణ ప్రయత్నాలు త్వరగా ఫలవంతం కావాలని ఆశిద్దాం. శాశ్వతంగా చేపట్టాల్సిన చర్యల కోసం ప్రభుత్వాలను డిమాండ్ చేద్దాం.

దప్పిక అయినప్పుడు బావి తవ్వితే ఎలా?

ఎంతటి నిపుణతతో, సమర్ధతతో నిర్మించిన ప్రాజెక్టు అయినా నిర్వహణ సక్రమంగా లేకపోతే కన్నీటి వ్యధగానే మిగులుతుంది. ప్రకృతిలోని సమస్త భౌతిక వస్తువులు మార్పు చెందడం సహజం. తుంగభద్ర జలాశయపు గేటు విరిగిపోవడం అసహజమేమీ కాదు. అయితే ప్రతి సంవత్సరం వర్షాలకు ముందుగానే జలాశయపు గేట్లు, లాకుల లాంటి వాటన్నింటి పనితీరును సక్రమంగా పరీక్షించాలి. గేటు కొట్టుకు పోయే పరిస్థితి వచ్చిందంటే పర్యవేక్షణ సరిగా లేదని అర్థం. కనీసం గ్రీజు కూడా సకాలంలో పూయకపోవడంతో షెట్టర్లు మొరాయించిన పరిస్థితిని చూస్తున్నాము. కాలువల్లో పెరిగిపోయిన కంప చెట్లు, తెగిపోయిన కల్వర్టులు, ప్రతి సంవత్సరం పడుతున్న గండ్లు పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనాలు. దప్పిక వేసినప్పుడు బావులు తవ్వడం మన ప్రభుత్వాలకు అలవాటయ్యింది. ఈ ప్రాజెక్టుల నిర్వహణకు అవసరమైన నిధులు ఇవ్వడంలో, సిబ్బందిని నియమించడంలో విఫలమైన ప్రభుత్వాలు, వీటి నిర్వహణను గాలికి వదిలి ప్రభుత్వాధినేతల ప్రాపకం కోసం వెంపర్లాడే ఉన్నతాధికారులు ఈ పరిస్థితికి బాధ్యులు. గతంలో పులిచింతల, గుండ్లకమ్మ గేట్లు విరిగిపడడం, రెండు సంవత్సరాలకు ముందు అన్నమయ్య ప్రాజెక్టు, బి.టి (భైరవాని తిప్ప) ప్రాజెక్టు గేటు లీకేజి ద్వారా నీరు వృధా కావడం, ఇప్పుడు ఏకంగా గేటే ప్రవాహంలో కొట్టుకుపోవడం చూస్తున్నాము. ప్రభుత్వ నేతలు, సాగునీటి ఉన్నతాధికారులు వీటి నుంచి గుణపాఠాలు నేర్చుకోవడంలేదు. ఇలాంటి సంఘటనలు జరిగిన వెంటనే అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీల నేతలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం అలవాటుగా మారింది. వీటి బాధ్యతారాహిత్యం ఫలితంగా రైతాంగానికి జరిగిన ఘోరమైన అన్యాయాన్ని కప్పిపుచ్చుకుంటున్నారు. అనంతపురం జిల్లాలో గత సంవత్సరం ఖరీఫ్‌లో మొత్తం 31 మండలాల్లో 28 మండలాలు, రబీలో 18 మండలాలను కరువు మండలాలుగా గత ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఖరీఫ్‌లో 4.5 లక్షల హెక్టార్లు సాగు కావలసి వుండగా జులై చివరి నాటికి కేవలం 80 వేల హెక్టార్లలో మాత్రమే సాగు అయ్యిందంటే పరిస్థితి ఎంత దయనీయంగా వుందో అర్థమవుతుంది. రాయలసీమ వ్యాప్తంగా తరతమ తేడాలతో ఇదే పరిస్థితి వుంది. డ్రిప్ ద్వారా చుక్క చుక్క నీటితో పంటలు సాగు చేస్తున్న సీమ రైతుల కళ్ళ ముందు పదుల టియంసీల నీరు వృధాగా పోతుంటే వారు అనుభవించే మానసిక వ్యధను పాలకులు గుర్తించడంలేదు. ఎన్నికలకు ముందు ప్రతి ఎకరాకు నీళ్ళు ఇస్తామని, రాయలసీమను సశ్యశ్యామలం చేస్తామని పాలక, ప్రతిపక్షాలు పోటీలు పడి వాగ్దానాలు చేస్తున్నాయి. వున్న ప్రాజెక్టులను కూడా సక్రమంగా పర్యవేక్షించడం, నిర్వహించడం చేతకాని పాలకులు ప్రతి ఎకరాకు ఎలా, ఎక్కడి నుండి నీళ్ళు ఇస్తారని ప్రజలు నిలదీస్తారనే భయం, సిగ్గు లేకుండా అబద్ధాలు చెబుతూనే వున్నారు.

తుంగభద్ర డ్యాం చరిత్ర

తుంగభద్ర నది కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రవహిస్తుంది. తుంగ-భద్ర నదులు కర్ణాటకలోని పశ్చిమ కనుమల్లో ప్రారంభమై షిమోగా 'కూడాలి' వద్ద కలిసి అక్కడి నుండి తుంగభద్రగా మారుతుంది. అక్కడి నుండి 531 కిలోమీటర్లు ప్రవహించి మన రాష్ట్రంలోని కర్నూలు జిల్లాలో సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. రాయలసీమ, పల్నాడు ప్రాంతాలలో 1867-1905 మధ్య తీవ్ర కరువులు వచ్చి లక్షల మంది చనిపోయారు. కరువుల నుండి ప్రజలను కాపాడలేకపోతే తమ పాలనకే ముప్పు వస్తుందని గ్రహించిన బ్రిటీష్ వలస పాలకులు ఈ ప్రాంతంలో ప్రాజెక్టుల నిర్మాణానికి అనేక ప్రయత్నాలు చేశారు. విజయనగర రాజుల కాలంనాడే తుంగభద్ర నదిపై నిర్మించిన 17 ఆనకట్టలను పరిశీలించిన బ్రిటీష్ చీఫ్ ఇంజనీర్ కల్నల్ స్మార్ట్ తుంగభద్ర డ్యాం నిర్మాణంపై 1902లో భారత ప్రభుత్వపు మొదటి నీటిపారుదల శాఖ కమిషన్‌కు రిపోర్టు పంపారు. ఆ తర్వాత 1906లో లార్డ్ మెకంజీ సమగ్ర నివేదికను పంపారు. అనేక మార్పులు, చేర్పుల తర్వాత 1930లో మద్రాసు-హైదరాబాద్ (నిజాం ప్రభుత్వం) ప్రభుత్వాలు జాయింట్ ప్రాజెక్టుగా తుంగభద్ర జలాశయ నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించాయి. 1944 జూన్‌లో ఆ రెండు ప్రభుత్వాలు చేసుకున్న ఒప్పందం ప్రకారం మల్లాపురం (ప్రస్తుతం డ్యాం వున్న స్థలం) వద్ద ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. 1945లో ప్రారంభించిన పనులు 1948లో హైదరాబాద్‌లో నైజాం ప్రభుత్వం పతనమైన తర్వాత, ప్రముఖ ఇంజనీర్ ఎం.విశ్వేశ్వరయ్య బోర్డు ఆఫ్ చీఫ్ ఇంజనీర్‌గా ఎన్నిక కావడంతో వేగవంత మయ్యాయి. 1958 జూన్ నాటికి ప్రాజెక్టు పూర్తయింది. ఈ జలాశయంలో 131.30 టియంసీల నీరు నిల్వ వుండేటట్లు నిర్మించారు. ఈ ప్రాజెక్టు నుండి సుమారు 230 టియంసీల నీరు ప్రవహిస్తుంది. 1953 జులై 1న కుడి, ఎడమ కాలువలకు మొదటిసారిగా నీరు వదిలారు.

> కేంద్రం1953 అక్టోబర్ 1న కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలతో జాయింట్‌గా తుంగభద్ర బోర్డును ఏర్పాటు చేసింది. పేరుకు ఉమ్మడి బోర్డుగా వున్నప్పటికి మన రాష్ట్రానికి వున్న అధికారాలు చాలా పరిమితం. హెచ్.ఎల్.సి సమాంతర కాలువ నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన కర్ణాటక ప్రభుత్వంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చర్చలు జరపాలి. ఈ దిశగా పాలకుల మీద ఒత్తిడి తెచ్చేందుకు రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంత ప్రజలు ఉద్యమించాలి.

కేంద్రం1953 అక్టోబర్ 1న కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలతో జాయింట్‌గా తుంగభద్ర బోర్డును ఏర్పాటు చేసింది. పేరుకు ఉమ్మడి బోర్డుగా వున్నప్పటికి మన రాష్ట్రానికి వున్న అధికారాలు చాలా పరిమితం. హెచ్.ఎల్.సి సమాంతర కాలువ నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన కర్ణాటక ప్రభుత్వంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చర్చలు జరపాలి. ఈ దిశగా పాలకుల మీద ఒత్తిడి తెచ్చేందుకు రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంత ప్రజలు ఉద్యమించాలి.

బిజెపి కపటత్వం

అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలకు జీవనాడి తుంగభద్ర ప్రాజెక్టు. డ్యాం నుండి ఎగువ (హెచ్.ఎల్.సి) కాలువ కర్ణాటకలో 105.437 కి.మీ ప్రవహించి, 4200 క్యూసెక్కుల సామర్ధ్యంతో అనంతపురం జిల్లాలోకి ప్రవేశిస్తుంది. ఈ జిల్లాలో 84.243 కి.మీ ప్రవహించి మిడ్ పెన్నార్ ప్రాజెక్టులోకి చేరుతుంది. ఈ కాలువ ద్వారా కర్ణాటక 17.50 టియంసీలు, ఆంధ్రప్రదేశ్ 32.5 టియంసీలు వినియోగించుకోవాలి. దిగువ (ఎల్ఎల్‌సి) కాలువ కర్ణాటకలో 25.58 కి.మీ ప్రవహించి కర్నూలు జిల్లాలోకి ప్రవేశిస్తుంది. ఈ కాలువ ద్వారా కర్ణాటక 22.5, ఆంధ్ర 29.50 టియంసీల నీరు వినియోగించుకోవాలి. 131 టియంసీల సామర్ధ్యంతో నిర్మించిన తుంగభద్ర డ్యాం పూడిక వల్ల నేడు వంద టియంసీలకు మించి నిలువ పెట్టే పరిస్థితి లేదు. దీనికితోడు ఈ రెండు కాల్వలకు ఎగువ ప్రాంతంలో కర్ణాటక వుండడంతో కిందకు నీరు రాకుండా అనేక ఆటంకాలు కలుగుతున్నాయి. కర్ణాటకలో మరోసారి బిజెపి అధికారంలోకి రావడం కోసం భద్ర నదిపై 'భద్ర ఆనకట్ట'ను నిర్మించాలని అప్పటి కర్ణాటక ప్రభుత్వం తీర్మానించడం, వెనువెంటనే జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం గుర్తించి 2022 కేంద్ర బడ్జెట్‌లో రూ.5,500 కోట్లను కేటాయించడం ఆగమేఘాల మీద జరిగిపోయాయి. తుంగభద్ర ప్రాజెక్టుకు ప్రధాన నీటి ఆధారం భద్రా నదే. ఈ ప్రాజెక్టు వల్ల తుంగభద్ర ప్రాజెక్టులోకి నీరు పూర్తిగా తగ్గిపోతుంది. దీనివల్ల నిత్య కరువు పీడిత ప్రాంతంగా వున్న రాయలసీమ ప్రాంతం ముఖ్యంగా అనంతపురం జిల్లా తీవ్రంగా నష్టపోతుంది. ఈ జిల్లాకు వుండే ఒకే ఒక నికర సాగు నీటి వనరు హెచ్.ఎల్.సి మాత్రమే. దీనికింద 1,45,236 ఎకరాల ఆయకట్టు వుంది. డ్యాం చరిత్రలో ఏనాడు పూర్తి ఆయకట్టు సాగు కాలేదు. ఇప్పుడు తుంగభద్ర గేటు కొట్టుకుపోవడానికి కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం కారణమని, ఆ ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గట్టిగా వ్యవహరించాలని రెండు రాష్ట్రాల మధ్య తగాదాలు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నది. కొంపకు నిప్పు పెట్టి నీళ్ళతో ఆర్పమని సలహా చెప్పినట్లు వుంది బిజెపి తీరు.

131 టియంసీల సామర్ధ్యంతో నిర్మించిన తుంగభద్ర ప్రాజెక్టు వాలుగా వుండడంతో వరద నీటి ప్రవాహం వల్ల పూడిక పెరిగి ప్రతి సంవత్సరం 1/2 టియంసి తగ్గిపోతూ వస్తుంది. దీనివల్ల బచావత్, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునళ్లు ఇచ్చిన తీర్పుల కేటాయింపులకు, వాస్తవ నీటి వినియోగానికి చాలా వ్యత్యాసం వుంది. ఈ ప్రాంత రైతులు, మేధావుల ఒత్తిడితో గతంలో ఎన్.టి.రామారావు, ఆ తర్వాత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి నీటి సామర్థ్యం పెంచడానికి, హెచ్.ఎల్.సి కి సమాంతర కాలువ నిర్మించడానికి కొన్ని ప్రయత్నాలు చేశారు. అయితే ఆ తర్వాతి కాలంలో అవేవీ కార్యరూపం దాల్చలేదు. హెచ్.ఎల్.సి ఆధునీకరణ పనులు చేపట్టి 15 సంవత్సరాలు కావస్తున్నా ఈ నాటికీ పూర్తి చేయకుండా పాలకులు చెలగాటమాడడం ఈ ప్రాంత ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది.

కేంద్రం1953 అక్టోబర్ 1న కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలతో జాయింట్‌గా తుంగభద్ర బోర్డును ఏర్పాటు చేసింది. పేరుకు ఉమ్మడి బోర్డుగా వున్నప్పటికి మన రాష్ట్రానికి వున్న అధికారాలు చాలా పరిమితం. హెచ్.ఎల్.సి సమాంతర కాలువ నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన కర్ణాటక ప్రభుత్వంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చర్చలు జరపాలి. ఈ దిశగా పాలకుల మీద ఒత్తిడి తెచ్చేందుకు రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంత ప్రజలు ఉద్యమించాలి.

యస్.యం. బాషా,
నీటి రంగ నిపుణులు

వి. రాంభూపాల్,
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

వ్యాఖ్య

వెనిజులాలో మితవాదుల కుట్ర

గత నెలలో జరిగిన వెనిజులా ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ఐక్యరాజ్యసమితి ఎన్నికల నిపుణుల పేరుతో ఇచ్చిన నివేదికను మదురో సర్కార్ తిరస్కరించింది. అమెరికా కనుసన్నలలో తమ ప్రజాస్వామిక వ్యవస్థను దెబ్బ తీసేందుకు చేసిన కుట్రగా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొన్నది. తమ ఎన్నికల కమిషన్‌తో కుదుర్చుకున్న ఒప్పంద నిబంధనలను ఉల్లంఘించినట్లు విమర్శించింది. ఐరాస బృందం పర్యటన సమయంలో నివేదిక ఎలా తయారు చేయాలి, దానిలో ఏం రాయాలో కూడా అమెరికా అధికారులతో నిరంతరం సంప్రదించినట్లు స్పష్టం చేసింది. మదురో మీద పోటీ చేసి గెలిచినట్లు ప్రకటించుకున్న ఎడ్మండ్ గొంజాలెజ్ ను దేశ అధ్యక్షుడిగా గుర్తించినట్లు అమెరికా ప్రకటించిన సంగతి తెలిసిందే. దానికి అనుగుణంగానే గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు ఉన్నాయి. అమెరికా కనుసన్నలలో నడిచే దేశాలు అది పాడిన పాటనే పాడుతున్నాయి. పాడిందే పాడరా అన్నట్లుగా వెనిజులాలో మానవ హక్కులు లేవన్నది వాటిలో ఒకటి. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులందరూ ఎన్నికల కమిషన్ ముందు హాజరై తమ ప్రకటనలను నమోదు చేయటంతో పాటు తమ దగ్గర ఉన్న రికార్డులను సమర్పించారు. కేవలం ఒక్క గొంజాలెజ్ మాత్రమే సుప్రీం కోర్టు ఆదేశాలను ఖాతరు చేయకుండా తన ఆరోపణలను రుజువు చేసేందుకు అవసరమైన సాక్ష్యాలను సమర్పించటంలో విఫలమయ్యాడు.

మంగళవారం నాడు ప్రారంభమైన వెనిజులా పార్లమెంటు సమావేశాల్లో ఫాసిస్టు వ్యతిరేక జాతీయ కమిషన్ ఏర్పాటుతో పాటు సైబర్ ఫాసిజం గురించి కూడా చర్చించనుంది. సామాజిక సంస్థల నెట్‌వర్క్ పేరుతో ఉన్న వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక కుట్రలు పన్నుతున్నారు. వీటి నియంత్రణ గురించి కూడా పార్లమెంటు చట్టాలను రూపొందించేందుకు తలపెట్టింది. ఈ నెలాఖరులో ప్రభుత్వ కూల్చివేత కుట్రలో భాగంగా హింసాత్మక ఘటనలను సృష్టించేందుకు విదేశీ సంస్థలతో కలసి దేశంలోని మితవాద శక్తులు కుట్ర పన్నినట్లు ప్రభుత్వం ప్రకటించింది. దానిలో భాగంగా ఆ కుట్రలో భాగస్వాములైన వారిని పట్టుకునేందుకు దేశమంతటా గాలింపు చర్యలను చేపట్టింది. స్వచ్ఛంద సంస్థల ముసుగులో ఉన్నవారిని అదుపు చేసేందుకు కూడా పార్లమెంటులో చట్ట సవరణకు తలపెట్టారు. దేశంలో తలెత్తిన పరిస్థితి కారణంగా గతంలో పార్లమెంటు సమావేశాలకు ప్రకటించిన విరామాన్ని కూడా రద్దు చేసి అనేక చట్టాలను ఆమోదించేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. దేశ ఎన్నికల సంఘం అధికారికంగా మదురో విజయాన్ని ఖరారు చేస్తూ ప్రకటించగా ప్రతిపక్ష కూటమి తామే గెలిచినట్లు పోటీ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. దానికి అనుగుణంగానే ఐరాస నిపుణుల పేరుతో మదురోకు వ్యతిరేకంగా నివేదికను తయారు చేయించారు. ఎన్నికలకు ముందే సర్వేల పేరుతో ప్రతిపక్ష అభ్యర్థి ముందున్నట్లు ప్రచారం చేయటం తరువాత ఫలితాలు భిన్నంగా వచ్చినపుడు అక్రమాలు జరిగినట్లు యాగీ చేయటం తాజా ఎన్నికలతో పాటు 2018లో కూడా జరిగింది. లాటిన్ అమెరికా దేశాలను చూసినపుడు మొత్తంగా దాదాపు అన్ని దేశాలలో మీడియా సంస్థలు వామపక్షాలను వ్యతిరేకించే కార్పొరేట్, మితవాద శక్తుల అదుపులో ఉన్నాయి.

జనం ఎక్కడికక్కడ జాగరూకులై ప్రభుత్వ వ్యతిరేకులు పన్నుతున్న కుట్రలను ఎప్పటికప్పుడు తెలియచేయాలని మదురో కోరాడు. ప్రభుత్వ వ్యతిరేక కుట్రలకు ఒక సాధనంగా ఉన్న ఎక్స్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు, వాట్సాప్ సేవల నుంచి వైదొలగాలని దేశ పౌరులను కోరాడు. సైబర్ ఫాసిస్టు శక్తులు జులై 28 నుంచి కేంద్ర ఎన్నికల సంఘంతో పాటు 25 సంస్థల కార్యకలాపాలను దెబ్బ తీసే దాడులు జరిపాయని, అనేక సేవలకు అంతరాయం కలిగిందని ప్రభుత్వం ప్రకటించింది. అమెరికా విధించిన ఆర్థిక, రాజకీయ ఆంక్షల కారణంగా ఎగుమతి చేసేందుకు పెద్ద మొత్తంలో చమురు నిల్వలు ఉన్నప్పటికీ వెనిజులా వాటిని విక్రయించలేకపోతున్నది. దీంతో ఆర్థికంగా సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ కార్మికులను ఆదుకొనేందుకు సంక్షేమ చర్యలతో ముందుకు పోతున్నది. అన్ని విధాలుగా ప్రభుత్వం వైఫల్యం చెందిందనే అభిప్రాయాన్ని జనంలో కలిగించేందుకు అమెరికా చేస్తున్న కుట్రలను మదురో ఎప్పటికప్పుడు ఎదుర్కొంటున్నాడు. ఇప్పుడు కూడా అన్ని అవాంతరాలను ఎదుర్కొంటారని భావిస్తున్నారు.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

అభిప్రాయం

త్రిపురలో ఎన్నికల తీరిదీ!

దేశంలో ప్రజాస్వామ్యానికి ఎంత దుర్గతి పట్టిందో.. త్రిపురలో జరిగిన మూడెంచల స్థానిక సంస్థల ఎన్నికలు విదితం చేస్తున్నాయి. 2019 నాటి మూడంచెల స్థానిక సంస్థల ఎన్నికలకూ, ఐదేళ్ల తరువాత జరిగిన ప్రస్తుత ఎన్నికలు ఏమాత్రం తీసిపోలేదు. అప్పుడూ ఇప్పుడూ అవే దుర్మార్గాలూ, దౌర్జన్యాలూ, కిడ్నాప్‌లూ, హత్యలూ బిజెపి ఏలుబడిలో నిత్యకృత్య మయ్యాయి. పోటీలో గెలుపోటముల సంగతలా ఉంచుదాం. ప్రత్యర్థి పార్టీల వారిని నామినేషన్లనే వెయ్యనివ్వని ప్రజాస్వామ్య వ్యతిరేక దుష్ట సంస్కృతి త్రిపురలో 2019 ఎన్నికల నుంచి రాజ్యమేలుతోంది. ఈ ఆగస్టు 8న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు ఇప్పుడు వెల్లడవుతున్నాయి. త్రిపురలో 606 గ్రామ పంచాయతీలకు (మొదటి అంచెకు) సంబంధించి 6,370 సీట్లు ఉన్నాయి. నామినేషన్ల పరిశీలనానంతరం మూడో వంతు సీట్లలోనే ప్రత్యర్థి పార్టీలు పోటీ పడుతున్నాయని సుస్పష్టమైంది. అంటే నామినేషన్ల పరిశీలన పూర్తి అయ్యేటప్పటికి 6,370 స్థానాలకుగాను 4,349 స్థానాల్లో బిజెపి మినహా ఏ పార్టీ కూడా నామినేషన్ వేయలేకపోయింది. బిజెపి మూకలు బరితెగించి ప్రత్యర్థి పార్టీల అభ్యర్థుల నామినేషన్లను అడ్డుకున్నాయి. వెనక్కి తిరిగి వెళ్లని వారిని గాయపరిచారు. పొడిచి చంపారు. ఈ ఎన్నికల్లో జిల్లా పరిషత్ స్థానానికి అభ్యర్థిగా పోటీ చేసిన సిపిఎం నాయకుణ్ణి పోలీసుల ఎదుటే హత్య చేశారు.

పోలీసుల ఎదుట నామినేషన్లు వేయాల్సిన దుస్థితి నెలకొంది. దాడులు, దౌర్జనాలు, నరమేధం సాగిస్తున్న బిజెపిపై వామపక్షాలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయగా...నామినేషన్లను ఆ యా పంచాయతీల్లో కాకుండా పోలీసుల సమక్షంలో వేయాలని ప్రకటించింది. బిజెపి రాష్ట్ర ప్రభుత్వ కనుసన్నల్లో పనిచేస్తున్న పోలీసుల సమక్షంలో నామినేషన్లు దాఖలు ప్రక్రియ మరింత హాస్యాస్పదమైంది. వేలాది స్థానాల్లో నామినేషన్లు వేయడానికి వెళ్లిన వామపక్షాల వారిని అధికార పార్టీ మూకలు వెంటాడి దాడులు చేస్తుంటే పోలీసులు ఎక్కడా నిలువరించలేక పోయారు. పైగా నామినేషన్లు వేయడానికి వస్తున్న వారిని తరిమి కొట్టారు. అందువల్లనే నామినేషన్ల ఉపసంహరణ అనంతరం మూడింట రెండు వంతుల సీట్లు బిజెపి ఖాతాలోకి చేరిపోయాయి. ప్రతిపక్ష పార్టీలైన సిపిఎం, సిపిఐ తదితర వామపక్ష పార్టీల వారిని, కాంగ్రెస్ వారిని పోలీసుల ఎదుట నామినేషన్లు వెయ్యనివ్వని కారణంగానే బిజెపికి మూడింట రెండు వంతుల సీట్లు ఏకగ్రీవాలయ్యాయి. ఇక మిగిలిన 2,021 (మూడో వంతు) స్థానాలకే ఎన్నికలు జరిగాయి. ఈ అననుకూల పరిస్థితుల్లో సిపిఎం, తదితర వామపక్షాల వారు దాడులు భర్తిస్తూనే నెత్తురోడుతూనే వెళ్లి కొన్నిచోట్ల నామినేషన్లు వేయగలిగారు. ఆ ఎన్నికల ఫలితాలు మొన్న ప్రకటించారు. వాటిలో బిజెపికి 1,598, సిపిఎం కు 150, కాంగ్రెస్‌కు 146, తిప్ర మోతా పార్టీకి 102 స్థానాలు వచ్చాయి. ఏకగ్రీవాలతో కలిపి బిజెపికి 5,945 సీట్లు వచ్చాయి. రెండో అంచె అయిన 35 పంచాయతీ సమితులకు సంబంధించి 423 స్థానాలకు బిజెపి ఒక్క పార్టీయే అన్నింటికీ నామినేషన్లు వేసింది. ఇందులో సగం సీట్లలో ప్రతిపక్షాలను నామినేషన్లు వేయనివ్వలేదు. నామినేషన్ల ఉపసంహరణల అనంతరం 190 స్థానాలు బిజెపి ఖాతాలో పడిపోయాయి (ఏకగ్రీవాలయ్యాయి). మిగతా 233 స్థానాలకు ఎన్నికల జరిగాయి. ఈ ఎన్నికల్లో బిజెపికి 205, కాంగ్రెస్‌కు 8, సిపిఎం కు 7 స్థానాలు లభించాయి. ఏకగ్రీవాలతో కలిపి బిజెపికి 405 స్థానాలు వచ్చాయి. మూడో అంచె అయిన 8 జిల్లా పరిషత్తులకు సంబంధించిన 116 స్థానాల్లో 114 స్థానాలకే ఎన్నికలు జరిగాయి. రెండు స్థానాల్లో బిజెపి అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలిచారు. మిగతా 114 స్థానాల్లో నామినేషన్లు వేయకుండా బిజెపి చేసిన ప్రయత్నం విఫలం కావడానికి కారణం సిపిఎం అభ్యర్థి హత్యకు గురవ్వడమే. తమ మూకలు చేసిన ఈ హత్యతో బిజెపి వెనుకంజ వేసింది. దానివల్ల ఈ అంచె ఎన్నికలకు ప్రతిపక్షాలు పోటీ చేయడానికి పెద్దగా అడ్డంకులు ఏర్పడలేదు. అయినా ఎన్నికల ప్రచారాలు చేసుకోనివ్వ లేదు. వామపక్షాల కార్య కర్తలను పోలీసులు చెల్లాచెదురు చేశారు. ఎన్నికలను బూటకం చేశారు. ఎన్నికలు జరిగిన 114 స్థానాలకు గాను బిజెపికి 101, కాంగ్రెస్‌కు 2, సిపిఎం కు 1 వచ్చాయి. ఏకగ్రీవాలతో కలిపి బిజెపికి మొత్తం 113 స్థానాలు వచ్చాయి.

గత అసెంబ్లీ ఎన్నికల్లో అత్తెసరు మెజారిటీతో (రెండు సీట్ల ఆధిక్యంతో) విజయం సాధించిన బిజెపి..తన అడుగు జారిందని గుర్తించింది. దీంతో 2019 నాటి పంచాయతీ ఎన్నికల అక్రమాల ఆయుధాన్ని భుజాన వేసుకుంది. అప్పుడు మూడంచెల స్థానిక ఎన్నికల్లో 95 శాతం స్థానాలను బిజెపి ఏకగ్రీవం చేసుకుంది. మిగతా 5 శాతం ఇండిపెండెంట్లకు, చిన్నాచితకా పార్టీలకు వచ్చాయి. ఎన్నికల అక్రమాలకు నిరసనగా ప్రతిపక్షాలు ఎన్నికల బరి నుంచి తప్పుకున్నాయి. అధికార పార్టీ మూకలు, గూండాలకు వత్తాసుగా ప్రభుత్వ అధికార యంత్రాంగం, పోలీసులు కూడా ఉండటంతో అధికార పార్టీకి ఆయాచితంగా సీట్లు వచ్చి పడిపోతున్నాయి. ఇలాంటి వ్యవహారంలో ఆరితేరిన పార్టీ బిజెపి. దీన్ని మనం ప్రజాస్వామ్యమని ఎలా అనగలం?

- యు. రామకృష్ణ

ఆయనవన్నీ విద్వేష ప్రసంగాలే

- ముస్లింలకు వ్యతిరేకంగా 173 ప్రసంగాలు
- ఎండగట్టిన హ్యూమన్ రైట్స్ వాచ్

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల కోసం మార్చిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి ప్రధాని నరేంద్ర మోడీ 173 ప్రసంగాలు చేశారు. వీటిలో 110 ప్రసంగాలు ముస్లిం వ్యతిరేకతతో కూడినవేనని హ్యూమన్ రైట్స్ వాచ్ (హెచ్‌ఆర్‌డబ్ల్యు) బుధవారం తెలిపింది. రాజకీయ వ్యతిరేకతను అణచివేయడానికి, దుష్ప్రచారం ద్వారా మెజారిటీ హిందూ సమాజంలో భయాందోళనలు రేపడానికి ప్రధాని ముస్లిం వ్యతిరేక వ్యాఖ్యలు చేశారని స్పష్టం చేసింది.



అప్పుడు ఈ ఆందోళన ఏమైంది?

బంగ్లాదేశ్‌లోని హిందువులు, ఇతర మైనార్టీలకు రక్షణ, భద్రత చేకూరుతుందని భావిస్తున్నానని మోడీ జాతీయ ఆకాంక్షలు వ్యక్తం చేశారు. అయితే ఎన్నికల ప్రచారం సందర్భంగా దేశంలోని ముస్లింలు, ఇతర మైనార్టీలకు వ్యతిరేకంగా మోడీ తరచూ విద్వేష ప్రసంగాలు చేశారని హెచ్‌ఆర్‌డబ్ల్యు గుర్తు చేసింది. ఈ నెల ఐదవ తేదీన బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత హిందువులు సహా మైనార్టీలపై దాడులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారి భద్రతపై మోడీ మాట్లాడారు. కానీ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో మోడీ చేసిన విద్వేష ప్రసంగాలపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ఒక సందర్భంలో ఆయన ముస్లింలను చొరబాటుదారులు అని, అధిక సంతతి కలిగిన సమాజమని అవమానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ముస్లింలకు హిందువుల ఆస్తులను పంపిణీ చేస్తుందని కూడా ఆరోపించారు.

తీరు మారలేదు

మోడీ తన ఎన్నికల ప్రచారంలో ఎన్ని అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినా ఎన్నికల కమిషన్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందని హెచ్‌ఆర్‌డబ్ల్యు గుర్తు చేసింది. మతపరమైన ప్రసంగాలు చేయకుండా పార్టీ స్టార్ క్యాంపెయినర్లను నిలువరించాలని బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు లేఖ రాసిన ఈసీ, మోడీ పేరును మాత్రం ప్రస్తావించలేదని తెలిపింది. దీంతో ఆయన ప్రచారం ఆసాంతం విద్వేష ప్రసంగాలు, వ్యాఖ్యలతో సాగాయని చెప్పింది. మోడీ పాలనలో దళిత కులాలతో పాటు మైనారిటీలపై వివక్ష, దాడులు కొనసాగినప్పటికీ ప్రధానితో పాటు ఇతర బీజేపీ నేతలు రెచ్చగొట్టే ప్రసంగాలు మానలేదు. దీంతో ముస్లింలు, క్రైస్తవులు, ఇతర మైనారిటీలపై వేధింపులు మరింతగా పెరిగిపోయాయి.

మోడీ హయాంలో పెరిగిన దాడులు

బీజేపీ నేతలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని, పౌర-రాజకీయ హక్కులకు సంబంధించిన అంతర్జాతీయ సంప్రదాయాలను తుంగలో తొక్కారని హెచ్‌ఆర్‌డబ్ల్యు విమర్శించింది. సార్వత్రిక ఎన్నికల అనంతరం దేశంలోని రచయితలను లక్ష్యంగా చేసుకొని దాడులు జరిగాయి. దుకాణాల్లో యజమానులు తమ పేర్లను ప్రదర్శించాలంటూ కన్వర్ యాత్రకు ముందు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు జారీ చేసిన ఆదేశాలు అగ్నికి ఆజ్యం పోశాయి. గోవధ ఆరోపణల నేపథ్యంలో మధ్యప్రదేశ్‌లో ఎంపిక చేసుకున్న వ్యక్తుల ఆవాసాలు, దుకాణాలను కూడా కూల్చివేశారు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీలపై దాడులు పెచ్చుమీరిపోయాయని హెచ్‌ఆర్‌డబ్ల్యు తెలిపింది. మోడీ ప్రభుత్వం తన వివక్షాపూరిత విధానాలకు స్వస్తి చెప్పాలని, మైనారిటీలపై జరుగుతున్న దాడులపై చర్యలు చేపట్టాలని, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని హెచ్‌ఆర్‌డబ్ల్యు ఆసియా డైరెక్టర్ పియర్సన్ సూచించారు.

కోల్‌కతాలో నిరసనల హోరు

- ఆర్‌జి కార్ ఆసుపత్రిలో అగంతకుల విధ్వంసం
- దేశవ్యాప్తంగా పలు నగరాల్లో ప్రదర్శనలు

కోల్‌కతాలో బుధవారం అర్ధరాత్రి కొనసాగుతున్న ఆందోళనలు

న్యూఢిల్లీ : మహిళలకు, వైద్యులకు రక్షణ కల్పించాలని నినదిస్తూ దేశవ్యాప్తంగా అనేక నగరాలు, పట్టణాల్లో ఈ నెల 14న రాత్రి కొవ్వొత్తుల ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు సహా వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాయి. స్వాతంత్ర దినోత్సవం రోజున కూడా ఈ ఆందోళనలు అనేక చోట్ల చోటుచేసుకోవడం గమనార్హం. అయితే ఈ నెల 14న అర్ధరాత్రి (తెల్లవారితే గురువారం) కొల్‌కతాలోని ఆర్‌జి కార్ ఆసుపత్రిలో గుర్తు తెలియని దాదాపు 40 మంది దుండగులు లోపలికి చొరబడి విధ్వంసానికి పాల్పడ్డారు. ఈ విధ్వంస ఘటన పట్ల ఆ రాష్ట్ర గవర్నరు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన కేసులో 9 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల ఇదే ఆసుపత్రిలో విధుల్లో ఉన్న జూనియర్ డాక్టర్‌పై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన సంగతి తెలిసిందే. ఈ హత్యాచారంపై దేశవ్యాప్తంగా ప్రజానీకం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. మహిళ స్వేచ్ఛగా విధులు కూడా చేయలేని దుస్థితిలో ఉంటే ఇక స్వతంత్ర భారతావనికి అర్థమేంటని నిరసనకారులు ప్రశ్నిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర వ్యాప్తంగా డాక్టర్లు, వైద్య సిబ్బంది విధులను బహిష్కరించి, నిరసనలు, ఆందోళనలకు దిగారు. బుధవారం అర్ధరాత్రి కోల్‌కతాలో వందకు పైగా ప్రాంతాల్లో ప్రదర్శనలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో మహిళలు, పురుషులు కోల్‌కతా నగర వీధుల్లో బుధవారం అర్ధరాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. 'రీ క్లెయిమ్ ది నైట్' , 'మాకు న్యాయం కావాలి', రేపిస్ట్‌ను ఉరి తీయండి, మహిళలను రక్షించండి అన్న నినాదాలతో ఆ ప్రాంతాలన్నీ మార్మోగాయి. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టాలని, తక్షణమే నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. అనేక ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఈ వారంలో అన్ని వైద్య సేవలు నిలిచిపోయాయి. బాధితురాలికి న్యాయం చేయాలని కోరుతూ జూనియర్ డాక్టర్లు ధర్నాలు చేపట్టారు. మహిళల భద్రత కోసం చట్టాన్ని రూపొందించడంలో ఇబ్బంది ఏమిటని దేశవ్యాప్తంగా డాక్టర్లు ప్రశ్నిస్తున్నారని ఐఎంఎ జూనియర్ డాక్టర్స్ నెట్‌వర్క్‌కి చెందిన ధృవ్ చరణ్ వ్యాఖ్యానించారు. అన్ని డిమాండ్లు నెరవేరేవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. 'ఇదేమీ ఒక్క రాత్రికి సంబంధించిన విషయం కాదు. ప్రతి రాత్రి మహిళలకు స్వేచ్ఛ వుండాలి. అవసరమైతే బయటకు వెళ్లగలిగేలా వుండాలి. ఒకవేళ సాయంత్రం తమ కుమార్తె ఇంటికి రావడం ఆలస్యమైతే సురక్షితంగా వస్తుందా లేదా అనే ఆందోళన ఆడపిల్లల తల్లిదండ్రులకు భవిష్యత్తులో వుండకూడదని మరో డాక్టర్ షాలిని దత్తా వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రిని కూడా విచారించాలి

- బృందాకరత్ డిమాండ్



కొల్‌కతా మెడికో హత్యాచార దారుణ ఘటనపై పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్ విమర్శించారు. దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్నా.. ఈ అమానవీయ ఘటనపై ముఖ్యమంత్రి మమత బెనర్జీ సరైన రీతిలో స్పందించడం లేదని బృందా ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలుత ఆత్మహత్య అంటూ బాధిత కుటుంబ సభ్యులకు ఫోన్ చేసిన కళాశాల యాజమాన్యం, ఆ కళాశాల ప్రిన్సిపల్‌తో పాటు పొంతన లేని వ్యాఖ్యలు చేసిన కొల్‌కతా పోలీస్ కమిషనర్‌ను విచారించాలని, వీరితో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి మమత బెనర్జీని కూడా ఈ కేసులో విచారించాల్సిన అవసరముందని బృందాకరత్ తెలిపారు.

కేరళలో ఆగని వర్షాలు

- రెండు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్

తిరువనంతపురం : కేరళలో అనేక ప్రాంతాల్లో గురువారం కూడా భారీ వర్షాలు ముంచెత్తాయి. రెండు జిల్లాలు కొజికోడ్, వయనాడ్ జిల్లాలకు భారత వాతావరణ శాఖ (ఐఎండి) గురువారం ఆరెంజ్, గణిన 12 జిల్లాలకు ఎల్లో అలర్టు జారీ చేసింది. ఆగ్నేయ అరేబియా సముద్రం, దక్షిణ కేరళ తీరంలో నెలకొన్న తుపాను కారణంగా ఈ నెల 19 వరకు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి పేర్కొంది. అత్యంత భారీ వర్షాలకు (6 సెంటీమీటర్ల నుంచి 20 సెంటీమీటర్ల వర్షపాతం) ఆరెంజ్ అలెర్ట్, భారీ వర్షాలు (6 సెంటీమీటర్లు నుంచి 11 సెంటీమీటర్ల)కు ఎల్లో అలెర్టు జారీ చేస్తారు. అలాగే శుక్రవారానికి పతనంతిట్ట, ఇడుక్కి జిల్లాలకు కూడా ఐఎండి ఆరెంజ్ అలెర్టు జారీ చేసింది. కేరళతో పాటు లక్షద్వీప్, కర్ణాటక తీరప్రాంతంలో బలమైన గాలులు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న కారణంగా చేపల వేటకు వెళ్లవద్దని ఐఎండి హెచ్చరించింది.

ఏపి భవన్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్, అడిషనల్ రెసిడెంట్ కమిషనర్ హిమాంశు కౌశిక్ ఆధ్వర్యాన ఈ వేడుకలు జరిగాయి. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్ మాట్లాడారు. మహనీయుల త్యాగ ఫలితంగా దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు సిద్ధించాయని అన్నారు. అహింస, శాంతి, సత్యాగ్రహం పునాదులుగా సాగిన దేశ స్వతంత్ర సంగ్రామం, ప్రపంచ స్వాతంత్రోద్యమాలలో విశిష్టమైనదని అన్నారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తోందని అన్నారు. రాష్ట్ర, దేశ అభివృద్ధికి, ప్రకృతి పరిరక్షణకు అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు.

థాయిలాండ్ కొత్త ప్రధాని పెటొంగ్‌టార్న్ షినవ్రత

- నేడు పార్లమెంట్ ఓటు

బ్యాంకాక్ : థాయిలాండ్ మాజీ ప్రధాని తక్సిన్ షినవ్రత కుమార్తె పెటొంగ్‌టార్న్ షినవ్రత కొత్త ప్రధానిగా నియమితులు కానున్నారు. ఆమె పార్టీ, సంకీర్ణ భాగస్వాములు గురువారం ఈ విషయం వెల్లడించారు. నైతిక ఉల్లంఘనకు పాల్పడ్డారనే అభియోగాలపై ప్రధాని శ్రేట్టా తవిసిన్‌ను పదవి నుండి కోర్టు తొలగించిన నేపథ్యంలో కొత్త ప్రధాని నియామకం అవసరమైంది. పెటొంగ్‌టార్న్ అభ్యర్థిత్వాన్ని ఆమె పార్టీ పాపులిస్ట్ ఫూ థాయి ప్రధాన కార్యదర్శి సొరవాంగ్ ప్రకటించారు. ఆ వెంటనే గురువారం పత్రికా సమావేశం పెట్టి పాపులిస్ట్ ఫూ థాయి నేతృత్వంలోని 11 పార్టీల సంకీర్ణం నేతలు ఆమెకు మద్దతు ప్రకటించారు. తనకు మద్దతునిచ్చిన సంకీర్ణ భాగస్వాములకు ఆమె కృతజ్ఞతలు తెలియచేశారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి సిద్ధంగా వున్నానన్నారు. ఆర్థిక సంక్షోభం నుండి తన దేశాన్ని బయటపడవేయడానికి కృషి చేస్తామన్నారు. పార్లమెంటరీ ఓటులో పెటొంగ్‌టార్న్ అభ్యర్థిత్వాన్ని ఆమోదం లభిస్తే షినవ్రత కుటుంబం నుండి మూడో నేత కానున్నారు. థాయిలాండ్ రెండో మహిళా ప్రధాని కానున్నారు. శుక్రవారం పార్లమెంట్ సమావేశం కానుంది. శ్రేట్టా తవిసిన్ అంటే తనకు గౌరవం వుందని, ఆయనకు జరిగింది దురదృష్టకరమని ఆమె వ్యాఖ్యానించారు. ఏది ఏమైనా దేశం ముందుకు సాగాల్సిందేనని అన్నారు.

ఇజ్రాయిల్‌కు బుద్ధి చెబుతాం : ఖమేని

టెహరాన్ : ఆధిపత్య శక్తులకు తగిన బుద్ధి చెబుతామని ఇరాన్ సుప్రీంనేత ఆయతుల్లా అలీ ఖమేనీ హెచ్చరించారు. నేటి ఆధిపత్య శక్తుల డిమాండ్లకు తలొగ్గే ప్రభుత్వాలు..అవి చిన్నవైనా, పెద్దవైనా సరే ప్రజాశక్తిని సమీకరించి తగు రీతిలో శిక్షించుకుంటే దైవానికి కోపం వస్తుందని అన్నారు. శత్రువు శక్తి సామర్థ్యాలను కచ్చితంగా అంచనా వేయగలిగినట్లతే, ఆ ఒత్తిళ్ళను ప్రతిఘటించి విజయం సాధించగలవు' అని ఖమేని తెలిపారు. ఇజ్రాయిల్‌పై దాడి విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే ఉండదని, రాజీ మాటేవుండదని ఇరాన్ మత పెద్ద అయిన ఆయతుల్లా స్పష్టం చేశారు. హమాస్ రాజకీయ విభాగం చీఫ్ హనియె హత్య నేపథ్యంలో ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య ఉద్రిక్తతలు చెలరేగిన వేళ ఆయన దీనిపై స్పందిస్తూ, ఒకవేళ అలాంటి తిరోగమన వైఖరి తీసుకుంటే 'దైవం ఆగ్రహిస్తుంది' అని హెచ్చరించారు. టెహరాన్‌లో అధికార పర్యటనలో వున్న సమయంలో హనియె హత్య చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఇజ్రాయిల్‌పై తిరుగుబాటు ప్రణాళికలను పున:పరిశీలించుకోవాల్సిందిగా ఇరాన్‌పై వస్తున్న ఒత్తిళ్ళపై ఖమేని స్పందిస్తూ.. శత్రువు సాగిస్తున్న మానసిక యుద్ధంగా ఆ ఒత్తిళ్లను అభివర్ణించారు. సైనికపరంగా లేదా రాజకీయంగా లేదా ఆర్థికంగా ఎలాగైనా ఈ విషయంలో వెనుకడుగు వేస్తే 'దైవం క్షమించరు' అని తెలిపారు. శత్రువుల శక్తి సామర్థ్యాల గురించి అతిశయోక్తితో ప్రచారాలు చేసే ధోరణి దీర్ఘకాలంగా వుందని ఖమేని విమర్శించారు. 1979 ఇస్లామిక్ విప్లవ కాలం నుండి ఇరాన్‌ను దెబ్బతీయడానికి అమెరికా, బ్రిటీష్, ఇజ్రాయిల్ చేసిన ప్రయత్నాలకు సంబంధించిన చారిత్రక ఉదాహరణలను ఈ సందర్భంగా ఖమేని ఉదహరించారు.

హనియె హత్య నేపథ్యంలో ఇరాన్ తక్షణమే ఎదురు దాడి చేయకుండా సంయమనం పాటించింది. ఎవరెంతలా వ్యాఖ్యలు చేసినా, దీనిపై చర్చ జరిగినా వ్యూ హాత్మక విరామాన్ని పాటించిందని కొంతమంది విశ్లేషకులు భావిస్తున్నారు. సంయమనం పాటించాలంటూ పశ్చిమ దేశాల విజ్ఞప్తిని ఇరాన్ అధికారులు కొట్టిపారేశారు. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండ, ఊచకోతల పట్ల ఈ దేశాలు గుడ్డిగా కళ్ల మూసుకుని కూర్చున్నాయని విమర్శించారు.

గాజాలో 40 వేలు దాటిన మృతులు

గాజాలో గత పది మాసాలుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడుల్లో మరణించిన వారి సంఖ్య 40 వేలు దాటిందని పాలస్తీనా ఆరోగ్య శాఖాధికారులు గురువారం వెల్లడించారు. గత 24 గంటల్లో ఇజ్రాయిల్ మిలటరీ 40 మంది పాలస్తీనియన్లను హతమార్చిందని, మరో 107 మంది గాయపడ్డారని, దీనితో మృతుల సంఖ్య 40,005కి చేరిందని అధికారులు తెలిపారు. క్షతగాత్రుల సంఖ్య 92,401కి చేరిందన్నారు. గతేడాది అక్టోబరు 7న మొదలైన ఈ మారణహోమంలో ఇంకా అనేకమంది బాధితులు శిధిలాల గుట్టల్లో చిక్కుకుపోయారని, అంబులెన్సులు, పౌర రక్షణ బలగాలు అక్కడకు వెళ్లే వీలు కూడా లేకుండా పోయిందని, అటువంటి మరణాల సంఖ్య లెక్కల్లోనే లేదని ఆరోగ్య అధికారులు పేర్కొన్నారు. గత ఐదున్నర మాసాల్లోనే మృతుల సంఖ్య 30వేల నుండి 40వేలకు పెరిగిందన్నారు. గత నెల రోజులుగా ఇజ్రాయిల్ పెద్ద ఎత్తున ముమ్మర దాడులు కొనసాగిస్తోంది.

నెంబర్ 1 రాష్ట్రంగా...

(మొదటి పేజీ తరువాయి)

చుట్టామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఉచిత ఇసుకపై నిర్ణయం తీసుకున్నామని, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఇసుకను ఆర్డర్ చేసుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులంటే ప్రభుత్వంలో భాగస్వాములని వారికి ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం, సూపర్ సిక్స్‌తో ఆరు హామీలు ఇచ్చామని, వాటి అమలుకు కట్టుబడి వున్నామని తెలిపారు. రాష్ట్ర పరిస్థితిపై ఏడు అంశాల్లో శ్వేతపత్రాలు విడుదల చేశామన్నారు. ఇప్పటి వరకు జనాభా నియంత్రణపై దృష్టి పెట్టామని ఇకపై జనాభావృద్ధిపై దృష్టి పెట్టకపోతే వృద్ధుల సంఖ్య పెరిగి పనిచేసే వాళ్ల సంఖ్య తగ్గుతుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించి సమర్థ పాలన అందిస్తామన్నారు. పేదరికం లేని సమాజం టిడిపి విధానమని, ఆ దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. శాంతి భద్రతలకు తమ ప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. నేరస్తులు రాజకీయ ముసుగులో వచ్చి రౌడీయిజం చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, ఈ తీర్పుతో వర్గీకరణకు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయన్నారు. రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు గతంలో వున్న పథకాలను పునరుద్ధరిస్తామని ప్రకటించారు. మహిళల భద్రత, ఆత్మ గౌరవానికి పెద్దపీట వేస్తామన్నారు. రాష్ట్ర పునర్‌నిర్మాణం ఒక దీక్షలాగా, ఒక తపస్సులాగా చేయాలన్నారు. ఇందుకు మనమందరం కంకణబద్ధులం కావాలని పిలుపునిచ్చారు. తెలుగు జాతిని నెంబర్-1గా చేయాలనే సంకల్పానికి మీ సహకారం కోరుతున్నానన్నారు.

సంస్కరణల జోరు

(మొదటి పేజీ తరువాయి)

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో దశాబ్ద కాలం తరువాత తొలిసారిగా ప్రతిపక్ష నేత పాల్గొన్నారు. అయితే ఈ వేడుకల్లో ప్రతిపక్షనేత రాహుల్‌కు అవమానం ఎదురైంది. ఆయన సీటును చివరి వరుసలో ఏర్పాటు చేశారు. రాహుల్ చివరి వరుసలో కూర్చొన్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.. ఇండియా హాకీ జట్టు ఫార్వర్డ్ ప్లేయర్ గుర్జంత్ సింగ్ పక్కన కూర్చున్నారు. ముందు వరుసలలో మను భాకర్, సరబ్ జోత్ సింగ్ వంటి ఒలింపిక్ పతక విజేతలు ఉన్నారు. ఒలింపిక్ కాంస్య విజేత హాకీ జట్టు సభ్యులు, దాని కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పిఆర్ శ్రీజేష్ కూడా రాహుల్ గాంధీ కంటే ముందు వరుసలో కూర్చున్నారు.ప్రోటోకాల్ ప్రకారం లోక్‌సభ ప్రతిపక్ష నేతకు మొదటి వరుసలో సీటు ఇవ్వడం సాధారణంగా జరుగుతుంది. వాజ్‌పేయి హయాంలోనూ ఆ తరువాత బిజెపి హయాంలోనూ.. అప్పటి లోక్‌సభ ప్రతిపక్ష నాయకురాలిగా ఉన్న సోనియా గాంధీకి ఎప్పుడూ మొదటి వరుసలో సీటు కేటాయించడం జరిగింది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా బిజెపికి చెందిన ప్రతిపక్షనేతకు ముందు వరుసలో కేంద్ర మంత్రులతో సమానంగా సీటు కేటాయించేవారు. ఎర్రకోటపై దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోడీ ఏకంగా 98 నిమిషాల పాటు ప్రసంగించారు. సుదీర్ఘమైన ప్రసంగం చేసిన ప్రధానిగా ఆయన రికార్డుకెక్కారు.

దీంతో ఆయన పేరిట ఉన్న మునుపటి 94 నిమిషాల రికార్డును ఆయన బద్దలు కొట్టారు. 1947లో జవహర్‌లాల్ నెహ్రూ 72 నిమిషాలు, 1997లో ఐకె గుజ్రాల్ 71 నిమిషాల పాటు సుదీర్ఘ ప్రసంగాలు చేశారు. ఎర్ర కోటపై మువ్వన్నెల జెండా ఎగురవేయడానికి సంబంధించి 2004-2014 మధ్యకాలంలో పది సార్లు మన్మోహన్ సింగ్ పది సార్లు ఎగురవేయగా, మోడీ 11 సార్లు ఎగురవేసి ఎక్కువ సార్లు జెండా ఆవిష్కరించిన ప్రధానుల్లో మూడో స్థానంలో నిలిచారు. మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 17 సార్లు, ఇందిరా గాంధీ 16 సార్లు జెండా ఎగురవేసి మొదటి రెండు స్థానాల్లో నిలిచారు.

నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఆయుధంగా మారిన హైకోర్టు రూలింగ్

శ్రీనగర్ : నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లాపై ఇడి దాఖలు చేసిన మనీ లాండరింగ్ కేసును కొట్టివేస్తూ జమ్మూ కాశ్మీర్ హైకోర్టు ఇచ్చిన రూలింగ్ సెప్టెంబరులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల వేళ నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఒక ఆయుధంగా మారనుంది. తన రాజకీయ ప్రత్యర్థుళ నోళ్ళు మూయించడానికి ఇడి, సిబిఐ వంటి దర్యాప్తు సంస్థలను బిజెపి ననేతృత్వంలోని మోడీ సర్కార్ ఒక ఆయుధంగా ఉపయోగించుకుంటోందని వస్తున్న ఆరోపణలకు ఈ రూలింగ్‌తో ఒక విశ్వసనీయత లభించినట్లైందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌లో ఆర్థిక అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ 2019లో అబ్దుల్లాపై ఇడి చార్జిషీట్ దాఖలు చేసింది. జమ్మూలోని ఆయన ఇంటిని జప్తు చేసి, అనేకసార్లు విచారణ నిమిత్తం సమన్లు జారీ చేసింది. కొన్నిసార్లు ఇడి సమన్లు జారీ చేసినా ఆయన హాజరు కాలేదు. తనను రాజకీయంగా వేధించడానికే ఈ కేసులని చాలాసార్లు ఆయన విమర్శిస్తూనే వచ్చారు. సెప్టెంబరులో జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో హైకోర్టు రూలింగ్ పార్టీకి ఊతమివ్వనుంది. 2020 మార్చి 18న శ్రీనగర్ ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు నమోదు చేసిన ఫిర్యాదు, చార్జిషీట్, అభియోగాలు అన్నింటినీ కొట్టివేస్తున్నట్లు బుధవారం హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం రూలింగ్ ఇచ్చింది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మిడ్ కార్పొరేట్ బ్రాంచ్

డి.నెం. 45-58-18/9, 1వ అంతస్తు, బిజినెస్ సెంటర్ బిల్డింగ్, రైతు బజారు వీధి, నరసింహనగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530024. ఫోన్: 9137550910, ఇ-మెయిల్: ubin0550914@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :

(1) ఋణగ్రహీత: M/s **గోదావరి ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, చిరునామా-I: రిజిష్టర్డు ఆఫీసు:** డి.నెం.50-28-16/1, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013. **చిరునామా-II: యూనిట్/వర్క్స్:** M/s. **గోదావరి ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్,** ప్లాట్ నెం.22, సర్వే నెంలు. 35P, 36P, 37P, 40P & 42P, APIIC-De-నోటిఫైడ్ ఏరియా, APSEZ, లాలంకోడూరు గ్రామం, రాంబిల్లి, అచ్యుతాపురం, విశాఖపట్నం. **(2) మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు, తండ్రి: శ్రీ వుమ్మనేని అబ్బయ్య, చిరునామా-I: # వున్నమనేని సదన్,** 50-28-16/1, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013. **చిరునామా-II:** శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు, తండ్రి: శ్రీ వుమ్మనేని అబ్బయ్య, C/o. M/s. గోదావరి ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.22, సర్వే నెంలు. 35P, 36P, 37P, 40P &42P, APIIC-De-నోటిఫైడ్ ఏరియా, APSEZ, లాలంకోడూరు గ్రామం, రాంబిల్లి, అచ్యుతాపురం, విశాఖపట్నం. **చిరునామా-III: శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు, తండ్రి: వుమ్మనేని అబ్బయ్య,** #10-52-12/34, ప్లాట్ నెం. 5B, ఫాక్టర్స్ లే-అవుట్, లత హాస్పిటల్ దగ్గర, వాల్తేరు అప్‌ల్యాండ్స్, విశాఖపట్నం-530003. **(3) డైరెక్టర్: శ్రీమతి వుమ్మనేని లలిత కుమారి, భర్త: వుమ్మనేని శివ నాగేశ్వరరావు, చిరునామా-I:** # వుమ్మనేని సదన్, 50-28-16/1, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013, **చిరునామా-II:** శ్రీమతి వుమ్మనేని లలిత కుమారి, భర్త: శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు, C/o. M/s. గోదావరి ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.22, సర్వే నెంలు. 35P, 36P, 37P, 40P &42P, APIIC-De-నోటిఫైడ్ ఏరియా, APSEZ, లాలంకోడూరు గ్రామం, రాంబిల్లి, అచ్యుతాపురం, విశాఖపట్నం. **చిరునామా-III:** శ్రీమతి వుమ్మనేని లలిత కుమారి, భర్త: వుమ్మనేని శివ నాగేశ్వరరావు, #10-52-12/34, ప్లాట్ నెం. 5B, ఫాక్టర్స్ లే-అవుట్, లత హాస్పిటల్ దగ్గర, వాల్తేరు అప్‌ల్యాండ్స్, విశాఖపట్నం-530003. **(4) డైరెక్టర్: శ్రీ వుమ్మనేని రాజేష్, తండ్రి: శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు, చిరునామా-I:** #వుమ్మనేని సదన్, 50-28-16/1, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013. **చిరునామా-II:** శ్రీ వుమ్మనేని రాజేష్, తండ్రి: శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు, C/o. M/s. గోదావరి ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.22, సర్వే నెంలు. 35P, 36P, 37P, 40P &42P, APIIC-De-నోటిఫైడ్ ఏరియా, APSEZ, లాలంకోడూరు గ్రామం, రాంబిల్లి, అచ్యుతాపురం, విశాఖపట్నం, **చిరునామా-III:** వుమ్మనేని రాజేష్, తండ్రి: శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు, #10-52-12/34, ప్లాట్ నెం. 5B, ఫాక్టర్స్ లే-అవుట్, లత హాస్పిటల్ దగ్గర, వాల్తేరు అప్‌ల్యాండ్స్, విశాఖపట్నం-530003. **(5). డైరెక్టర్: శ్రీ జి. చంద్రమౌళీ రెడ్డి, చిరునామా-I:**# ఫ్లాట్ నెం. 401, ప్యాలెస్ హైట్స్, శివాజి నగర్, కూర్మన్నపాలెం, ఎన్‌హెచ్ టోల్‌గేట్ దగ్గర, వడ్లపూడి, విశాఖపట్నం -530046. **చిరునామా-II:** శ్రీ జి. చంద్రమౌళీ రెడ్డి, C/o. M/s. గోదావరి ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.22, సర్వే నెంలు. 35P, 36P, 37P, 40P &42P, APIIC-De-నోటిఫైడ్ ఏరియా, APSEZ, లాలంకోడూరు గ్రామం, రాంబిల్లి, అచ్యుతాపురం, విశాఖపట్నం. **(6). హామీదారు (మునుపు డైరెక్టర్): శ్రీ కామవరపు శరత్ కుమార్, చిరునామా-I:** #5-7-15/1, ఫ్లాట్ నెం.101, శ్రీనివాససదన్, కూకట్‌పల్లి, ఎపి-500072. **చిరునామా-II:** శ్రీ కామవరపు శరత్ కుమార్, C/o. M/s. గోదావరి ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.22, సర్వే నెంలు. 35P, 36P, 37P, 40P & 42P, APIIC-De-నోటిఫైడ్ ఏరియా, APSEZ, లాలంకోడూరు గ్రామం, రాంబిల్లి, అచ్యుతాపురం, విశాఖపట్నం. **(7) హామీదారు: శ్రీ వుమ్మనేని దినేష్, తండ్రి: శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు, చిరునామా-I:** #వుమ్మనేని సదన్, 50-28-16/1, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013. **చిరునామా-II:** శ్రీ వుమ్మనేని దినేష్, తండ్రి: శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు, C/o. M/s. గోదావరి ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.22, సర్వే నెంలు. 35P, 36P, 37P, 40P &42P, APIIC-De-నోటిఫైడ్ ఏరియా, APSEZ, లాలంకోడూరు గ్రామం, రాంబిల్లి, అచ్యుతాపురం, విశాఖపట్నం, **చిరునామా-III:** వుమ్మనేని దినేష్, తండ్రి: శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు, #10-52-12/34, ప్లాట్ నెం. 5B, ఫాక్టర్స్ లే-అవుట్, లత హాస్పిటల్ దగ్గర, వాల్తేరు అప్‌ల్యాండ్స్, విశాఖపట్నం-530003. **(8). హామీదారు: శ్రీ కట్టా వీరయ్య, తండ్రి: శ్రీ కట్టా బ్రహ్మయ్య, చిరునామా-I:** లింగారావు పాలెం, సొలస, గుంటూరు జిల్లా-522234. **చిరునామా-II (జిపిఎ హోల్డర్): శ్రీమతి కుర్రా సుజాత, భర్త: రవీంద్రబాబు,** మర్రిపాలెం, ఉన్నవ, గుంటూరు-522233. **(9). హామీదారు: చిరునామా-I: శ్రీ త్రినాథ్ కుర్రా, తండ్రి: శ్రీ కె. శేషయ్య,** హెచ్.నెం 2-2, తెలగాయపాలెం, గరికపాడు, గుంటూరు జిల్లా-522112. **(10). హామీదారు: శ్రీమతి పి. భ్రమరాంబ, భర్త: శ్రీ పమిడి శివ ప్రసాద్,** # 7-10-25/5, పంతులుగారి మేడ, ఇఎస్ హాస్పిటల్, పాత గాజువాక, విశాఖపట్నం-530026. **(11). కార్పొరేట్ హామీదారు:** M/s. **శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, చిరునామా-I:** # డి.నెం. 7-153, తెనాలి రోడ్డు, చేబ్రోలు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522212. **చిరునామా-II:** M/s. శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం, 11-191/1, పంతులుగారి మేడ ఎదురుగా, పాత గాజువాక, విశాఖపట్నం-530026. **చిరునామా-III:** M/s. **శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్,** ఎస్.నెం. 113, చేబ్రోలు, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ -522212.

డియర్ సర్ / మేడమ్

విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - M/s గోదావరి ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.

"ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, అధీకృత అధికారి గారు తేది **09.07.2024** గల నోటీసును మీకు జారీచేయడమైనది. మీ లోన్ ఖాతా/ఖాతాలుకు సంబంధించిన బకాయిని చెల్లించమని మా బ్రాంచ్ రికార్డులో ఉన్న చిరునామాకు పంపటమైనది. సదరు మీకు పంపిన నోటీసు మీరు తీసుకోని కారణంగా సదరు డిమాండ్ నోటీసులోని వివరాలను ఈ దినపత్రికలో ప్రచురించడమైనది."

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా మిడ్ కార్పొరేట్ బ్రాంచ్ నందలి M/s **గోదావరి ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు,** తేది: 01.10.2023 నుండి మీ డిఫాల్ట్‌ను (non achievement of DCCO) అనుసరించి మీ ఖాతాను తేది 27.06.2024 న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు **తేది 08-07-2024 నాటికి** ఈ క్రింద చూపిన విధముగా **రూ. 88,25,16,655.48 (అక్షరాల ఎనభై ఎనిమిది కోట్ల ఇరవై ఐదు లక్షల పదహారు వేల ఆరు వందల యాభై ఐదు రూపాయలు మరియు నలభై ఎనిమిది పైసలు)** బకాయి పడి ఉన్నది.

ఫండ్ బేసెడ్ లిమిట్	మంజూరు చేసిన సొమ్ము	బకాయి	తేది 08-07-2024 నాటికి మొత్తం బకాయి
టర్మ్ లోన్-I (అకౌంట్ నెం.509106390000826)	రూ. 24,00,00,000	రూ. 23,99,99,481.98	రూ. 24,97,65,824.48
టర్మ్ లోన్-II (అకౌంట్ నెం.509106390000960)	రూ. 61,50,00,000	రూ. 60,79,05,243.00	రూ. 63,27,50,831.00
మొత్తం	రూ. 85,50,00,000	రూ.84,79,04,724.98	రూ. 88,25,16,655.48

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ. 88,25,16,655.48 (అక్షరాల ఎనభై ఎనిమిది కోట్ల ఇరవై ఐదు లక్షల పదహారు వేల ఆరు వందల యాభై ఐదు రూపాయలు మరియు నలభై ఎనిమిది పైసలు)** తో పాటు మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు నెలసరి వడ్డీని కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని సెక్షన్ 13 (4) క్రింద ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

తనఖా పెట్టిన ఆస్తుల వివరములు

(ఎ). ప్రైమ్ సెక్యూరిటీ వివరములు: (విశాఖపట్నం జిల్లా, ద్వారకానగర్ ఎస్‌ఆర్‌ఒ, సేల్‌డీడ్ నెం. 4628/2014 తేది. 18.09.2014): విశాఖపట్నం, రాంబిల్లి మండలం, APIIC-IALA అచ్యుతాపురం, లాలంకోడూరు గ్రామం, APSEZ-De నోటిఫైడ్ ఏరియా, సర్వే నెం. 35P, 36P, 37P, 40P & 42P, ప్లాట్ నెం. 22 లోని M/s గోదావరి ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరునగల మొత్తం విస్తీర్ణం 30,610.27 చ॥మీ॥ లేదా 36,609.57 చ॥గ॥ భూమి మరియు అందులోని బిల్డింగ్ తనఖా పెట్టిన ఆస్తి. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 22H మరియు 22A, దక్షిణం: ఉద్దేశించబడిన 30 మీ. వెడల్పు రోడ్డు, పడమర: ఉద్దేశింబడిన 30 మీ. వెడల్పు రోడ్డు, ఉత్తరం: 3.66 మీ॥ నడక దారి, 30.00 మీ॥ వెడల్పు గ్రీన్ బెల్ట్ మరియు 15 మీ. వెడల్పు పెరిఫెరల్ రోడ్డు.

(బి). కొలేట్రాల్ సెక్యూరిటీ వివరములు: 1. తనఖాపెట్టిన ఆస్తి-01: (యలమంచిలి ఎస్‌ఆర్‌ఒ, ఒరిజినల్ రిజిష్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం. 6146/2017, తేది. 13.12.2017): అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం మండలం, వెదురవాడ గ్రామం, సర్వే నెం. 2/2, VKPCPIR-SDA-VUDA వారి ఎల్‌పి నెం. 01/2016 ప్రకారం ''శిల్ప హిల్ వ్యూ పార్కు'' ప్లాట్ నెం. 514 లోని 400 చ॥గ॥ లేదా 334.45 చ॥మీ॥ ఖాళీ స్థలం. డాక్యుమెంట్ ప్రకారం హద్దులు: తూర్పు: 40 అ॥ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 513, పడమర: ప్లాట్ నెం. 503, ఉత్తరం: 60 అ॥ రోడ్డు

2. తనఖాపెట్టిన ఆస్తి-02: (విశాఖపట్నం జిల్లా, గాజువాక ఎస్‌ఆర్‌ఒ, ఒరిజినల్ రిజిష్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం. 3445/2015 తేది. 25-07-2015): విశాఖపట్నం జిల్లా, గాజువాక ఎస్‌ఆర్‌ఒ పరిధి, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, తుంగ్లాం గ్రామం, ఎస్ నెం. 138/3P, 5 - 8, 139/2 - 4, 6 - 9, 11 - 15 మరియు 140/2P లే-అవుట్, సర్వే నెం. 138/13B, ప్లాట్ నెం. 36 లోని శ్రీ కట్టా వీరయ్య, తండ్రి: శ్రీ కె. బ్రహ్మయ్య పేరునగల మొత్తం 510 చ॥గ॥ లేదా 426.36 చ॥మీ॥ ఖాళీ స్థలం. డాక్యుమెంట్ ప్రకారం హద్దులు: తూర్పు: ఎస్.నెం. 139P లోని ఖాళీ భూమి, దక్షిణం: ఎస్.నెం. 139P లోని ఖాళీ భూమి, పడమర: 40 అ॥ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 35.

3. తనఖాపెట్టిన ఆస్తి-03: (విశాఖపట్నం జిల్లా, గాజువాక ఎస్‌ఆర్‌ఒ, ఒరిజినల్ రిజిష్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం. 3440/2015 తేది. 25-07-2015): విశాఖపట్నం జిల్లా, గాజువాక ఎస్‌ఆర్‌ఒ పరిధి, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, తుంగ్లాం గ్రామం, ఎస్ నెం. 138/3P, 5 నుండి 8, 139/2 నుండి 4, 6 నుండి 9, 11 నుండి 15, మరియు 140/2P లే-అవుట్‌లోని ఆస్తులు, సర్వే నెం. 138/10 నుండి 12, ప్లాట్ నెం. 10 లోని శ్రీ త్రినాథ్ కుర్రా, తండ్రి: శ్రీ కె. శేషయ్య పేరునగల 392 చ॥గ॥ లేదా 327.71 చ॥మీ॥ ఖాళీ స్థలం ఆస్తి. డాక్యుమెంట్ ప్రకారం హద్దులు: తూర్పు: ప్లాట్ నెంలు. 12 & 13, దక్షిణం: ప్లాట్ నెం. 11, పడమర: ప్లాట్ నెం.9P, ఉత్తరం: జివిఎంసి రోడ్డు, ఎస్.నెం. 137.

4. తనఖాపెట్టిన ఆస్తి-04: (గుంటూరు జిల్లా, కాకుమాను సబ్-రిజిస్ట్రేషన్, కాకుమాను మండలం, గరికపాడు గ్రామం, తెలగాయపాలెం శివారు, ఒరిజినల్ రిజిష్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం. 1821/2011, తేది. 03-10-2011): గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, కాకుమాను ఎస్‌ఆర్‌ఒ, గరికపాడు గ్రామం, తెలగాయపాలెం పంచాయితీ దక్షిణంవైపు, ఎస్.నెం. 942-2, డి.నెం. 2-2, శ్రీ వుమ్మనేని రాజేష్, తండ్రి: శ్రీ వి. శివనాగేశ్వరరావు పేరునగల 213.5 చ॥గ॥ లేదా 179.34 చ॥మీ॥ భూమి మరియు అందులోని రెసిడెన్షియల్ & కమర్షియల్ బిల్డింగ్ (జి+1). డాక్యుమెంట్ ప్రకారం హద్దులు: తూర్పు: కుర్రా నాగేశ్వరరావు మరియు ఇతరుల స్థలం, దక్షిణం: కుర్రా శేషయ్య స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: బండ్ల సోమయ్య మరియు ఇతరుల ఉమ్మడి గల్లీ.

5. తనఖాపెట్టిన ఆస్తి-05: (గుంటూరు జిల్లా, చేబ్రోలు ఎస్‌ఆర్‌ఒ, వట్టిచెరుకూరు పంచాయితీ మరియు గ్రామం, ఒరిజినల్ రిజిష్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం. 1255/2003, తేది. 23-06-2003): గుంటూరు జిల్లా, చేబ్రోలు ఎస్‌ఆర్‌ఒ, వట్టిచెరుకూరు మండలం మరియు పంచాయితీ, వట్టిచెరుకూరు గ్రామం, ఎస్.నెం. 127/C నందు మొత్తం విస్తీర్ణం 709 చ॥గ॥ కమర్షియల్ భూమి మరియు అందులోని బిల్డింగ్ శ్రీమతి వుమ్మనేని లలిత కుమారి, భర్త: శ్రీ వి. శివ నాగేశ్వరరావు పేరునగలదు. డాక్యుమెంట్ ప్రకారం ఆస్తికి హద్దులు: **ఐటమ్ నెం-1 (630 చ॥గ॥):** తూర్పు: వేల్పూరి వెంకటేశ్వర్లు ఆస్తి, దక్షిణం: 24 అ॥ రోడ్డు, పడమర: కందిమళ్ల ఆషాలత ఆస్తి, ఉత్తరం: 18 అ॥ రోడ్డు. **ఐటమ్ నెం-2 (79 చ॥గ॥):** తూర్పు: ఇ. వాసుదేవరావు ఆస్తి, దక్షిణం: 24 అ॥ రోడ్డు, పడమర: వి. సాంబశివరావు ఆస్తి, ఉత్తరం: కోటేశ్వరరావు ఆస్తి.

6. తనఖాపెట్టిన ఆస్తి-06: (గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, లింగాయపాలెం గ్రామం, ఒరిజినల్ రిజిష్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం. 1366/2019, తేది. 01-03-2019): గుంటూరు జిల్లా, APCRDA అమరావతి, తుళ్లూరు మండలం, లింగాయపాలెం గ్రామం, సర్వే నెం. 38, కమర్షియల్ ప్లాట్ నెం. 21-C18, బ్లాక్ నెం.2123, సెక్టార్-74, కాలనీ నెం. 341, టౌన్‌షిప్ నెం. 6 నందు మొత్తం విస్తీర్ణం 1000 చ॥గ॥ ఖాళీ స్థలం శ్రీ వుమ్మనేని రాజేష్, తండ్రి: శ్రీ వి. శివ నాగేశ్వరరావు పేరునగలదు. డాక్యుమెంట్ ప్రకారం హద్దులు: తూర్పు: రెసిడెన్షియల్ ఖాళీ భూమి, దక్షిణం: ప్లాట్ నెం 6-74-341-2123-22-D33, పడమర: 17.00 మీ॥ రోడ్డు, ఉత్తరం: రెసిడెన్షియల్ ఖాళీ భూమి.

7. తనఖాపెట్టిన ఆస్తి-07: (గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, లింగాయపాలెం గ్రామం, ఒరిజినల్ రిజిష్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం. 1365/2019, తేది. 01-03-2019): గుంటూరు జిల్లా, APCRDA, మందడం ఎస్‌ఆర్‌ఒ, తుళ్లూరు మండలం, లింగాయపాలెం గ్రామం, సర్వే నెం. 32, బ్లాక్ నెం.2127, సెక్టార్-74, కాలనీ నెం. 341, టౌన్‌షిప్ నెం. 6, కమర్షియల్ ప్లాట్ నెం. 12-C3 కలిగిన 540 చ॥గ॥ ఖాళీ స్థలం శ్రీ వి. దినేష్, తండ్రి: శ్రీ వి. శివ నాగేశ్వరరావు పేరునగలదు. డాక్యుమెంట్ ప్రకారం హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 6-74-341-2127-7-C4, ప్లాట్ నెం. 6-74-341-2127-8-C6, దక్షిణం: ప్లాట్ నెం 6-74-341-2127-13-C3, పడమర: 15.60 మీ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 6-74-341-2127-11-C5.

8. తనఖాపెట్టిన ఆస్తి-08: (గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, లింగాయపాలెం గ్రామం, ఒరిజినల్ రిజిష్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం. 1364/2019, తేది. 01-03-2019): గుంటూరు జిల్లా, APCRDA, మందడం ఎస్‌ఆర్‌ఒ, తుళ్లూరు మండలం, వెలగపూరి గ్రామం, బ్లాక్ నెం.2177, సెక్టార్-85, కాలనీ నెం. 405, టౌన్‌షిప్ నెం. 7, సర్వే నెం. 172,171,95,96, కమర్షియల్ ప్లాట్ నెం. 4-K9 కలిగిన 690 చ॥గ॥ ఖాళీ స్థలం శ్రీ వుమ్మనేని రాజేష్ మరియు శ్రీ వుమ్మనేని దినేష్, తండ్రి: శ్రీ వి. శివ నాగేశ్వరరావు పేరునగలదు. డాక్యుమెంట్ ప్రకారం హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 7-85-405-2177-15-k10, దక్షిణం: ప్లాట్ నెం 7-85-405-2177-5-k9, పడమర: 17.00 మీ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 7-85-405-2177-3-k10.

9. తనఖాపెట్టిన ఆస్తి-09: (గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, లింగాయపాలెం గ్రామం, రిజిష్టరు కాని విల్ డీడ్ తేది 27-09-2020): గుంటూరు జిల్లా, చేబ్రోలు సబ్-రిజిస్ట్రీ 1, చేబ్రోలు మండలం, చేబ్రోలు పంచాయితీ మరియు గ్రామం, డోర్ నెం. 7-154, సర్వే నెం. 113/8, 107/1, 113/3, 4, 5 నందు మొత్తం విస్తీర్ణం 0.975 ఎకరాల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ బిల్డింగ్ (జి+2 అంతస్తులు) శ్రీ వుమ్మనేని రాజేష్ మరియు శ్రీ వుమ్మనేని దినేష్, తండ్రి: శ్రీ వి. శివ నాగేశ్వరరావు పేరునగలదు. డాక్యుమెంట్ ప్రకారం హద్దులు: తూర్పు: లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ఆస్తి, దక్షిణం: ఇతరుల ఆస్తి, పడమర: పి. రామారావు మరియు ఇతరులు ఆస్తి, ఉత్తరం: రోడ్డు.

10. తనఖాపెట్టిన ఆస్తి-10: (గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, లింగాయపాలెం గ్రామం, ఒరిజినల్ రిజిష్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం. 636/2007, తేది. 24-03-2007): గుంటూరు జిల్లా, చేబ్రోలు సబ్-రిజిస్ట్రీ, చేబ్రోలు మండలం, చేబ్రోలు పంచాయితీ మరియు గ్రామం, సర్వే నెం. 113/3, 113/4, 113/5, 113/8, 107 నందు 0.75 ఎకరాల భూమి & అందులోని రెసిడెన్షియల్ బిల్డింగ్ (జి+2 అంతస్తులు) శ్రీ వి. శివ నాగేశ్వరరావు పేరునగలదు. డాక్యుమెంట్ ప్రకారం హద్దులు: తూర్పు: సర్కారు డొంక, దక్షిణం: శ్రీకర్ కాటన్ స్పిన్నింగ్ మిల్లు భూమి, పడమర: ఎగ్జిక్యూటెంట్స్ ఆస్తి, ఉత్తరం: క్లైమెంట్స్ ఆస్తి.

(సి). హైపొథికేట్ చేయబడిన చరాస్తి వివరములు: ప్రైమరీ సెక్యూరిటీ: 1. హైపొథికేట్ చేయబడిన ట్రేడ్ లోని స్టాక్ అనగా రా మెటీరియల్, వర్క్ ఇన్ ప్రోగ్రెస్ మరియు ఫినిష్డ్ గూడ్స్ మరియు రిసీవబుల్, గూడ్స్ ఇన్ ట్రాన్సిట్, హైపోథికేషన్ ఆఫ్ ప్లాంట్ మరియు మెషినరీ, ఎలక్ట్రికల్ ఐటమ్స్ మరియు కంప్యూటర్ మరియు హార్డ్‌వేర్ మొదలగునవి. **2.** హైపోథికేషన్ ఆఫ్ ప్లాంట్ మరియు మెషినరీ, ఫైర్ ఫైటింగ్ ఎక్విప్‌మెంట్, ఇటిపి మరియు కంపెనీ ఇతర ఫిక్స్డ్ ఆస్తులు.

గమనిక: పాయింట్ నెం. A & C లో తెలిపిన ఆస్తులు పరిపాసు పద్ధతిపై హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కు మరియు పాయింట్ నెం. B లోని వ. నెం. 1 నుండి 10 లోని ఆస్తులను ఫస్ట్ ఛార్జ్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు మరియు మరియు సెకండ్ ఛార్జ్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కు ఇవ్వడమైనది.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.

2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మిల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.

3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుటకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

తేది: 16.08.2024, ప్రదేశం: విశాఖపట్నం **సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ప్రత్యామ్నాయ భావజాలం ప్రచారానికి, ప్రజా సంస్కృతిని ప్రతిబింబించటానికి ఏర్పడిన సంఘం జాషువా సాంస్కృతిక వేదిక. మానవీయ విలువల నిర్మాణం దీని లక్ష్యం. అభ్యుదయ ఆలోచనలకు వేదికగా నిలిపేందుకు నిర్వాహకులు కృషిచేస్తున్నారు. 2016లో ఏర్పడిన ఈ సంస్థ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. భిన్నత్వంలోని ఏకత్వానికి ప్రతీకగా విశాల భావజాలాన్ని ప్రచారం చేస్తోంది. మనుషులకూ, సమాజానికి మధ్య వారధులుగా ఉండే వివిధ సందర్భాలకు వేడుక రూపాన్నిచ్చి ఘనంగా నిర్వహిస్తోంది.

కొత్త బిచ్చగాడు పొద్దు ఎరుగడు



సీతానగరం గ్రామంలో రొడ్డయ్య, గౌరమ్మ దంపతులు నివసించేవారు. వారికి ఒక్కగానొక్క కొడుకు బుడ్డేసు. బుడ్డేసు చిన్నప్పటి నుంచి చదువు సంధ్యల మీద ఆసక్తి కనపర్చేవాడు కాదు. ఎప్పుడూ తోటి పిల్లలతో ఆడుకుంటూ ఉండేవాడు. పెద్దయ్యాక కూడా కూలీనాలీ చెయ్యడానికి ఇష్టపెట్టుకోలేదు. తల్లి తండ్రి సంపాదించి తెస్తే, శుభ్రంగా తిని తిరిగేవాడు. కొన్నాళ్ళకు తల్లి తండ్రి ముసలివాళ్లు అయ్యారు.

బుడ్డేసుకు స్థిరం లేకపోవడంతో పిల్లని ఇచ్చి పెళ్లి చెయ్యడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు. పెళ్లి పెడాకులు లేకుండా ఏకాకిగా మిగిలి పోయాడు. కూలి పని చేతకాదాయె. వంట చేసుకోవడం రాదాయె. ఇది తెలిసిన ఇరుగు పొరుగు వారు కొన్నాళ్ళు బుడ్డేసు ఆకలి తీర్చారు. 'ఖాళీగా కూర్చుంటే కడుపెలా నిండుతుంది. కష్టపడి కూలిపని చేసి డబ్బులు సంపాదించి మీ అమ్మా నాన్నని పోషించు' అని ఓ రోజు ఇరుగు పొరుగు వారు చివాట్లు పెట్టడంతో తెలతెల వారుతూనే పొరుగూరుకి బయలు దేరాడు బుడ్డేసు. కష్టపడటానికి ఇష్టపడక యాచించడానికి సిద్ధపడ్డాడు.

ఇంటింటికి వెళ్లి 'అమ్మా ఆకలేస్తోంది. అన్నం తిని నాలుగు రోజులైంది. కొంచెం అన్నం ఉంటే పెట్టండమ్మా' అని గట్టిగా అరిచాడు. ఓ ఇంటావిడ బయటకు వచ్చి 'చూడ్డానికి పుష్టిగా ఉన్నావు. అడుక్కోకపోతేనేమి కష్టపడి పనిచేసుకోరాదూ!' అని తిట్టి ఇంట్లోకి వెళ్ళిపోయింది.

మరో ఇంటికి వెళ్ళాడు 'అమ్మా అకలేస్తోంది కొంచెం అన్నం ఉంటే పెట్టండి' అని అరిచాడు. ఆ ఇంటావిడ బయటకు వచ్చి 'ఎప్పుడు అడుక్కోవాలో నీకు తెలియదా! తెల్లారేసరికి ఎవరైనా వండుకుని కూర్చుంటారా? మధ్యాహ్నం రా.. అన్నం పెడతాను' అని విసుక్కుంటూ చెప్పింది.

అలా ఊరంతా తిరిగాడు. ఒకరిద్దరు పెట్టిన అన్నం తిని కడుపు నింపుకున్నాడు. కాసేపు నిద్రపోయి లేచాడు. ఖాళీగా ఏం చేయాలో తోచలేదు. మరలా ఊరంతా తిరిగి యాచించడం మొదలు పెట్టాడు. సరిగ్గా మధ్యాహ్నం రెండు గంటల సమయం, మండే ఎండ, నడిచే దారంతా సెగలు కక్కుతోంది అయినా ఇంటింటికీ వెళ్ళి యాచిస్తున్నాడు.

బుడ్డేసుని చూసిన ఒక పెద్దావిడ 'కొత్త బిచ్చ గాడిలా ఉన్నావు. పొద్దెరగకుండా యాచిస్తున్నావు' అంది. నాటి నుంచి ఈ సామెత జన బాహుళ్యంలోకి వచ్చింది.

అలా ఏ పనైనా సమయం సందర్భం లేకుండా వేళా పాళా లేకుండా, అలుపు సొలుపు లేకుండా అదే పనిగా చేసేటప్పుడు... 'కొత్త బిచ్చగాడు పొద్దు ఎరుగడు' అనే సామెతను వాడుతున్నాం.

– కాశీ విశ్వనాథం పట్రాయుడు,
94945 24445.

నేను గీసిన బొమ్మ

మోక్ష,
8వ తరగతి,
సంస్కార్ స్కూల్, హైద్రాబాద్.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సమైక్య సంస్కృతికి చక్కని వేదిక

జాతీయ సమైక్యతకు మతోన్మాదం అత్యంత ప్రమాదకరం. ఇది మతం, కులం, రంగు, ప్రాంతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెడుతోంది. రాజ్యాంగ వ్యవస్థలు ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో నెట్టేయబడుతున్న తరుణంలో ప్రత్యామ్నాయ భావజాల వేదికగా జాషువా సాంస్కృతిక వేదిక కృషి చేస్తోంది. మత చాంధసవాదం వద్దనీ, దేశభక్తియుత ప్రజాస్వామ్య, ప్రజల శ్రమైక జీవన సౌందర్యాన్ని పెంపొందించటం, ప్రజాకళలు, రూపాలకు జీవం పోయటమే లక్ష్యంగా పనిచేస్తోంది.

పురాతన భావాలపై తిరుగుబాటు బావుటా

విజయవాడ కేంద్రంగా జాషువా సాంస్కృతిక వేదిక పనిచేస్తోంది. మతోన్మాద భావజాలం, మూఢ నమ్మకాలు వంటివి సమాజాన్ని వెనక్కి నెట్టేస్తున్నాయి. పెట్టుబడిదారీ విష సంస్కృతి, వినియోగదారీతత్వం, మహిళలను వ్యాపార వస్తువుగా చిత్రీకరించే సీరియళ్ళ, సినిమాలు కొన్ని తరాలను నిర్వీర్యం చేస్తున్నాయి. పురాతన సనాతన భావాలపై తిరుగుబాటు బావుటా ఎగరేసి శ్రమైక భావజాలాన్ని సమాజానికి తెలియజెప్పటమే లక్ష్యంగా కృషిచేస్తోంది.

సాంస్కృతిక సౌరభం...

సీరియళ్లు, సినిమాలు, షార్ట్‌ఫిలిమ్స్ ఇలా... సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా వస్తున్న పాశ్చాత్య విషసంస్కృతికి, తిరోగమన భావాలకు ప్రత్యామ్నాయ వేదికగా సాంస్కృతిక సంబరాలు వివిధ రూపాల్లో ఏటేటా నిర్వహిస్తోంది. దాదాపుగా 50 వరకు సాహితీ, సాంస్కృతిక సంఘాలు, వందలాది చిత్రకళా సంస్థలు, కవులు, రచయితల సంఘాలు, అసోసియేషన్లు, అకాడమీలు,

శ్రీశ్రీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వేదిక ప్రతినిధులు

కళాపరిషత్‌లు, కళా పీఠాలు, నాటక సంస్థలు, ఆర్కెస్ట్రాలు, యాక్టింగ్ స్టూడియోలు, డ్యాన్సింగ్ ఇనిస్టిట్యూట్లు భాగస్వాములవుతున్నాయి.

ప్రత్యామ్నాయ సంస్కృతికి...

భరతనాట్యం, శాస్త్రీయనృత్యం, భామాకలాపం, కూచిపూడి వంటి నృత్యాలకు అనుగుణంగానే ప్రజాపాటలు రూపొందిస్తున్నారు. 'పాడరా ... పాడరా ఓ కలిమి రేడా' అంటూ భరతనాట్యంలో సరికొత్త ట్యూన్లు వచ్చేలా చేస్తున్నారు. 'చదువులమ్మ సావిత్రీభా పూలే.. విజ్ఞానంతోనే వికసించు జగత్తు.. ఎవరిది ఎక్కువ కులం' అంటూ మరోపాట. ఇలా ఆటో, రిక్షా, భవన నిర్మాణ కార్మికులు, అనేక వృత్తులకు సంబంధించిన పాటలు వివిధ కళారూపాల ప్రదర్శనల్లో ప్రస్ఫుటిస్తున్నాయి. విజయవాడ నగరంలోని ప్రధాన డ్యాన్స్ ఇనిస్టిట్యూట్లను భాగస్వామ్యం చేసి ఎంబివికెలో నిర్వహించిన 'ప్రజా పాటకు శాస్త్రీయ నృత్య నీరాజనం' సరికొత్త ప్రయోగమే. అభ్యుదయ వీచికగా ఈ నృత్యరూపకం ఆద్యంతం సాగింది. మూస పద్ధతికి స్వస్తి చెప్పి సమాజంలోని పలు కళారూపాలకు సరికొత్త బాణీలను ఈ కార్యక్రమం ద్వారా వెలుగెత్తి చాటింది.

'వేమన గీతం... ప్రగతికి పట్టం' పేరుతో 'కనదగునెవ్వరు గీచినా...'

సంస్కృతి–సమాజం–జీవనం–ప్రకృతి–కళారూపాల పై చిత్రకళాపోటీలు అబ్బురపర్చాయి. తెలుగు సాహిత్యాన్ని, సమాజాన్ని ఎంతగానో ప్రభావితం చేసిన 32 మంది వైతాళికుల చిత్రాలను బాలోత్సవ భవన్‌లో ఏర్పాటు చేశారు.

ఏటేటా మహాశివరాత్రి సందర్భంగా కళాజాగరణ ఉత్సవం నిర్వహిస్తోంది. అల్లూరి సీతారామరాజు స్ఫూర్తి సంబరాలు, ఆయన జీవితాన్ని ప్రతిబింబించే చిత్రకళా ప్రదర్శనలు సైతం ఏర్పాటు చేస్తున్నారు. సంక్రాంతి, ఉగాది, క్రిస్మస్, రంజాన్ వంటి పండుగల సందర్భాల్లో సాంస్కృతిక మేళాలు సైతం జరుగుతున్నాయి.

నాటక సంస్థలతో కలిసి యువ నాటికల పోటీలు నిర్వహిస్తున్నారు. రేలా రేలా రేలా వంటి సంగీత కార్యక్రమాలు జరుపుతున్నారు.

ప్రజాసంస్కృతి పరిరక్షణలో భాగంగా విజయవాడ ఒన్‌టౌన్ సామారంగ చౌక్ నుంచి కెబిఎన్ కళాశాల వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు.

ఫోరం ఫర్ ఆర్టిస్ట్ సంస్థ ద్వారా పిల్లల్లో సృజనాత్మకత వెలికితీయటంతోపాటుగా పర్యావరణ పరిరక్షణ, సామాజిక విలువలు పెంపొందించటానికి ఏటేటా స్వాతంత్ర్య దినోత్సవం రోజు, ఇతర సందర్భాల్లో వక్తృత్వ, వ్యాసరచన వంటి పోటీలను నిర్వహిస్తున్నారు.

ఏటేటా గుర్రం జాషువా జయంతోత్సవాలు

తెలుగునాట విరిసిన మందారం.. అణగారిన ప్రజల ఆత్మగౌరవ నినాదం మహాకవి గుర్రం జాషువా. తన రచనలతో స్ఫూర్తిని, చైతన్యాన్ని కల్గించిన విశ్వనరుడు, నవయుగ కవి చక్రవర్తి జాషువా. ఈ ఏడాది 129వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సెప్టెంబర్ 21 నుంచి 28 వరకూ పలు కార్యక్రమాలను నిర్వహించబోతున్నారు. ప్రతిరోజూ వైవిధ్యం– సాంస్కృతిక విందు పేరుతో గేయం,చిత్రం, నృత్యం, లఘుచిత్రం, సందేశం, నాటకం వంటి కార్యక్రమాలను ఏర్పాటుచేస్తున్నారు. ఎగ్జిబిషన్లు, ఆర్ట్ ఎగ్జిబిషన్లు, పుస్తకావిష్కరణలు, శాస్త్రీయ నృత్యోత్సవాలు, జాషువా జయంతి సభ, రేలా రేలా రేలా జానపద ఆట.. పాట సందడి వంటి సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నారు. ఆగస్టు 30న ఎంబివికెలో 'శ్రమకావ్యం' పేరుతో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో సినీ గేయరచయిత సుద్దాల అశోక్‌తేజ పాల్గొంటున్నారు. అభ్యుదయాన్ని పెంపొందించే క్రమంలో త్వరలోనే సినీకళాకారులతో సినిమా పాటల పోటీలు జరగనున్నాయి. త్వరలో రాష్ట్రస్థాయిలో చిత్రకళాకారుల రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ కూడా ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ప్రముఖుల వర్ధంతులు, జయంతులు

జై బోలో భగత్‌సింగ్, గిడుగు రామ్మూర్తి పంతులు, సుంకర సత్యనారాయణ, ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం, విజయచిత్ర చక్రపాణి వంటి ప్రముఖుల వర్ధంతులు, జయంతులు వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దాశరథ కృష్ణమాచార్య శత జయంతి, ఆరుద్ర శతజయంతి, అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి ఉత్సవాల ముగింపు వంటి కార్యక్రమాలను నిర్వహించారు.

– యడవల్లి శ్రీనివాసరావు

సమైక్య భావజాలం కోసం...



మతం కన్నా మానవత్వం మిన్న అనే లక్ష్యంతో సమాజంలోని వివిధ ప్రజా సమూహాలను ఐక్యంచేసి ప్రజాజీవన కళలవైపు..అభ్యుదయం దిశగా అడుగులు వేయించటమే లక్ష్యం. అధికారపక్షం ఏదైనా వారి వాదాన్నే జనంపైకి ఎక్కిస్తారు. ప్రజల జీవన సంస్కృతికి ప్రతిబింబంగానూ...అన్ని కళలకు వేదికగానూ, అందరి కళాకారుల వేదికగాను మా సంస్థ కృషిచేస్తోంది. కవులు, కళాకారులు, ఆర్టిస్టులు, మెజీషియన్లు, రంగస్థల, నాటక, సినిమా కళాకారులు ఇందులో భాగస్వాములవుతున్నారు.

–గుండు నారాయణరావు, కార్యదర్శి, జాషువా సాంస్కృతిక వేదిక

విపత్తుల అంచనాకు పటిష్ట యంత్రాంగం అవసరం

- కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్

వర్షంలోనే స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న పినరయి విజయన్

తిరువనంతపురం : ప్రకృతి విపత్తులపై ఖచ్చితమైన అంచనాకు దేశంలో పటిష్టమైన యంత్రాంగం అవసరమని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పష్టం చేశారు. గురువారం ఇక్కడ జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విజయన్ ప్రసంగిస్తూ ప్రకృత్తి విపత్తులను ఖచ్చితంగా అంచనా వేయడంలో దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను ఆయన ప్రస్తావించారు. శాస్త్రీయ పరిజ్ఞానం, ఆవిష్కరణల్లో గణనీయమైన పురోగతి ఉన్నప్పటికీ మానవ జీవితాలు, ఆస్తులను రక్షించడంలో కీలకమైన ప్రకృతి విపత్తులను సమర్థవంతంగా అంచనా వేయడానికి భారత్ కష్టపడుతోందని విజయన్ అన్నారు. 21వ శతాబ్దంలో కూడా ప్రకృతి విపత్తుల గురించి ఖచ్చితమైన హెచ్చరికలు అందించే పటిష్టమైన యంత్రాంగం దేశంలో లేదని పినరయి విజయన్ ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణ హెచ్చరికల కంటే ఖచ్చితమైన అంచనాలతో మాత్రమే విపత్తులను సమర్థవంతంగా నిరోధించవచ్చునని ప్రపంచ అనుభవం తెలిపిందని చెప్పారు. కొండచరియలు విరిగిపడి వయనాడ్‌లో విధ్వంసం చోటుచేసుకున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

చీకటి యుగంలోకి నెట్టే కుట్ర..

అలాగే, మత విభజన అనే ఆయుధంతో దేశాన్ని మళ్లీ చీకటి యుగంలోకి నెట్టడానికి కొన్ని విచ్ఛిన్న శక్తులు కుట్ర పన్నుతున్నాయని విజయన్ విమర్శించారు. ఈ యత్నాలతో లౌకికవాదానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు. అక్షరాస్యత, విద్య, ఆరోగ్యం, తయారీ, పరిశ్రమలు వంటి రంగాల్లో రాణిస్తూ దేశం కొత్త యుగంలోకి మారుతున్న సమయంలోనూ కుల, మత విభజనతో దేశాన్ని తిరిగి చీకటి కాలంలోకి నెట్టడానికి కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయన్నారు.

వీటితో లౌకికవాదానికి ప్రమాదం పొంచివున్నందున ప్రజలంతా జాగ్రత్తగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రీయ స్పృహ క్షీణించడం మతవాద ధోరణులకు చోటు కల్పిస్తుందని, ఇది సమైక్యత, సమగ్రతను దెబ్బతీస్తుందని విజయన్ ఆందోళన వ్యక్తం చేశారు. అభివద్ధిలో సమగ్ర దృక్పథం, సహజ వనరులపై అన్ని ప్రాంతాలు, తరగతులకు సమాన హక్కులను కల్పించాలని విజయన్ పిలుపునిచ్చారు. ప్రాంతీయ అసమతుల్యత భారత ప్రజాస్వామ్య వ్యవస్థను అణగదొక్కే ప్రమాదం ఉందన్నారు. తిరువనంతపురం సెంట్రల్ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కేంద్ర పారామిలటరీ బలగాలు, కేరళ పోలీసులు, తమిళనాడు పోలీసులు, కేరళ ఫైర్ అండ్ రెస్క్యూ సర్వీసెస్, కేరళ ఎక్సైజ్, జైళ్లు, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌తో సహా అనేక విభాగాలకు చెందిన బెటాలియన్లు కవాతు నిర్వహించాయి. అలాగే ఈ వేడకల్లో వివిధ పోలీసు పతకాలను బహుకరించారు.

స్టార్ ఆటగాళ్లతో దులీప్ ట్రోఫీ కళ కళ

- కొత్త ఫార్మాట్‌లో నిర్వహణకు బిసిసిఐ సిద్ధం
- గైర్హాజరయితే వేటు

ముంబయి: ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ సీజన్ దులీప్ ట్రోఫీ ఈసారి సరికొత్త ఫార్మాట్‌లో జరగనుంది. గత సీజన్‌లో జోనల్ టీమ్ పద్ధతిలో ఈస్ట్, నార్త్‌జోన్‌ల పరిధిలో ఈ టోర్నమెంట్ జరగ్గా.. ఈసారి నాలుగు టీమ్‌ల మధ్య ఈ టోర్నీ జరగనుంది. 2016–17 నుంచి కొత్త ఫార్మాట్‌ను ప్రవేశపెట్టారు. ఇండియా బ్లూ, ఇండియా గ్రీన్, ఇండియా రెడ్ జట్లతో పేర్లతో రౌండ్ రాబిన్ పద్ధతిలో మ్యాచ్‌లు జరిగాయి. మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు ఫైనల్ చేరాయి. అన్ని మ్యాచ్‌లను డే/నైట్, పింక్ బాల్‌తో నిర్వహించారు. ఈ విధానంలో మూడు సీజన్‌లు జరిగాయి. 2022–23లో మళ్లీ జోనల్ టీమ్ పద్ధతిని తీసుకొచ్చారు. ఈ సారి నార్త్‌ఈస్ట్ జోన్‌ను ఆరో జోన్‌గా చేర్చారు.

బరిలో స్టార్ ఆటగాళ్లు..

2024 సీజన్ దులీప్ ట్రోఫీలో బరిలో టీమిండియా స్టార్ ఆటగాళ్లు దిగనున్నారు. సెప్టెంబరు 5 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నమెంట్‌లో విరాట్ కోహ్లి, రోహిత్‌శర్మ, జస్ప్రీత్ బుమ్రా, అశ్విన్‌లకు మినహాయింపు లభించింది. శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, శ్రేయస్, ఇషాన్ సహా ప్రధాన ఆటగాళ్లందరూ బరిలోకి దిగనున్నారు.

కొత్త ఫార్మాట్‌లో సరికొత్తగా..

ఈసారి నాలుగు జట్లతో దులీప్ ట్రోఫీని నిర్వహించనుంది. నాకౌట్ మ్యాచ్‌లు లేకుండా రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో నిర్వహించనుంది. ప్రతి జట్టు మిగిలిన అన్ని జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. అన్ని మ్యాచ్‌లు ముగిసిన తర్వాత పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న జట్టు విజేతగా నిలుస్తుంది. ఒక్కో మ్యాచ్ నాలుగు రోజులపాటు జరగనుంది. సెప్టెంబరు 19(చెన్నై), 27(కాన్పూర్)న బంగ్లాదేశ్‌తో ప్రారంభమయ్యే రెండు టెస్టులకు దులీప్ ట్రోఫీలో ప్రదర్శన ఆధారంగానే జట్టును ఎంపిక చేస్తామని బిసిసిఐ ప్రకటించింది.

షెడ్యూల్...

సెప్టెంబరు 5 : టీమ్–ఎ × టీమ్–బి (చిన్నస్వామి స్టేడియం, బెంగళూరు)
టీమ్–సి × టీమ్–డి (రూరల్ డెవలప్‌మెంట్ స్టేడియం 'ఎ', అనంతపురం)
సెప్టెంబరు 12 : టీమ్–ఎ × టీమ్–డి (రూరల్ డెవలప్‌మెంట్ స్టేడియం 'ఎ', అనంతపురం)
టీమ్–బి × టీమ్–సి (రూరల్ డెవలప్‌మెంట్ స్టేడియం 'బి', అనంతపురం)
సెప్టెంబరు 19 : టీమ్–బి × టీమ్–డి (రూరల్ డెవలప్‌మెంట్ స్టేడియం 'బి', అనంతపురం)
టీమ్–ఎ × టీమ్–సి (రూరల్ డెవలప్‌మెంట్ స్టేడియం 'ఎ', అనంతపురం)
(గమనిక: మ్యాచ్‌లన్నీ ఉ.9.30గం॥లకు ప్రారంభమౌతాయి)

ఢిల్లీ సిఎం నివాసంలో ఎగరని జెండా

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగిన ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ నివాసంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించలేదు. ఈ విషయాన్ని కేజ్రీవాల్ భార్య సునీతా సోషల్ మీడియా పోస్టు ద్వారా వెల్లడించారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఢిల్లీలోని ముఖ్యమంత్రి నివాసంలో జెండాను ఎగురవేయలేదని ఎక్స్‌లో పోస్టు చేశారు. "ఈ నియంతృత్వం ఎన్నుకోబడిన ముఖ్యమంత్రిని జైలులో ఉంచగలదు, కానీ హృదయంలో దేశభక్తిని ఎలా ఆపగలదు" అని ఆమె పోస్టులో తెలిపారు.

ఎన్‌సిడబ్ల్యుకు ఖుష్బూ రాజీనామా

చెన్నై : జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సిడబ్ల్యు) సభ్యత్వానికి ప్రముఖ నటి, బిజెపి నేత ఖుష్బూ రాజీనామా చేశారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించారు. గత నెలలో తన రాజీనామా లేఖను కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖకు సమర్పించానని, ఇటీవలే రాజీనామాను ఆమోదించినట్లు తెలిపారు. ప్రస్తుతం బిజెపిలో కొనసాగుతున్న తాను ఈ పదవి కారణంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేక పోతున్నానని, అందుకే రాజీనామా చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఇప్పటికే బిజెపి అధ్యక్షులు జెపి నడ్డాకు తెలియజేసినట్లు చెప్పారు.

స్వేచ్ఛ, స్వాతంత్ర్యం విలువను గుర్తు చేస్తున్న బంగ్లా పరిణామాలు : సిజెఐ

మీడియా మాట్లాడుతున్న జస్టిస్ చంద్రచూడ్

న్యూఢిల్లీ : బంగ్లాదేశ్‌లో ఇటీవలి పరిణామాలు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం యొక్క విలువను గుర్తు చేస్తున్నాయని భారత ప్రధాన న్యాయమూర్తి డి వై చంద్రచూడ్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సుప్రీంకోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం జస్టిస్ చంద్రచూడ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాజ్యాంగంలోని విలువలను గుర్తించడంలోనూ, దేశం పట్ల కలిగి ఉన్న బాధ్యతలను ఆగస్టు 15 మనకు గుర్తు చేస్తుందన్నారు. అలాగే, "బంగ్లాదేశ్‌లో ఈరోజు ఏమి జరుగుతోందో చూడండి. ఈ పరిణామాలు స్వేచ్ఛ మనకు ఎంత విలువైనదో స్పష్టంగా గుర్తు చేస్తున్నాయి. స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను మంజూరు చేయడం చాలా సులభం, అయితే ఇవి ఎంత ముఖ్యమైనవో, విలువైనవో మనకు గుర్తు చేయడానికి గత కథలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం' అని అన్నారు..

హసీనాపై దర్యాప్తు షురూ

ఢాకా : ఊచకోత, మానవాళికి వ్యతిరేకంగా నేరాలు సాగించారనే ఆరోపణలపై మాజీ ప్రధాని హసీనా, మరో 9 మందిపై బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ దర్యాప్తు ప్రారంభించింది. ఆమె ప్రభుత్వానికి వ్యతిరేకంగా జులై 15 నుండి ఆగస్టు 5వరకు జరిగిన విద్యార్థి నిరసనలు, ఆందోళనల సమయంలో ప్రభుత్వం వారిపై అణచివేత చర్యలకు పాల్పడింది. హసీనా, అవామీ లీగ్ ప్రధాన కార్యదర్శి, మాజీ రోడ్డు రవాణా శాఖ మంత్రి, మాజీ హోం మంత్రి, ఇతర ప్రభుత్వ అధికారులపై బుధవారం ఫిర్యాదు నమోదైంది. ట్రిబ్యునల్ బుధవారం రాత్రి తన విచారణను ప్రారంభించిందని ఫిర్యాదీదారుని తరపు న్యాయవాది తమీమ్ గురువారం ధృవీకరించారు. అవామీ లీగ్‌తో పాటు అనుబంధ సంస్థలు, సంఘాల పేర్లనలు కూడా పిటిషన్‌లో పేర్కొన్నారు. విద్యార్థి ఆందోళనల్లో మరణించిన 9వ తరగతి విద్యార్థి తండ్రి ఈ కేసు నమోదు చేశారు. హసీనాపై నమోదైన హత్య కేసులో దర్యాప్తు నివేదికను సెప్టెంబరు 15లోగా అందచేయాల్సిందిగా ఢాకా కోర్టు గురువారం పోలీసులను ఆదేశించింది.

రియల్ మాడ్రిడ్ క్లబ్‌కు తొలి టైటిల్

మాంచెస్టర్: ఫ్రాన్స్ స్టార్ ఫుట్‌బాల్ ఆటగాడు కిలియన్ ఎంబాపే ప్రాతినిధ్యం వహించిన రియల్ మాడ్రిడ్ క్లబ్ తొలి టైటిల్ సాధించింది. బుధవారం జరిగిన యూఈఎఫ్ఏ సూపర్ కప్ ఫైనల్లో రియల్ మాడ్రిడ్ క్లబ్ 2–0గోల్స్ తేడాతో అట్లాంటాపై విజయం సాధించింది. దాంతో ఎంబాపే.. 'అది నిజంగా గొప్ప రాత్రి. నాకైతే చాలా గొప్ప క్షణం. అన్నిటికంటే ముఖ్యమైనది మాడ్రిడ్ తరపున మేము టైటిల్ గెలిచాం. నాకు చాలా సంతోషంగా ఉంది' అని తెలిపాడు. ప్రపంచ ఫుట్‌బాల్‌లో సంచలనంగా మారిన ఎంబాపే 2007లో మొనాకో క్లబ్ నుంచి పారిస్ సెయింట్ జర్మనీ చేరాడు. అప్పటి నుంచి ఏడేండ్లు ఆ క్లబ్‌కు ఆడాడు. పిఎస్‌జి తరపున 306 మ్యాచ్‌లు ఆడిన ఎంబాపే 255గోల్స్ కొట్టడమే కాకుండా 108గోల్స్ చేయడంలో సహచరులకు సహాయం చేశాడు. కొత్త సీజన్‌కు ముందు పిసిజితో ఏడేళ్ల బంధానికి ఎంబాపే బై బై చెప్పేశాడు.

ఒసాకా, ఆండ్రెస్కూకు వైల్డ్‌కార్డ్ ఎంట్రీ

యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

న్యూయార్క్: యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ మాజీ చాంపి యన్లు నవోమీ ఒసాకాతోపాటు బియంకా ఆండ్రెస్కూలకు వైల్డ్‌కార్డ్ ఎంట్రీ లభించింది. అలాగే పురుషుల విభాగంలో స్టాన్ వావ్రింకా, డోమినిక్ థీమ్‌లకూ ఈసారి వైల్డ్‌కార్డ్ ఎంట్రీతో తమ అదృష్టాన్ని పరీక్షించుకో నున్నారు. వీళ్లతో కలిపి మొత్తంగా 14 మంది వైల్డ్‌కార్డ్ ద్వారా యూఎస్ ఓపెన్‌లో ఆడనున్నారనిఅమెరికా టెన్నిస్ సంఘం గురువారం తెలిపింది. నొవాక్ జకోవిచ్ (సెర్బియా), కార్లోస్ అల్కరాజ్‌లు ఫేవరెట్లుగా బరిలో దిగుతున్నారు. 2024 టెన్నిస్ సీజన్‌లో చివరి గ్రాండ్‌స్లామ్ యూఎస్ ఓపెన్ న్యూయార్క్‌లో ఆగస్టు 26న ప్రారంభం కానుంది.

పారిస్ పారా ఒలింపిక్స్ బరిలో ఆంధ్ర అథ్లెట్లు ఆర్షద్, నారాయణ

ఆర్షాద్ షేక్

కె. నారాయణ

పారిస్: ఈనెల 28నుంచి పారిస్ వేదికగా జరిగే పారా ఒలింపిక్స్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆర్షద్ షేక్, కె. నారాయణ ప్రాతినిధ్యం వహించనున్నారు. అథ్లెటిక్స్ విభాగంలోని సైక్లింగ్‌లో ఆర్షద్ షేక్ బరిలోకి దిగుతుండగా.. రోయింగ్‌లో కె. నారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఆసియా రోడ్ పారా సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ ఎలైట్ వ్యక్తిగత ట్రయల్ సి–2లో రజత పతకం సాధించి ఆర్షాద్ పారా ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడు. అంతకుముందు ఆసియా ట్రాక్ సైక్లింగ్ ఛాంపియన్ షిప్ సి–2 కేటగిరీ 15కి.మీ. స్క్రాట్ ఫైనల్లో స్వర్ణం కూడా సాధించాడు. ఆర్షాద్ జమ్ము కాశ్మీర్‌లో మందుపాత పేలుడు కారణంగా భారత ఆర్మీలో ఉన్న నారాయణ తన ఎడమకాలు మోకాలి క్రింది భాగాన్ని కోల్పోయాడు. ఇక నారాయణ 2022 హాంగ్జౌ వేదికగా జరిగిన పారా ఆసియా క్రీడల్లో పిఆర్–3 మిక్స్‌డ్ డబుల్స్ స్కల్స్‌లో రజత పతకం సాధించి పారిస్ ఒలింపిక్స్‌కు క్వాలిఫై అయ్యాడు. పారాలింపిక్స్ పారిస్ వేదికగా ఆగస్టు 28నుంచి సెప్టెంబర్ 8వరకు జరగనున్నాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68